www.ninadam.co.in

# నినాదం

నిఖార్సైన జర్నలిజం

సోమవారం

22-1-2024

సంపుటి : 20 సంచిక : 133

పేజీలు : 12 + 24

వెల : రూ. 6/-

Hyderabad, Karimnagar, Khammam, Nalgonda, Nizamabad, Warangal, Mahabubnagar.

## మూడు నెలలుగా వణుకుతోన్న గాజా



### 25వేలు దాటిన మరణాలు

**హమాస్:**హమాస్ మిలిటెంట్ల అంతమే లక్ష్యంగా గాజాపై ఇజ్రాయెల్ చేస్తోన్న దాడులు కొనసాగుతూనే ఉన్నాయి. మూడున్నర నెలలుగా సాగుతోన్న ఈయుద్ధంలో ఇప్పటివరకు 25 వేల మందికిపైగా పాలస్తీనియన్లు మృతి చెందినట్లు గాజా ఆరోగ్య విభాగం వెల్లడించింది. గత 24 గంటల వ్యవధిలో 178 మంది మరణించగా.. 300 మంది తీవ్ర గాయాలపాలైనట్లు తెలిపింది. ➤ 2వ పేజిలో..

## కాంగ్రెస్ పార్టీని బ్రతికించాలి

- పార్లమెంట్ ఎన్నికలు బీజేపీ – కాంగ్రెస్ కూటమికి మద్యే పోటీ
- సీపీఐ ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు



**హైదరాబాద్, జనవరి 21 (నినాదం న్యూస్) :** వచ్చే పార్లమెంట్ ఎన్నికల్లో బీజేపీ కాంగ్రెస్ కూటమికి మధ్య పోరాటమన్నారు వరంగల్ సీపీఐ ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు. బీఆర్ఎస్ పార్టీ ఎవరితో ఉన్నారు.? అని ఆయన ప్రశ్నించారు. ఒకటీ రెండో చోట్ల బీఆర్ఎస్ గెలిస్తే ఇండియా కూటమికి సహకరిస్తారా..? బీజేపీకి మద్దతిస్తారా..? ➤ 2వ పేజిలో..

### శతాబ్దాల కల సాకారం కాబోతున్న వేళ

# ఎటు చూసినా... రామ నామమే

ఎన్నో శతాబ్దాల కల సాకారం కాబోతున్నది. జన్మస్థలమైన అయోధ్యలో రామ మందిరంలో స్వామివారి సాక్షాత్కరం కాబోతున్నది. మరికొద్ది గంటల్లో జరిగే ప్రాణ ప్రతిష్ఠ వేడుక జరుగనున్నది. ఇందుకు శ్రీరామజన్మభూమి క్షేత్ర ట్రస్ట్ అన్ని ఏర్పాట్లు చేసింది. వేడుకకు ఆలయాన్ని సర్వాంగ సుందరంగా తీర్చిదిద్దింది. భారత్‌తో పాటు యావత్ ప్రపంచ దేశాలు ప్రాణ ప్రతిష్ఠ చారిత్రక ఘట్టం కోసం ఎదురుచూస్తున్నది. సోమవారం ప్రాణ ప్రతిష్ఠ కార్యక్రమం ఎలా జరుగు తుంది.. ఏయే క్రతువులు నిర్వహిస్తారో తెలుసుకునేం దుకు అందరూ ఆసక్తి చూపుతున్నారు.





మంగళ ధ్వనితో మొదలు.. శ్రీరామ జన్మభూమి తీర్థ క్షేత్ర ట్రస్ట్ ప్రకారం.. అయోధ్యలోని శ్రీరామ జన్మభూమిలో జరిగే ప్రాణ ప్రతిష్ఠ కార్యక్రమంలో ఉదయం 10 గంటల నుంచి 'మంగళ ధ్వని'తో మొదలవుతుంది. దాదాపు రెండుగంటల పాటు వివిధ రాష్ట్రాలకు చెందిన 50 మందికిపైగా కళాకారులు సంగీత వాయిద్యాలతో శ్రీరాముడికి నీరాజనం అర్పించనున్నారు. న్యూఢిల్లీలోని కేంద్రీయ సంగీత నాటక అకాడమీ సహకారంతో యతీంద్ర మిశ్రా సంగీత ప్రదర్శన జరుగనున్నది. ఇందులో వివిధ రాష్ట్రాలకు చెందిన సంగీత వాయిద్యాలతో ప్రదర్శన ఉంటుంది.

### మోదీ, రేవంత్‌రెడ్డికి భయపడే పార్టీ

# బీఆర్ఎస్ కాదు

- కరెంటు బిల్లులను సోనియాకే పంపుదాం
- నాది విధ్వంసకర మనస్తత్వం అంటున్నరు
- అసెంబ్లీ సాక్షిగా భట్టి మాట తప్పారు
- కార్ సర్వీసింగ్‌కు వెళ్లింది
- రెట్టింపు వేగంతో దూసుకొస్తుంది
- బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్

కారు కేవలం సర్వీసింగ్‌కు వెళ్లిందని.. మళ్లీ రెట్టింపు వేగంతో దూసుకొస్తుందని కేటీఆర్ అన్నారు. మల్కాజిగిరి పార్లమెంట్ నియోజకవర్గ సమావేశంలో బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా కేటీఆర్ మాట్లాడుతూ.. కాంగ్రెస్ వాళ్లు తప్పుడు కేసులు పెడుతున్నారని.. కార్యకర్తలు అధైర్యపడొదన్నారు. పార్టీ కార్యకర్తలకు లీగల్ సెల్ అండగా ఉంటుందన్నారు. మోదీకి, రేవంత్ రెడ్డికి భయపడే పార్టీ బీఆర్ఎస్ కాదన్నారు.



**హైదరాబాద్, జనవరి 21 (నినాదం న్యూస్) :** 200 యూనిట్లలోపు విద్యుత్ బిల్లులు కట్టొద్దని.. ఆ బిల్లులు సోనియాగాంధీనే కడుతుందని కాంగ్రెస్ నేతలు చెప్పారని.. కరెంటు బిల్లులు ఆమెకే పంపాలని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల తారకరామారావు పిలుపునిచ్చారు. మల్కాజిగిరి పార్లమెంట్ నియోజకవర్గ సమావేశంలో బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్, హరీశ్ రావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా కేటీఆర్ మాట్లాడుతూ.. అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ బీఆర్ఎస్ కన్నా కేవలం నాలుగు లక్షల ఓట్లు ఎక్కువ సాధించిందన్నారు. బీఆర్ఎస్ ఇంకో ఏడో ఎనిమిదో స్థానాలు అదనంగా గెలిచి ఉంటే రాష్ట్రంలో హాంగ్ అసెంబ్లీ ఉండేదన్నారు. తక్కువ ఓట్ల తేడాతో 14 సీట్లు కోల్పోయామన్నారు. పోయిన మల్కాజ్‌గిరి లోక్‌సభ స్థానాన్ని అతి తక్కువ ఓట్లతో కోల్పోయామన్నారు. అసెంబ్లీ ఎన్నికల్లో దొంగ మాటలు చెప్పి కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిందని కేటీఆర్ అన్నారు. కార్యకర్తలు కష్టపడి పని చేస్తే మల్కాజ్‌గిరిలో ఈ సారి విజయం మనదేనన్నారు. 200 యూనిట్ల లోపు విద్యుత్ బిల్లులు జనవరి నుంచి కట్టొద్దని రేవంత్, గత నవంబర్ నుంచే కట్టొద్దని కోమటి రెడ్డి వెంకట రెడ్డి పిలుపునిచ్చారని కేటీఆర్ గుర్తు చేశారు. వారి మాటలనే నేను గుర్తు చేశానన్నారు. నేను బిల్లులు కట్టొద్దంటే భట్టి నాది విధ్వంసకర మనస్తత్వం అని అంటున్నారని.. నిజాలు మాట్లాడితే విధ్వంసకర మనస్తత్వమా? అంటూ ప్రశ్నించారు. సోనియా గాంధీనే బిల్లులు కడుతుందని కాంగ్రెస్ వాలళ్లే చెప్పారని.. కరెంటు బిల్లులు సోనియాకే పంపుదామని పిలుపునిచ్చారు. సోనియాకు ప్రజలు బిల్లులు పంపేలా బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు నేతలు ప్రజలను సమాయాత్తం చేయాలన్నారు. తప్పించుకునే కాంగ్రెస్ ప్రయత్నం చేస్తుందని.. మనం ఇప్పటి నుంచే ఒత్తిడి చేయాలన్నారు. నిరుద్యోగ భృతిపై భట్టి ఇప్పటికే అసెంబ్లీ సాక్షిగా మాట తప్పారని కేటీఆర్ విమర్శించారు. నిరుద్యోగ భృతి పై కాంగ్రెస్ తప్పించుకున్నట్టే పాలమూరు రంగారెడ్డికి జాతీయ హోదాపై మాట మార్చిందన్నారు. కాంగ్రెస్ హామీల నుంచి తప్పించుకుంటున్న తీరును

# ఇది పరీక్షా సమయం

- భవిష్యత్ లేదని కుంగిపోవద్దు
- హామీల వాయిదాకు కాంగ్రెస్ కుట్రలు
- బీజేపీ గెలుపు పాలపొంగులాంటిదే
- బీఆర్ఎస్ కార్యకర్తలతో హరీశ్‌రావు



**హైదరాబాద్, జనవరి 21 (నినాదం న్యూస్) :** బీఆర్ఎస్‌కు విజయాలతో పాటు అపజయాలు ఉన్నాయని బీఆర్ఎస్ ఎమ్మెల్యే హరీశ్‌రావు తెలిపారు. గత అపజయాలకు కేసీఆర్ కుంగిపోతే తెలంగాణ వచ్చేదా అని వ్యాఖ్యానించారు. 2009లో మనకు పది సీట్లే వచ్చాయని.. ఇక పని అయిపోయిందని కేసీఆర్ ఊరుకుంటే

### మూడోసారి మోడీ అధికారంలోకి

## రావడం ఖాయం

బీఆర్ఎస్, కాంగ్రెస్‌లపై కేంద్ర మంత్రి కీలక వ్యాఖ్యలు

➤ మిగతా 2వ పేజిలో..

### అయోధ్యలో ప్రాణ ప్రతిష్ఠకు వెళ్లట్లేదు



కేబినెట్ సహచరులు, ఎమ్మెల్యేలు, ఎంపీలందరినీ తీసుకొని తర్వాత వెళా : సీఎం శిందే

## శ్రీరాముని విగ్రహం 'ప్రాణ ప్రతిష్ట' ఆహ్వానం లేదు

### బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత




**హైదరాబాద్, జనవరి 21 (నినాదం న్యూస్) :** అయోధ్యలో సోమవారం జరగనున్న శ్రీరాముని విగ్రహం 'ప్రాణ ప్రతిష్ట' కార్యక్రమంలో పాల్గొనేందుకు భారత రాష్ట్ర సమితికి అధికారికంగా ఎలాంటి ఆహ్వానం అందలేదని బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కె.కవిత ఆదివారం వెల్లడించారు. ఫలితంగా, ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్‌కు ప్రాతినిధ్యం ఉండదని ఆమె అన్నారు. ఈ కార్యక్రమానికి అన్ని ప్రధాన రాజకీయ పార్టీలను ఆహ్వానించినట్లు బీజేపీ చెబుతున్న నేపథ్యంలో, ఇప్పటివరకు ➤ 2వ పేజిలో..

### అధికారికలోపం...

# ఆర్టీసి ఆదాయానికి శాపం

- వనపర్తి బస్టాండు స్థలాల్లో అక్రమంగా దుకాణాలు
- చాలీచాలని వాహన పార్కింగ్‌తో వాహనదారుల ఇక్కట్లు
- ప్రస్తుత కాంట్రాక్టర్ వసూళ్లతో వాహనదారుల బెంబేలు
- పాతబస్టాండు వినియోగంలోకి తేవాలని డిమాండు
- అంతా అధికారుల కనుసన్నల్లోనే నంటూ ఆరోపణలు



బస్టాండ్ ఆవరణలో ఎక్కడపడితే అక్కడ మూత్ర విసర్జనలు

**వనపర్తి జిల్లా ప్రతినిధి జనవరి 21(నినాదం న్యూస్) :** అత్యంత నష్టాల్లో ఉన్న ఆర్టీసీ సంస్థను గట్టెక్కించి లాభాల్లోకి తేవాలని ఎండి సజ్జనార్ అహర్నిశలూ శ్రమిస్తుంటే కింది స్థాయి అధికారులు ఆయన ఆశయాన్ని అందిపుచ్చుకోవటంలేదు. స్వార్థ ప్రయోజనాలే లక్ష్యంగా సంస్థ ఆదాయానికి గండికొడుతున్నారు. సహజంగా ఉన్న ఆస్తులు, అవకాశాలను వినియోగించి సంస్థకు అనేక లాభాలు రాబట్టే ఆస్కారమున్నప్పటికీ నిర్లక్ష్యం, వ్యక్తిగత సంపాదన కాంక్షతో కొందరు ఆదిశగా పనిచేయటంలేదు. సరిగ్గా ఇలాంటి పరిస్థితులకు రాష్ట్రంలోని వనపర్తి జిల్లా కేంద్రం బస్టాండు అద్దంపడుతోంది.



బస్టాండు టెండర్లు లేకుండానే కబ్జాకు గురైన టీ స్టాల్

**స్థలాల ఆక్రమణ, దుకాణాల ఏర్పాటు...** జిల్లా కేంద్రంలోని ప్రధాన బస్టాండు సమీపంలోనే పాత బస్టాండు కలదు. బస్సులేవీ రాక అది వినియోగంలో లేకపోయేసరికి ఆ స్థలాన్ని కొందరు అక్రమంగా ఆక్రమించి ఎలాంటి టెండర్లు లేకుండా పలు రకాల దుకాణాలు,టీ స్టాల్లు ఏర్పాటు చేసుకుని ధర్జాగా వ్యాపారాలు సాగిస్తున్నారు. దీంతో ఆర్టీసి సంస్థకు కిరాయిల రూపంలో వచ్చే పెద్ద మొత్తం ఆదాయం రాకుండాపోతోంది. కాగా జరుగుతున్న ఈ వ్యవహారమంతా కొందరు ఆర్టీసీ అధికారుల కనుసన్నల్లోనేనని పెద్ద ఎత్తున ఆరోపణలున్నాయి.

➤ మిగతా 2వ పేజిలో..



పార్కింగ్ సరిపడక ఆరుబయటే ఎండకు వాహనాలు



### శతాబ్దాల కల సాకారం కాబోతున్న వేళ..

# ఎటు చూసినా రామ నామమే

యూపీ నుంచి పఖావాబ్, బాన్సూర్, ఢోలక్.. ఒడిశా నుంచి మర్దల్, కర్నాటక నుంచి వీణ, మధ్యప్రదేశ్ నుంచి సంతూర్, ఆంధ్రప్రదేశ్ నుంచి ఘటం (కుండలతో సంగీతం వాయించడం), జార?ండ్ నుంచి సితార్, తమిళనాడు నుంచి నాదస్వరం, తవిల్, మృందంగం తదితర సంగీత వాయిద్యాలతో రాముడికి నీరాజనం అర్పించనున్నారు.

**10.30 గంటల్లోపే అతిథులకు ఎంట్రీ..** ప్రాణ ప్రతిష్ఠకు దేశ విదేశాల నుంచి అతిథులు హాజరుకానున్నారు. రాత్రి 10.30 గంటలకు రామజన్మభూమి కాంప్లెక్‌లోకి ప్రవేశించాల్సి ఉంటుంది. శ్రీరామ జన్మభూమి తీర్థ క్షేత్రం జారీ చేసే అడ్మిట్ కార్డు ద్వారానే ఎంట్రీ ఉంటుంది. అతిథులు ఆహ్వాన పత్రిక ద్వారా మాత్రమే ఎంటీ ఉండదు. ఎంట్రీ కార్డ్‌లోని కోడ్‌తో సరిపోలితేనే కాంప్లెక్స్‌లోకి ప్రవేశం ఉంటుంది.

**మధ్యాహ్నం 12.20 గంటలకు ప్రాణ ప్రతిష్ఠ...** సోమవారం మధ్యాహ్నం 12:20 గంటలకు ప్రాణ ప్రతిష్టా కార్యక్రమం ప్రారంభమవుతుంది. ప్రధాన పూజ అభిజీత్ ముహూర్తంలో ప్రారంభిస్తారు. కాశీ పండితుడు గణేశ్వర్ శాస్త్రి ద్రవిడ్ రామ్‌లల్లా ప్రాణ ప్రతిష్ఠ కార్యక్రమానికి ముహూర్తం నిర్ణయించారు. అభిజిత్ ముహూర్తం, ఇంద్రయోగం, మృగశిర నక్షత్రం, మేష లగ్నం, వృశ్చిక నవాంశలలో పౌషమాస ద్వాదశి తిథి (22 జనవరి 2024)న జరుగుతుంది.

**84 సెకన్ల శుభ సమయం...** శుభ ముహూర్తం మధ్యాహ్నం 12:29 నుంచి 12:30 32 సెకన్ల వరకు ఉంటుంది. అంటే ప్రాణ ప్రతిష్టకు శుభముహూర్తం 84 సెకన్లు మాత్రమే. ప్రధాని నరేంద్ర మోదీ శ్రీరామ్‌లల్లా విగ్రహానికి ప్రతిష్ఠాపన చేయనున్నారు. కాశీకి చెందిన ప్రముఖ వేద ఆచార్య గణేశ్వర్ ద్రవిడ్, ఆచార్య లక్ష్మీకాంత దీక్షిత్ ఆధ్వర్యంలో 121 మంది పండితులు ఈ క్రతువును నిర్వహిస్తారు. 150కిపైగా సంప్రదాయాలు, 50కిపైగా గిరిజన, తీర, ద్వీపం, తదితర సంప్రదాయాలకు చెందిన సాధువులు, ప్రముఖులు హాజరుకానున్నారు.

**ఒంటిగంటలో కార్యక్రమం పూర్తి..** రామ జన్మభూమి తీర్థ క్షేత్ర ట్రస్ట్ ప్రధాన కార్యదర్శి చంపత్ రాయ్ మాట్లాడుతూ ప్రాణ ప్రతిష్ఠ కార్యక్రమం మధ్యాహ్నం 1 గంటలోపు పూర్తవుతుందని వెల్లడించారు. పూజా కార్యక్రమాలన్నీ ముగిసిన తర్వాత ప్రధాని నరేంద్ర మోదీ, ఉత్తరప్రదేశ్ ముఖ్యమంత్రి యోగి ఆదిత్యనాథ్, సంఘ్ చీఫ్ మోహన్ భగవత్ సందేశం ఇవ్వనున్నారు. శ్రీరామ జన్మభూమి తీర్థ క్షేత్ర ట్రస్టు అధ్యక్షుడు మహంత్ నృత్య గోపాల్ దాస్ ఆశీస్సులు అందజేయనున్నారు.

**నాలుగు గంటలు అయోధ్యలోనే ప్రధాని..** ప్రధాని మోదీ నాలుగు గంటల పాటు అయోధ్యలోనే ఉండనున్నారు. ఉదయం 10.25 గంటలకు అయోధ్య విమానాశ్రయానికి, 10.55 గంటలకు రామజన్మభూమికి చేరుకుంటారు. ప్రాణ ప్రతిష్ట కార్యక్రమంలో పాల్గొన్న అనంతరం 1 గంటకు సభను ఉద్దేశించి ప్రసంగిస్తారు. 2.10 గంటలకు కుబేర్ తిలాను సందర్శించిన తర్వాత తిరిగి ఢిల్లీకి చేరుకుంటారు.

**అయోధ్యలో దీపావళి..** ప్రాణ ప్రతిష్ఠ కార్యక్రమం అనంతరం 'రామజ్యోతి' వెలిగించి దీపావళిని జరుపనున్నారు. సాయంత్రం 10 లక్షల దీపాలతో అయోధ్య వెలిగిపోతుంది. ఇళ్లు, దుకాణాలు, ఆధ్యాత్మిక ప్రదేశాల్లో 'రామజ్యోతి' వెలుగనున్నది. సరయూ నది ఒడ్డున దీపాలతో కాంతులీనున్నది. రాంలాల్లా, కనక్ భవన్, హనుమాన్‌ఘర్హి, గుప్తర్‌ఘాట్, సరయూ బీచ్, లతా మంగేష్కర్ చౌక్, మణిరామ్ దాస్ కంటోన్మెంట్ సహా వంద దేవాలయాలు, ప్రధాన కూడళ్లు, బహిరంగ ప్రదేశాలలో రామజ్యోతి వెలిగించనున్నారు.

# మూడోసారి మోడీ

## అధికారంలోకి రావడం ఖాయం

హైదరాబాద్, జనవరి 21 (నినాదం న్యూస్) : బీజేపీ రాష్ట్ర కార్యాలయంలో కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి మీడియా సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా కొన్ని కీలక విషయాలు వెల్లడించారు. వచ్చే నెలలో ఎన్నికల షెడ్యూల్ రానుందని తెలిపారు. తెలుగు రాష్ట్రాల్లో ఏప్రిల్ మొదటి వారంలో వచ్చే అవకాశం ఉందన్నారు. గతంలో కూడా అదే టైం లో ఎన్నికలు వచ్చాయని గుర్తు చేశారు. మూడోసారి మోడీ అధికారంలోకి రావడం ఖాయమన్నారు. మన్మోహన్ సింగ్ ప్రభుత్వంలో కేంద్రమంత్రులే జైలుకు వెళ్లారని విమర్శించారు. గత ప్రభుత్వం కుంభకోణాల ప్రభుత్వం అని ఆరోపించారు. మోడీ హయాంలో ఒక్క రూపాయి అవినీతి లేకుండా సుస్థిర పాలన సాగుతోందని కొనియాడారు. మోడీ పాలనలో మతకలహాలు, బాంబు పేలుళ్ళు లేవన్నారు. గందరగోళ పరిస్థితిలో కాంగ్రెస్ ప్రభుత్వం ఉందని ఎద్దేవా చేశారు. హామీల అమలులో కాంగ్రెస్ ప్రభుత్వానికి రోడ్ మ్యాప్ లేదని విమర్శించారు. జీతాలు ఇవ్వలేని పరిస్తితిలో బీఆర్ఎస్ ప్రభుత్వం ఇబ్బంది పడిందని తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏ రకంగా హామీలు అమలు చేస్తుందనేది చెప్పడం లేదన్నారు. బీఆర్ఎస్ గెలిచినా ఏమి చేయలేరు.. బీఆర్ఎస్?కు ఓటు చేస్తే వృధా అవుతుందని చెప్పారు. ఏ ఒక్కరూ ఓటు వృధా చేసుకోవద్దని సూచించారు. భారతీయ సంస్కృతికి, ఆత్మగౌరవానికి ప్రతీక అయోధ్య రామమందిరం అన్నారు. సోమవారం అయోధ్య రామమందిరంలో ప్రాణ ప్రతిష్ట సందర్భంగా ప్రతి హిందువు పండగ చేసుకుంటున్నారని చెప్పారు.

# అధికారికలోపం ఆర్టీసి ఆదాయానికి శాపం

**ఇష్టానుసారం పార్కింగులు,ప్రస్తుత కాంట్రాక్టర్ అధిక వసూళ్లు...** ఇక వాహన పార్కింగ్ విషయానికొస్తే పెయిడ్ పార్కింగ్ కోసం ఇదివరకు కొంత స్థలాన్ని కేటాయించారు. ప్రస్తుతం జిల్లా కేంద్రం కావటంతో ప్రయాణీకుల రద్దీపెరిగి సదరు ఆ పార్కింగ్ స్థలం చాలటంలేదు.దీంతో బస్టాండుకు సొంతవాహనాలతో వచ్చే ప్రయాణీకులు ఇష్టానుసారంగా ఆవరణలో ఎక్కడపడితే అక్కడ వాహన పార్కింగ్ చేస్తున్నారు. దీంతో బస్టాండు ఫ్లాట్ ఫాంకు వచ్చే బస్సులు,ప్రయాణీకులకు సైతం అనేక ఇబ్బందులు ఎదురవుతున్నాయి. సదరు అధికారులు చొరవచూపి పార్కింగ్ స్థలాన్ని పెంచినట్లయితే సంస్థకు ఆదాయం పెరగటంతో పాటు ప్రయాణీకుల కష్టాలకు ఫుల్ స్టాప్ పడేఅవకాశముంది.

**ఆర్టీసీ గైడ్ లెన్స్ ప్రకారం పార్కింగ్ రేట్లివి...** ఒక రోజు 24 గంటలకు గాను రూ 20 12 గంటలకు గాను కేవలం రూ 10, 16 గంటలకు గాను రూ 15ల చొప్పున తీసుకోవాలని ఉన్నప్ప టికీ 12 గంటలు లేక 6 గంటలు పార్కుచేసినా ముక్కుపిండి రూ 20 తీసుకుంటున్నారని పలువురు ఆరోపిస్తున్నారు సదరు కాంట్రాక్టర్ పార్కింగ్ ధరల పట్టిక డిస్ప్లే చేయకుండా వాహనాల ప్రయాణికులను దోచుకుంటున్నారని పలువురు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.

**అనేక సమస్యలు, ఇబ్బందుల్లో ప్రయాణీకులు...** వనపర్తి ఆర్టీసీ బస్టాండులోనికి వెళ్లాలంటేనే ప్రయాణీకులు జంకుతున్నారు. సరైన మూత్రశాలలు లేక కొందరికి ఆవరణలో బహిరంగంగానే మూత్రవిసర్జన చేయటం అనివార్యమయ్యింది. అదేవిధంగా త్రాగునీరు, పారిశుధ్యం తదితర సమస్యల్ని పట్టించుకునే నాధులే కరువయ్యారనేది అక్షర సత్యంగా నిలిచింది. కనుక పార్కింగ్, అధిక రుసుం వసుళ్లను నియంత్రించి, అదేవిధంగా పాత బస్టాం డును సైతం వినియోగంలోకి తేవాలని పలువురు కోరుతున్నారు.

**ఫిర్యాధులు వస్తే చర్యలే, పాత బస్టాండును వినియోగంలోకి తెస్తాం - డియం వేణుగోపాల్**

ఆర్టీసి సంస్థ స్థలాలను ఆక్రమిస్తే ఊరుకునేదిలేదు,అదేవిధంగా అదనపు పార్కింగ్ స్థలం అనుమతికోసం ఉన్నతా ధికారులకు విన్నవించాం. ప్రస్తుత పార్కింగ్ షెడ్‌లోనూ ఇష్టానుసారం వసూళ్లపై ఫిర్యా ధులొస్తే తప్పకుండా చర్యలు తీసుకుంటాం. అలాగే పాత బస్టాండునూ విని యోగంలోకి తేనున్నాం. అందులో షాపుల నిర్మాణానికి రూ 10 లక్షలు సైతం మంజూ రయ్యాయి. పూర్తవగానే టెండర్లు పిలుస్తాం.



## అయోధ్యలో ప్రాణ ప్రతిష్ఠకు వెళ్లట్లేదు..



**ముంబయి:** అయోధ్యలో మరికొద్ది గంటల్లో జరగనున్న బాలరాముడి ప్రాణప్రతిష్ఠ వేడుకకు తాను హాజరు కావడంలేదని మహారాష్ట్ర సీఎం ఏక్‌నాథ్ శిందే వెల్లడించారు. తన కేబినెట్ సహచరులు, ఎమ్మెల్యేలు, ఎంపీలందరినీ తీసుకొని ఆ తర్వాత రామ మందిరాన్ని దర్శించుకోవాలనుకుంటున్నట్లు తెలిపారు. ఆదివారం ముంబయిలో టాటా మారథాన్ కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా విలేకర్లతో మాట్లాడారు. అయోధ్యలో జరగబోయే ప్రాణ ప్రతిష్ఠ కార్యక్రమానికి కొద్దిమందితో కాకుండా రాష్ట్ర మంత్రివర్గం, ఎమ్మెల్యేలు, ఎంపీలతో కలిసి వెళ్తానన్నారు. మనందరి విశ్వాసానికి, గర్వకారణానికి ప్రతీకగా నిలిచే అయోధ్య రామమందిరానికి అధికారులు, భక్తుల్ని సైతం తీసుకెళ్లాలనుకొంటున్నట్లు చెప్పారు. సోమవారం జరగనున్న ఈ అద్భుత ఘట్టం నేపథ్యంలో మహారాష్ట్రలోని ఆలయాలను పరిశుభ్రం చేసి.. దీపాలతో అలంకరించాలని అధికారుల్ని ఆదేశించినట్లు చెప్పారు. మరోవైపు, భాజపా సీనియర్ నేత, మహారాష్ట్ర డిప్యూటీ సీఎం దేవేంద్ర ఫడణవీస్ కూడా ఫిబ్రవరిలో రామసేవ కోసం అయోధ్యను సందర్శిస్తానని నాగ్‌పుర్‌లో విలేకర్లతో చెప్పారు. సోమవారం జరిగే ప్రాణప్రతిష్ఠ కార్యక్రమానికి దేశంలోని వివిధ రంగాలకు చెందిన ప్రముఖులను ప్రభుత్వం అతిథులుగా ఆహ్వానించిన విషయం తెలిసిందే. ఈ కార్యక్రమానికి దాదాపు 8వేల మంది అతిథులు విచ్చేస్తుండగా.. వీరిలో 506 మందిని అత్యంత ప్రముఖులుగా ఎంపిక చేశారు. ఇప్పటికే అనేకమంది ప్రముఖులు ఒక్కొక్కరిగా అయోధ్యకు చేరుకుంటున్నారు.

# వల వేసి కుందేళ్లను పడతారు..

### వల వేసి పులిని ఎలా పడతారో.. రేవంత్ రెడ్డిపై బోయినపల్లి వినోద్ సెటైర్లు




పులి బయటకొస్తే.. మా దగ్గర వలలు ఉన్నాయంటూ కేసీఆర్‌ను ఉద్దేశించి సీఎం రేవంత్ రెడ్డి చేసిన వ్యాఖ్యలపై బీఆర్ఎస్ నేత బోయిన్‌పల్లి వినోద్‌కుమార్ కౌంటర్ వేశారు. ఎవరైనా వల వేసి కుందేళ్లను పడతరు.. పులిని పడతారా ఎవరైనా? అని సెటైర్ వేశారు. పులిని పట్టాలంటే ట్రంక్విలైజర్స్‌తో మత్తు మందిచ్చి.. అప్పుడు పులిని పడతారని వివరించారు. ఏది పడితే అది మాట్లా డతరా? అని మండిపడ్డారు. కరీంనగర్‌లో నిర్వహించిన నియో జకవర్గస్థాయి బీఆర్ఎస్ ముఖ్య నాయకుల విస్తృత స్థాయి సమావేశంలో వినోద్‌కుమార్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. మేం రాజ్యాధికారం కోసం పార్టీ పెట్టలే దు.. రాష్ట్రం సాధించాలని పార్టీ పెట్టామని కాంగ్రెస్, బీజేపీ పార్టీలకు స్పష్టం చేశారు. రాబోయే పార్లమెంట్ ఎన్నికల కోసం కరీంనగర్ కేంద్రంగానే తెలంగాణ ఉద్యమ నేత కేసీఆర్ వ్యూహరచన చేయబోతున్నారని బోయినపల్లి వినోద్‌కుమార్ స్పష్టం చేశారు. ఆచరణకు సాధ్యం కాని హామీలు, అబద్ధాల పునాదిపై కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిందని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వాన్ని కూల్చాలనే ఉద్దేశం బీఆర్ఎస్ పార్టీకి లేదని స్పష్టం చేశారు. ఇచ్చిన హామీలను అమలు చేయకపోతే ప్రజలే కాంగ్రెస్ ప్రభుత్వానికి గుణపాఠం చెబుతారని అన్నారు. 2014 నుంచి 2019 వరకు తాను ఎంపీగా ఉన్న సమయంలో కరీంనగర్ పట్టణాన్ని స్మార్ట్ సిటీగా అభివృద్ధి చేసేందుకు వెయ్యి కోట్లు తీసు కొచ్చానని గుర్తుచేశారు. కానీ బండి సంజయ్ మాత్రం నయా పైసా తీసుకురాలేదని విమర్శించారు. కరీంనగర్ అభివృద్ధి కోసం ఐదు కొత్తలు తీసుకురాలేని బండి సంజయ్‌కు ప్రజలు ఓట్లు ఎలా వేస్తారని వ్యాఖ్యానించారు. మేం రాజ్యాధికారం కోసం పార్టీ పెట్టలేదు.. రాష్ట్రం సాధించాలని పార్టీ పెట్టామని కాంగ్రెస్, బీజేపీ పార్టీలకు బోయినపల్లి వినోద్‌కుమార్ స్పష్టం చేశారు. అన్నట్టుగా రాష్ట్రాన్ని సాధించినం అని చెప్పారు. ' తెలంగాణను అభివృద్ధి దశకు తీసుకెళ్తామని అనుకున్నం.. తీసుకెళ్లినం, 24 గంటల కరెంట్ ఇస్తామని చెప్పినం.. ఇచ్చి చూపించినం, కృష్ణా, గోదావరి నీళ్లను కోటి ఎకరాలకు తీసుకొస్తామని చెప్పినం.. తీసుకొచ్చి చూపినం, సంక్షేమ పథకాలు ఇస్తామని చెప్పినం.. ఇచ్చి చూపినం' అని వివరించారు. రాజకీయాల్లో గెలుపోటములు సహజమని, ప్రజల తీర్పును శిరసావహిస్తామని పేర్కొన్నారు.

# వైసీపీ కొత్త ఇంఛార్జ్ ల్లోనూ మార్పులు

ఏపీలో ఎన్నికల రాజకీయం కీలక మలుపులు తీసుకుంటోంది. సీఎం జగన్ అభ్యర్దుల ఎంపికలో కొత్త వ్యూహాలు అమలు చేస్తున్నారు. ఇప్పటి వరకు 10 ఎంపీ, 60 అసెంబ్లీ సెగ్మెంట్లలో కొత్త ఇంఛార్జ్ లను మార్పు చేసారు. ఇదే సమయంలో సంక్షేమ పథకాల అమలుతో ప్రజల్లోకి వెళ్లాలని కొత్త ఇంఛార్జ్ లకు సూచిస్తున్నారు. జగన్ ఈ నెల 25వ తేదీ నుంచి జిల్లా పర్యటనలకు సిద్దమవుతున్నారు. ఇదే సమయంలో తాజా ఇంఛార్జ్ ల్లోనూ అవసరమైతే మరోసారి మార్పులు ఉండే అవకాశం కనిపిస్తోంది. గెలుపే లక్ష్యంగా: ముఖ్యమంత్రి జగన్ గెలుపే ప్రామణికంగా..సామాజిక సమీకరణాలను పరిగణలోకి తీసుకొని ఇంఛార్జ్ లను మార్పు చేస్తున్నారు. అదే సమయంలో టీడీపీ, జనసేన పొత్తుతో ఎన్నికల్లోకి దిగుతున్నాయి. బీజేపీ వైఖరి స్పష్టత రావాల్సి ఉంది. కాంగ్రెస్ సైతం ఈ సారి తమ బలం పెంచుకొనే వ్యూహాలు అమలు చేస్తోంది. దీంతో..జగన్ అలర్ట్ అయ్యారు. మొత్తం 175 నియోజకవర్గాల్లో కొత్త ఇంఛార్జ్ ల నియామకం తరువాత క్షేత్ర స్థాయి పరిస్థితుల పైన ఎప్పటికప్పుడు సమాచారం సేకరిస్తున్నారు. పార్టీ శ్రేణులను కలుపుకువెళ్లటం..పని తీరు..ప్రత్యర్ధి పార్టీల నుంచి అభ్యర్దులు వంటి అంశాల పైన సర్వే నివేదికలను సీఎం జగన్ తెప్పించుకుంటున్నారు. వీటి ఆధారంగా చర్యలకు సిద్దమవుతున్నారు. జగన్ కీలక అడుగులు: ఇప్పటి వరకు నియోజకవర్గాల్లో ఇంఛార్జ్ లుగానే అభ్యర్దులను పేర్కొంటున్నారు. దాదాపుగా వీరే ఎన్నికల్లో పోటీ చేసే అవకాశం ఉంది. అయితే, కొత్త ఇంఛార్జ్ ల పైన సానుకూలత, పార్టీ కేడర్ నుంచి అనుకూలత లేని నియోజకవర్గాల పైన ప్రత్యేకంగా ఫోకస్ చేసారు. అవసరమైతే ఒకటి రెండు నియోజకవర్గాల్లో మరోసారి మార్పులు చేసేందుకు సిద్దమనే చర్చ పార్టీలో జరుగుతోంది. ప్రతీ నియోజకవర్గంలో గెలుపును సీఎం జగన్ ప్రతిష్ఠాత్మకంగా తీసుకుంటున్నారు. ఎక్కడా ప్రతిపక్షాలకు అవకాశం ఇవ్వకూడదని డిసైడ్ అయ్యారు. సంక్షేమం - సామాజిక న్యాయం అస్త్రాలుగా ప్రచారం చేస్తూ...బలమైన అభ్యర్దులనే రంగంలో ఉంచాలని డిసైడ్ అయ్యారు. దీంతో, భిన్న కోణాల్లో క్షేత్ర స్థాయి సమచారం కోసం సర్వే నివేదికలను తెప్పించుకుంటున్నారు. ఇక ప్రజల్లోకి: దీంతో..అభ్యర్దుల తుది ఎంపికలో జగన్ ఎలాంటి నిర్ణయాలు తీసుకుంటారనేది పార్టీలో ఆసక్తిని పెంచుతోంది. ఇప్పటికే ప్రకటించిన ఇంఛార్జ్ లే అభ్యర్దులుగా ఉంటారని చెబుతున్నారు. గెలుపు కష్టమని నివేదిక లు వస్తే మాత్రం ఆ నియోజకవర్గాల్లో మాత్రం మార్పులు తప్పవని పేర్కొంటున్నారు. అందులో భాగంగా ఇప్పటి వరకు ప్రకటించిన 60 అసెంబ్లీ ఇంఛార్జ్ ల్లో గుంటూరు జిల్లా నుంచి ఇద్దరి ఎంపిక పైన ప్రతికూల నివేదికలు వస్తున్నట్లు సమాచారం. ఇక, జగన్ పార్టీ కేడర్ తో పలు ప్రాంతాల్లో ఏర్పాటు చేస్తున్న సమావేశాల్లో వచ్చే పార్టీ శ్రేణుల నుంచి వచ్చే స్పందన..సర్వేలు ఆధారంగా ముఖ్యమంత్రి జగన్ అవసరమైన నిర్ణయాలు తీసుకొనే అవకాశం

## శ్రీరాముని విగ్రహం 'ప్రాణ ప్రతిష్ట' ఆహ్వానం లేదు

అధికారికంగా ఎలాంటి ఆహ్వానం అందలేదని కవిత మీడియా ప్రతినిధులతో అన్నారు. అయితే, శ్రీరాముడు ఒక వ్యక్తికి లేదా సంస్థకు చెందినవాడు కాదని, అందరికీ చెందినవాడని ఆమె గుర్తు చేశారు. ప్రతి ఒక్కరూ పవిత్ర స్థలాలను సందర్శిస్తారని చివరికి ఆయన దర్శనం కోసం వారు అయోధ్యను సందర్శిస్తారని ఆమె చెప్పారు. ఇక అయోధ్య రామ మందరి ప్రారంభోత్సవ కార్యక్రమానికి మాజీ సీఎం, బీఆర్ఎస్ అధినేత కేసీఆర్‌కు ఆహ్వానం అందిందా లేదా అనేది సోషల్ మీడియాలో చర్చకు దారి తీసుకుంది. దేశ రాజకీయాల్లో ప్రముఖ వ్యక్తి అయిన కేసీఆర్‌కు తప్పకుండా ఆహ్వానం అందే ఉంటుందని.. అయితే ఆయన ఆరోగ్యం సరిగా లేనందున పార్టీ నుంచి ఎవరో ఒకరు హాజరయ్యే ఛాన్స్ ఉందనే వార్తలు వినిపించాయి. కాగా, కేసీఆర్‌కు ఆహ్వానం విషయమై తాజాగా బీఆర్ఎస్ ఎమ్మెల్సీ, కేసీఆర్ కూతురు కల్వకుంట్ల కవిత క్లారిటీ ఇచ్చారు. అయోధ్య టెంపుల్ ట్రస్ట్ నుంచి బీఆర్ఎస్ పార్టీకి ఆహ్వానం అందలేదని చెప్పారు. అధికారికంగా ఎలాంటి ఆహ్వానం అందలేదని అన్నారు. అయినా.. రాముడు అందరివాడని.. కొందరివాడు కాదని చెప్పారు. ఏదో ఒక సందర్భంలో తప్పకుండా అయోధ్యను విజిట్ చేసే అవకాశం తప్పకుండా వస్తుందని చెప్పారు. అన్ని పుణ్యక్షేత్రాలు సందర్శించుకున్నట్లే.. ఏదో ఒక రోజు అయోధ్యను కూడా సందర్శించే భాగ్యం తమకు కలుగుతుందని అన్నారు. రేపు జరిగే కార్యక్రమానికి ఎలాంటి అధికారిక ఆహ్వానం లేనందున వెళ్లలేకపోతున్నామని కవిత వెల్లడించారు.

## మోదీ, రేవంత్‌రెడ్డికి భయపడే పార్టీ బీఆర్ఎస్ కాదు

ప్రజాకోర్టులోనే సాధికారికంగా ఎండగట్టాలని శ్రేణులకు పిలుపునిచ్చారు. కాంగ్రెస్ ప్రభుత్వ తీరును ఎండగట్టేందుకు సమాచార హక్కు చట్టాన్ని కూడా కార్యకర్తలు సమర్థంగా వాడుకోవాలన్నారు. మనం పాలన మీదే దృష్టి పెట్టి యూట్యూబ్ ఛానెల్స్‌లో వచ్చిన అడ్డగోలు దుష్ప్రచారాన్ని సమర్థవంతంగా తిప్పికొట్టలేకపోయామన్నారు. ప్రగతి భవన్‌లో విలాస వంతమైన సౌకర్యాలూ అంటూ దుష్ప్రచారం చేశారన్నారు. ఇప్పుడు భట్టి అందులోనే ఉంటున్నారని.. విలాసాలే అందులో ఉంటే భట్టి ఈ పాటికే టాంటాం చేయక పోయేవారా ? అంటూ ప్రశ్నించారు. ఆన్‌లైన్‌లో రేషన్‌కార్డులు ఇచ్చాం.. ఆ విష యం కార్యకర్తలకు కూడా తెలియలేదన్నారు. పార్టీ కమిటీలు కూడా పూర్తిగా వేయకపోవడంతో నష్టం జరిగిందని.. ఇక ముందు ఆలా జరుగదన్నారు. మూడు నెలలకోసారి అన్ని కమిటీల సమావేశం నిర్వహించుకుందామన్నారు. గతంలో జరిగిన పొరపాట్లు ఇక ముందు జరుగవన్నారు. ఎట్టి పనికైనా మట్టి పనికైనా తెలంగాణ ఏకైక గొంతుక బీఆర్ఎస్ అన్నారు. పార్లమెంటులో తెలంగాణ సమస్య ల మీద పోరాడిన చరిత్ర బీఆర్ఎస్‌దేనన్నారు. ఈ పార్లమెంట్ ఎన్నికల్లో కూడా ఢిల్లీలో తెలంగాణ గొంతు క వినబడాలంటే బీఆర్ఎస్ గెలవాలన్నారు. కాంగ్రెస్ బీజేపీ కలిసి తెలంగాణ గొంతుక బీఆర్ఎస్‌ను ఖతం చేయాలని చూస్తున్నాయన్నారు. బండి సంజయ్ వ్యాఖ్యలు చూసినా, రోజు ఆంధ్రజ్యోతి రాధాకృష్ణ కొత్త పలుకు చుసినా అదే విషయం రుజువు అవుతుందన్నారు. ఇటీవల మోదీని రేవంత్, భట్టి కలిసినపుడు ఆయన బీఆర్ఎస్‌ను ఫినిష్ చేసేందుకు పూర్తిగా సహకరిస్తాం అన్నారట.. ఇది రాధాకృష్ణ చెప్పారన్నారు. బీఆర్ఎస్ బీజేపీ టీం కాదని.. బీజేపీ, కాంగ్రెస్‌లు ఒక్కటేనని స్పష్టంగా తెలియడం లేదా? అంటూ ప్రశ్నించారు. అదానీ, మోదీ ఒక్కటేనని ఢిల్లీలో విమర్శించే కాంగ్రెస్.. దావోస్‌లో అదే అదానీతో పెట్టుబడుల ఒప్పందం కుదుర్చుకున్నారని విమర్శించారు. అదానీకి బీఆర్ఎస్ అవకాశమే ఇవ్వలేదన్నారు. మైనారిటీల్లో ఉన్న అపోహలను తొలగించాలన్నారు. మల్కాజ్‌గిరిలో భారీ మెజారిటీ దిశగా కష్టపడదామని పిలుపునిచ్చారు. సమావేశంలో మాజీ మంత్రులు మల్లారెడ్డి, వేముల ప్రశాంత్ రెడ్డి, కడియం శ్రీహరి, మాజీ స్పీకర్‌లు పోచారం శ్రీనివాస్ రెడ్డి, మధుసూధనాచారి, మల్కాజిగిరి పార్లమెంట్ నియోజకవర్గం పరిధిలోని ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, మాజీ ఎమ్మెల్యేలు, జెడ్పీ చైర్మన్లు, మాజీ చైర్మన్లు, మున్సిపల్ చైర్మన్లు, మాజీ మున్సిపల్ చైర్మన్లు, వివిధ కార్పొరేషన్ల మాజీ చైర్మన్లు, నియోజకవర్గాల ఇన్‌చార్జీలు, జిల్లా పార్టీ అధ్యక్షులు, పార్టీ ప్రజాప్రతినిధులు, ముఖ్యనేతలు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పార్టీని బ్రతికించాలి

అని ఆయన అన్నారు. ఎంఐఎం పార్టీ బీజేపీ అంతా మత ఉన్మాదం కలిగిన పార్టీలా మేం భావించడం లేదన్నారు. కాంగ్రెస్ పార్టీని బ్రతికించాలి ఆ పార్టీ దారి తప్పితే దానికి వైద్యం చేస్తామని, కాంగ్రెస్ కు మద్దతు ఇస్తాం.. ప్రజా సమస్యల పై ప్రశ్నిస్తామన్నారు కూనంనేని సాంబశివరావు. దేశంలో రామ జపం మోడీ జపంగా మారిందని, బీజేపీ బరితెగించి రాముణ్ణి రాజకీయం చేస్తున్నారని ఆయన అన్నారు. శాస్త్ర సాంప్రదాయాలను పెక్కన పెట్టి అన్నీ మోడీ అయ్యాడని, రాముడి పేరుతో ప్రజలను రెచ్చ గొట్టిఓట్లు దండుకోడం కోసం ప్రయత్నిస్తున్నారన్నారు. దేశాన్ని ఒక మతానికి పరిమితం చేయడం మంచిది కాదని, ఈ పాపపు పనులకు కచ్చితంగా నరకంలోకి పోతారన్నారు. వరంగల్, ఖమ్మం, పెద్దపల్లి, నల్గొండ, భువనగిరి ఐదు స్థానాల్లో ఒక పార్లమెంట్ స్థానం సీపీఐకి ఇవ్వాల్సిందేనన్నారు. కాంగ్రెస్ పై బీఆర్ఎస్ శాపనార్థాలు, పోకడలు ప్రజాతీర్పుకి విరుద్ధంగా ఉన్నాయని, బీఆర్ఎస్ నేతల తీరు పుట్టినబిడ్డ కళ్ళు కూడా తెరవక ముందే గొంతునులిమి చంపేలా ఉందన్నారు కూనంనేని సాంబ శివ రావు. కంసుడి లాంటి వాళ్ళు బీఆర్ఎస్ నాయకులు, తాము తప్ప మరెవరూ ఉండకూడదని కుట్ర లు చేస్తున్నారని, గెలిచిన కాంగ్రెస్ ప్రభుత్వాన్ని ఎలా కూల్చాలనే పనిలోనే బీఆర్ఎస్ ఉందన్నారు. పార్ల మెంట్ ఎన్నికల్లో ఒకటి, రెండు స్థానాలకు మించి బీఆర్ఎస్ గెలవదన్నారు. కంసుడి వధ తరహాలో వీరి పతనం తప్పదన్నారు. కాంగ్రెస్ పార్టీ స్నేహధర్మం ప్రకారం చేస్తే మీకు కూడా మంచిదని, తెలం గాణలో ఐదు స్థానాల్లో పోటీకి సన్నాహాలు చేసుకుంటున్నామన్నారు. కమ్యూనిస్టులతో కలువడం వల్లే తెలంగాణ లో కాంగ్రెస్ అధికారంలో కి వచ్చిందని, చత్తీస్ ఘడ్ లో కలుపుకుపోలేదు కాబట్టే ఓటమి చెందిందననారు. ఓటమితో బీఆర్ఎస్‌లో లుకలుకలు మొదలయ్యాయని ఆయన వ్యాఖ్యానించారు.

# ఇది పరీక్షా సమయం

తెలంగాణ వచ్చేదా? అని ప్రశ్నించారు. ఈ ఓటమి స్పీడ్ బ్రేకర్ మాత్రమే అని ఆయన స్పష్టం చేశారు. హైదరాబాద్‌లోని తెలంగాణ భవన్‌లో ఆదివారం జరిగిన మల్కాజ్‌గిరి పార్లమెంట్ నియోజకవర్గ సన్నాహక సమావేశాల్లో హరీశ్‌రావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. భవిష్యత్ లేదని కార్యకర్తలు కుంగిపోవద్దని కార్యకర్తల్లో ధైర్యం నింపారు. భవిష్యత్ లో వచ్చేది మళ్ళీ మనమేనని స్పష్టం చేశారు. కాంగ్రెస్ 420 హామీల్లో వాళ్ళు పావలా వంతుకు మించి అమలు చేయలేరని హరీశ్‌రావు ఎద్దేవా చేశారు. మల్కాజ్‌గిరిలో పోయిన సారి రేవంత్ తక్కువ ఓట్లతో గెలిచాడని గుర్తు చేశారు. గెలిచిన తర్వాత మల్కాజ్‌గిరి నియోజకవర్గాన్ని రేవంత్ రెడ్డి ఎప్పుడూ పట్టించుకున్న పాపాన పోలేదని.. ఒక్క పైసా నిధులు తీసుకురాలేదని విమర్శించారు. సీఎం రేవంత్‌రెడ్డి ప్రాతినిధ్యం వహించిన నియోజకవర్గంలో ఈ సారి మనం గెలిచి సత్తా చాటాలని కార్యకర్తలకు పిలుపునిచ్చారు. మల్కాజ్‌గిరి పార్లమెంట్ నియోజకవర్గంలోని ఏడు అసెంబ్లీ సీట్లను గెలిచామని.. ఇప్పుడు ఎంపీ సీటు కూడా గెలవాలని అన్నారు. ఇది పరీక్షా సమయమని.. మనం పార్లమెంటు ఎన్నికల్లో కచ్చితంగా గెలవాలని వ్యాఖ్యానించారు. కర్ణాటకలో ఐదు గ్యారంటీల హామీ ఇచ్చి కాంగ్రెస్ అభాసు పాలైందని హరీశ్‌రావు అన్నారు. అక్కడ పార్లమెంటు ఎన్నికల్లో కాంగ్రెస్ పరిస్థితి ఘోరంగా ఉండబోతోందని సర్వేలు చెబుతున్నాయన్నారు. ఇక్కడ కూడా కాంగ్రెస్‌కు కర్ణాటక లాంటి పరిస్థితే ఉంటుందని జోస్యం చెప్పారు. పార్లమెంటు ఎన్నికల కోడ్ వచ్చే లోపే కాంగ్రెస్ హామీలు నెరవేర్చాలి.. కానీ కోడ్ బూచీ చూపి హామీల అమలును కాంగ్రెస్ వాయిదా చేయాలని చూస్తోందని విమర్శించారు. గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ ఎన్నికల్లో బీజేపీ అబద్ధాలు ప్రచారం చేసి గతంలో కన్నా ఎక్కువ సీట్లు గెలిచిందని ఆరోపించారు. జీహెచ్ఎంసీ ఎన్నికల్లో బీజేపీ గెలుపు పాలపొంగు లాంటిదేనని అసెంబ్లీ ఎన్నికల్లో నగర ఓటర్లు నిరూపించారని స్పష్టం చేశారు. ఇప్పుడు పార్లమెంటు ఎన్నికల ఫలితాలు కూడా అసెంబ్లీ ఎన్నికల కన్నా భిన్నంగా ఉంటాయన్నారు. కీలకమైన పార్లమెంట్ ఎన్నికల్లో కష్టపడి పని చేయాలని బీఆర్ఎస్ కార్యకర్తలు, నాయకులకు సూచించారు. కాంగ్రెస్ పార్టీ ఐదేళ్లు అధికారంలో కొనసాగి మళ్లీ అధికారంలోకి రావడం అరుదు అని అన్నారు. రాజస్థాన్‌లో, ఛత్తీస్‌గఢ్‌లో ఐదేళ్లకే కాంగ్రెస్ అధికారం కోల్పోయిందని గుర్తు చేశారు. కొన్ని చిన్న చిన్న కారణాలతోనే బీఆర్ఎస్ ఓడిపోయిందని హరీశ్‌రావు అన్నారు. కార్యకర్తల సూచనలు పరిగణనలోకి తీసుకుని పార్టీని బలోపేతం చేస్తామని ఆయన స్పష్టం చేశారు. కాంగ్రెస్, బీజేపీ కుమ్మక్కు అయ్యాయని అన్నారు. ఆ రెండు పార్టీల డ్రామాలు ఎండగట్టి పార్లమెంటు ఎన్నికల్లో బీఆర్ఎస్‌ను గెలిపించేందుకు కార్యకర్తలు ఇప్పట్నుంచే నడుం బిగించాలని పిలుపునిచ్చారు.

## మూడు నెలలుగా వణుకుతోన్న గాజా

బాధితుల్లో ఎక్కువ మంది మహిళలు, చిన్నారులే ఉన్నట్లు ఐక్యారాజ్య సమితి పేర్కొంది. 'అక్టోబర్ 7 నుంచి ఇప్పటి వరకు 25,105 మంది పాలస్తీనియన్లు ప్రాణాలు కోల్పోయారు. మరో 62,681 మంది గాయాలపాలయ్యారు. అనేక ప్రాంతాల్లో శిథిలమైన భవనాల కింద ఎంతో మంది చిక్కుకుపోయారు. వారు విషమ పరిస్థితులను ఎదుర్కొంటున్నారు' అని గాజా ఆరోగ్య విభాగం అధికార ప్రతినిధి అష్రాఫ్ అల్-కిద్రా పేర్కొన్నారు. చనిపోయిన వారిలో హమాస్ మిలిటెంట్లు, సాధారణ పౌరులు ఎంతమంది ఉన్నారనే విషయాన్ని వెల్లడించలేదు. అయితే, ఇజ్రాయెల్ సైన్యం ప్రకారం దాదాపు 9వేల మంది హమాస్ మిలిటెంట్లు హతమైనట్లు సమాచారం. అక్టోబర్ 7న హమాస్ ఉగ్రవాదుల మెరుపుదాడితో ఇజ్రాయెల్ ఉలిక్కిపడింది. ఆ ఘటనలో 1200 మంది ప్రాణాలు కోల్పోయారు. అనంతరం ఇజ్రాయెల్ సైన్యం మొదలు పెట్టిన ప్రతిదాడులతో గాజా విలవిలలాడుతోంది. 85శాతం గాజావాసులు తమ నివాసాలను వదిలిపెట్టి పోయారు. ఐరాస శరణార్థి శిబిరాల్లో లక్షల మంది తలదాచుకుంటున్నారు. 23లక్షల గాజా వాసుల్లో మూడోవంతు ఆకలితో అలమటిస్తున్నట్లు ఐక్యరాజ్యసమితి పేర్కొంది. వేల సంఖ్యలో ప్రాణనష్టం జరిగిపోయినప్పటికీ.. ఇప్పట్లో యుద్ధం ముగిసే అవకాశం కనిపించడం లేదు.

# ప్రజల పక్షాన నిలబడి ప్రభుత్వ హామీల అమలు కోసం కొట్లాడాం

## ఎమ్మెల్యే గంగుల , మాజీ ఎంపీ



**కరీంనగర్, జనవరి 21(నినాదం న్యూస్ ):** ప్రజల పక్షాణ నిలబడి ప్రభుత్వ హామీల అమలు కోసం కొట్లాడలని మాజీ మంత్రి కరీంనగర్ ఎమ్మెల్యే గంగుల కమలాకర్ బీఆర్ఎస్ కార్యకర్తలకు పిలుపు నిచ్చారు. కరీంనగర్ ఓ ప్రైవేటు ఫంక్షన్ హాల్ లో ఆదివారం రోజు కరీంనగర్ అసెంబ్లీ నియోజకవర్గ బిఆర్ఎస్ ముఖ్య కార్యకర్తలతో విస్తృత స్థాయి సమావేశం జరిగింది. నగర బిఆర్ఎస్ అధ్యక్షులు చల్లా హరిశంకర్ ఆధ్వ ర్యంలో కొనసాగిన ఈ సమావేశంలో ముఖ్య అతిథులుగా మాజీ మంత్రి ఎమ్మెల్యే గంగుల కమలాకర్... మాజీ ఎంపి బోయినిపల్లి వినోద్ కుమార్, నగర మేయర్ సునీల్ రావు ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. బీఆర్ఎస్ పార్టీ ముఖ్య కార్యకర్తలు, నాయకులకు పార్టీ చేపట్టే కార్యక్రమాలు, వచ్చే పార్లమెంటు ఎన్నికల్లో తీసోవాల్సిన చర్యలు, ప్రజలకు ప్రభుత్వం ఇచ్చిన హామీలు నేరవేర్చే అంశాల పై సమావేశంలో సుదీర్ఘంగా చర్చించారు. కార్యకరలు, నాయకులకు సంబంధిత అంశాలపై దిశా నిర్ధేశం చేశారు. ఎమ్మెల్యే గంగుల కమలాకర్ మాట్లాడుతూ,24 వ తేదీన పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ సిరిసిల్ల ఎమ్మెల్యే కేటిఆర్ కరీంనగర్‌లో పర్యటించనున్నట్లు తెలిపారు. కరీంనగర్ లో బీఆర్ఎస్ పార్టీ క్యాడర్ అంతా కలిసి 4వసారి ఎమ్మెల్యే గా నన్ను గెలిపించి రికార్డు నెలకొల్పారని అన్నారు. కాంగ్రెస్ పార్టీ హామీలు బండి సంజయ్ సెంటిమెంట్‌ను వ్యతిరేకించి ప్రజలు నన్ను ఆశీర్వదించారని అన్నారు. నన్ను 4వ సారి గెలిపించిన నా కార్యకర్తల రుణం తీర్చుకుంటానని మీకు రిటర్న్ గిఫ్ట్ ఇస్తానన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం డిసెంబర్ 9లోపు రుణమాఫీ చేస్తామని చెప్పిన మాట ఏమైందిని పంట చివరి దశకు వచ్చినా ఇంకా సాగు నీరు ఇవ్వడం లేదన్నారు. రైతు బంధు కోసం రైతులు ఆశగా ఎదురు చూస్తున్నారని మనం రైతులు ప్రజల వైపుండి హామీల అమలు కోసం కొట్లాడుదామని పిలుపు నిచ్చారు. కరీంనగర్ కు స్మార్ట్ సిటీ తెచ్చిన ఘనత బోయినిపల్లి వినోద్ కుమార్ దన్నారు. వినోద్ కుమార్ తోనే కరీంనగర్ అభివృద్ధి సాధ్య మైందన్నారు. స్మార్ట్ సిటీ నేను తెచ్చాను అని బండి చెప్పుకో వడం హాస్యాస్పదం స్మార్ట్ ప్రకటించినప్పుడు బండి సంజయ్ ఎంపి కాదన్నారు. వినోద్ కుమార్ ను మరోసారి ఎంపిగా గెలిపించుకుంటే ఆయన పై బరువు బాధ్యతలు మరింత పెరుగుతాయని కరీంనగర్ మరింత అభివృద్ధి చెందుతుందని అన్నారు. ఈ నెల 24వ తేదీన పార్లమెంటు స్థాయి సోషియల్ మీడియా సమావేశంకు ముఖ్య అతిథిగా కెటిఆర్ హాజరవు తున్నారని స్పష్టం చేశారు.పార్లమెంటు ఎన్నికలకు సమయం ఆసన్నమవుతుంది. మళ్ళీ ఎన్నికల రంగంలో దిగుదాం ఎంపిగా వినోద్ కుమార్ ను గెలిపించుకుంచుకొని ప్రజలకు అండగా నిలుద్దామన్నారు. మరో వైపు మాజీ ఎంపీ వినోద్ కుమార్ మాట్లాడుతూ,తెలంగాణను అభివృద్ధి చేసిన ఘనత బిఆర్ఎస్ పార్టీదని మాజీ ముఖ్య మంత్రి కేసీఆర్ ఘనతే అన్నారు. ఈ సమావేశంలో బీఆర్ఎస్ పార్టీ ముఖ్య నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# అట్టహాసంగా వాసవి క్లబ్ అధ్యక్షుల ప్రమాణ స్వీకారం





- ఆర్యవైశ్యుల సంక్షేమం కోసం పాటుపడతాం
- వాసవి క్లబ్ సేవలను మరింత ముందుకు తీసుకువెళ్తాం
- వాసవి క్లబ్ నూతన అధ్యక్షుడు లెంకలపల్లి శరత్ కుమార్
- వాసవి వనిత క్లబ్ సేవలతో మహిళలకు అండగా ఉంటాం
- వాసవి వనిత క్లబ్ అధ్యక్షురాలు మురికి పూర్ణిమ



**జమ్మికుంట, జనవరి 21 (నినాదం న్యూస్):** జమ్మికుంట పట్టణంలోని సువర్ణ ఫంక్షన్ హాల్‌లో ఏర్పాటు చేసిన వాసవి క్లబ్ అధ్యక్షుల ప్రమాణ స్వీకారోత్సవం అట్టహాసంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా వాసవి క్లబ్ ఇంటర్నేషనల్ వైస్ ప్రెసిడెంట్ పవిత్రం శ్రీనివాస్ క్యాబినెట్ సెక్రెటరీ కేశెట్టి వంశీకృష్ణ వైస్ గవర్నర్ పబ్బ అరుణ అనంతుల శ్రీనివాస్ ఆర్యవైశ్య సంఘం జిల్లా అధ్యక్షుడు చందా రాజు హాజరయ్యారు. కార్యక్రమంలో మొదటగా వాసవి మాత చిత్రపటానికి పూలమాలవేసి జ్యోతి ప్రజ్వలన చేశారు అనంతరం వాసవి క్లబ్, వనిత క్లబ్ అధ్యక్షులుగా ఎన్నికైన లెంకలపల్లి శరత్ కుమార్, మురికి పూర్ణిమ లచే వైస్ గవర్నర్ ప్రమాణ స్వీకారం చేయించారు. ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన అధ్యక్షుడు శరత్ కుమార్ మాట్లాడుతూ, నాపై నమ్మకంతో నన్ను వాసవి క్లబ్ అధ్యక్షుడిగా ఎన్నుకున్నందుకు క్లబ్ సభ్యులందరికీ పేరుపేరునా ధన్యవాదాలు తెలుపుతున్నానని అన్నారు. నేను అధ్యక్షుడిగా ప్రమాణ స్వీకారం చేసిన తర్వాత ఈ సంవత్సర కాలంలో వాసవి క్లబ్ సేవలను మరింత విస్తృతపరిచి ముందుకు కొనసాగుతానని దీనికి ప్రతి ఒక్క వాసవి క్లబ్ సభ్యులు పాలకవర్గం సహాయ సహకారాలు అందించి ప్రోత్సహించాలని ఆయన ఈ సందర్భంగా కోరారు. భవిష్యత్తులో వాసవి క్లబ్ ద్వారా వినూత్న రీతిలో సేవా కార్యక్రమాలు నిర్వహిస్తూ పేద ఆర్యవైశ్యులకు అండగా నిలబడతానని నిరుపేద ఆర్యవైశ్యులను గుర్తించి వారికి వాసవి మాత ఆశీస్సులతో వాసవి క్లబ్ ద్వారా కొంత ఆర్థిక సహాయం పింఛన్ రూపంలో అందించడానికి కృషి చేస్తానని ఆయన అన్నారు.

### వాసవి వనిత క్లబ్ ద్వారా సేవలను అందిస్తాం.

**వాసవి వనిత క్లబ్ అధ్యక్షురాలు మురికి పూర్ణిమ**

జమ్మికుంట వాసవి వనిత క్లబ్ అధ్యక్షురాలిగా నాపై నమ్మకంతో నా వాసవి వనిత కుటుంబ సభ్యులు నన్ను అధ్యక్షురాలుగా ఎన్నుకోవడం సంతోషంగా ఉందని వనిత క్లబ్ అధ్యక్షురాలు మురికి పూర్ణిమ అన్నారు. సువర్ణ ఫంక్షన్ హాల్ లో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆమె మాట్లాడుతూ వాసవి వనిత క్లబ్ ద్వారా వృద్ధులకు పేద మహిళలకు ఒంటరి మహిళలకు క్లబ్ ద్వారా చేతనైన సహాయ సహకారాలు అందిస్తూ వాసవి వనిత క్లబ్ అభివృద్ధి కొరకు కృషి చేస్తానని ఆమె ఈ సందర్భంగా తెలిపారు. మా వనితల సహకారంతో వాసవి మాత ఆశీస్సులతో వాసవి వనిత క్లబ్ సేవలను విస్తృత పరుస్తూ సేవే పరమావధిగా ముందుకు సాగుతామని ఆమె తెలిపారు. తనకు సహకరించిన ప్రతి ఒక్కరికి పేరుపేరునా కృతజ్ఞతలు తెలుపుతున్నానని భవిష్యత్తులో వాసవి వనిత క్లబ్ కుటుంబ సభ్యులందరూ కూడా తనకు సహాయ సహకారాలు అందిస్తూ పలు సూచనలు చేస్తూ ముందుకు వెళ్లేలా వెన్నుతట్టి ప్రోత్సహించాలని ఆమె ఈ సందర్భంగా కోరారు. ఈ కార్యక్రమంలో ఇంటర్నేషనల్ ప్రోగ్రాం కోఆర్డినేటర్ తంగళ్ళపల్లి రాజభాస్కర్ ఆర్సి గంప సురేందర్ జిల్లా జాయింట్ సెక్రెటరీ ఆకినెపల్లి శ్రీనివాస్ రీజనల్ సెక్రటరీ గందె ప్రవీణ్ జోనల్ చైర్మన్ రావికంటి నీలకంఠం, అయితే రమాదేవి జమ్మికుంట మొట్టమొదటి వాసవి వనిత క్లబ్ అధ్యక్షురాలు గర్రెపల్లి అరుణ వాసవి క్లబ్ ప్రధాన కార్యదర్శి కాసం నాగరాజు కోశాధికారి చిదురాల కృష్ణమూర్తి వాసవి వనిత క్లబ్ ప్రధాన కార్యదర్శి యాంసాని భాగ్యలక్ష్మి కోశాధికారి మాడిశెట్టి రేవతి పలువురు పట్టణ ప్రముఖులు వ్యాపారస్తులు తదితరులు పాల్గొన్నారు.

## సన్నాహక సమావేశంలో పాల్గొన్న మేయర్ కొలను



**కుత్బుల్లాపూర్, జనవరి 21 (నినాదం న్యూస్):** బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అధ్యక్షతన తెలంగాణ భవన్ లో నిర్వహించిన మల్కాజ్ గిరి పార్లమెంట్ నియోజకవర్గం బిఆర్ఎస్ పార్టీ సన్నాహక సమావేశంలో మాజీ మంత్రులు,ఎమ్మెల్సీలు,పార్టీ అధ్యక్షులు,మల్కాజ్ గిరి 7 నియోజిక వర్గాల ఎమ్మెల్యేలు,మాజీ ప్రజాప్రతినిధులు, సభ్యులతో కలిసి నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ మేయర్ కొలను నీలా గోపాల్ రెడ్డి హాజరైనారు. ఈ సమావేశంలో మల్కాజ్ గిరి పార్లమెంట్ నియోజక వర్గాల మేయర్లు,డిప్యూటీ మేయర్లు,మున్సిపల్ చైర్మన్లు,వైస్ ఛైర్మన్లు,కార్పొరేటర్లు,కో ఆప్షన్ సభ్యులు,కౌన్సిలర్లు,ఆయా డివిజన్ల అధ్యక్షులు, మరియు అనుబంధ కమిటీల సభ్యులు,గౌరవ ప్రజాప్రతినిధులు,పార్టీ కుటుంబ సభ్యులు,ఇతర ముఖ్యులు తదితరులు పాల్గొన్నారు.

# కామ్రేడ్ విఐ లెనిన్ శత వర్ధంతి సభ

**లెనిన్ చిత్ర పటానికి ఘన నివాళులర్పించిన సిఐటియు నాయకులు**





**మల్కాజిగిరి, జనవరి 21(నినాదం న్యూస్):** విఐ లెనిన్ శత వర్ధంతి సందర్భంగా సెంటర్ ఆఫ్ ఇండియన్ ట్రేడ్ యూనియన్స్ మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా ఆధ్వర్యంలో ఆదివారం కమలానగర్ లోని ఎన్ వి భవన్ సిఐటియు కార్యాలయంలో సోషలిస్ట్ విఐ లెనిన్ శత వర్ధంతి సభను నిర్వహించారు. ముందుగా లెనిన్ చిత్రపటానికి భారత్ ఎలక్ట్రానిక్స్ లిమిటెడ్ జనరల్ మేనేజర్ సిహెచ్ విశ్వనాథ్, రిటైర్డ్ జనరల్ మేనేజర్ రాఘవరావు, భారత్ ఎలక్ట్రానిక్స్ రిటైర్డ్ ఆఫీసర్స్%డ%ఎంప్లాయిస్ అసోసియేషన్ అధ్యక్షులు మధుసూదన్ రావు, కార్యదర్శి పి సురేష్ కుమార్ లు పాల్గొని పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. ఈ కార్యక్రమానికి జే రాఘవరావు అధ్యక్షత వహించగా, సిఐటియు సీనియర్ నాయకులు ఈసీఐఎల్ మాజీ అధ్యక్షులు గొడుగు యాదగిరిరావు పాల్గొని మాట్లాడుతూ వి ఐ లెనిన్ కార్మిక పోరాటాలకు దిక్సూచిగా ఉన్నారని, మొదట సోషలిస్టు విప్లవం జయప్రదం చేసి సోవియట్ యూనియన్ లో కార్మిక రాజ్యాన్ని స్థాపించి, కార్మికులు హక్కులు ఉంటాయని, కష్టపడే వారందరికీ సౌకర్యాలు తప్పనిసరిగా చేయాలని చట్టాలు చేసి కార్మిక రాజ్యంలో సంక్షేమ పథకాలు ఏర్పాటు చేశారన్నారు. రిటైర్డ్ కార్మికులు ఉద్యోగులు సమాజానికి ఎంతో సేవ చేసిన వారిని వారికి పెన్షన్, ఆరోగ్య సౌకర్యం సుఖ జీవనానికి అన్ని సదుపాయాలు కలిగే విధంగా చూడాలని చట్టం చేసి వృద్ధులు సమాజానికి ముందుచూపు చూపేవారని బోధించారని చెప్పారు. వి ఐ లెనిన్ చేసిన సంక్షేమ పథకాలు పెట్టుబడిదారీ దేశాలలో సామ్రాజ్యవాదం దేశాలలో సైతం తప్పనిసరిగా చేయవలసిన పరిస్థితి తీసుకొచ్చారని, నేడు మను కొన్ని సౌకర్యాలు పొందుతున్నామంటే ఆయన చేసిన కృషి ఆయన సిద్ధాంత బలం మనకందరికీ దిక్సూచని, ఆయనకు నిజమైన నివాళి అంటే పోరాటాలతో కార్మిక రాజ్యం ను స్థాపించుకోవాలనిపిలుపునిస్తూ, సభలో పాల్గొన్న వారంతా విఐ లెనిన్ జోహార్లు అంటూ ఆయన ఆశయాలను సాధిస్తామని నినాదాలు చేశారు. ఈ కార్యక్రమంలో వి ప్రభాకర్, గడ్డం ప్రసాద్, బిఎన్‌ఎ ఖాన్, బాలాజీ దుర్గాప్రసాద్, అంజనా చారి, డీఎస్పీ వర్మ, డివి ఆర్‌సి రాజు, సౌందర్య రాజు, ఎం రమేష్, ఏ శ్రీనివాసరావు, పి ప్రేమ్ నాథ్ తదితరులు పాల్గొన్నారు.

# పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ సత్తా చాటాలి..

- 15 స్థానాలు విజయమే లక్ష్యం : డిసిసి అధ్యక్షుడు శంకర్ నాయక్
- ఈనెల 25న ఎల్బీ స్టేడియంలో నా బూత్.. నా భాద్యత కార్యక్రమం




**మిర్యాలగూడ, జనవరి 21, ( నినాదం న్యూస్ ) :** రాష్ట్రంలో అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీని గెలిపించి సత్తా చాటినట్లే రాబోయే పార్లమెంట్ ఎన్నికల్లో ప్రతి కార్యకర్త అదే జోరు చూపించాలని జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కేతవత్ శంకర్ నాయక్ అన్నారు. మిర్యాలగూడ పట్టణంలోని స్థానిక ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి రాష్ట్ర నాయకులు దీరావత్ స్కైలాబ్ నాయక్ తో కలిసి విలేకరులతో ఆయన మాట్లాడుతూ ఈనెల 25వ తేదీన హైదరాబాదులోని ఎల్బీ స్టేడియంలో మేరా బూత్ మేరా జుమ్మెదారి (నా బూత్... నా బాధ్యత) కార్యక్రమాన్ని ప్రతిష్టాత్మకంగా నిర్వహించనున్నట్లు తెలిపారు. ఏఐసిసి అధ్యక్షుడు మల్లికార్జున కార్గే, సీఎం రేవంత్ రెడ్డి, రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ వ్యవహారాల ఇంచార్జ్ దీపా దాస్ మున్షితో పాటు, మంత్రులు ఎమ్మెల్యేలు పాల్గొనే ఈ కార్యక్రమంలో రాష్ట్రవ్యాప్తంగా 1700 బూత్ ల నుండి బూత్ ఏజెంట్లు హాజరవుతారన్నారు. ఈ కార్యక్రమంలో రాబోయే ఎన్నికల్లో చేపట్టాల్సిన వ్యూహాలపై దిశా నిర్దేశం చేయనున్నట్లు తెలిపారు. మిర్యాలగూడ నియోజకవర్గం నుండి 256 బూత్ ల నుండి ఏజెంట్లుకార్యక్రమంలో పాల్గొంటారని తెలిపారు. రాహుల్ గాంధీ జోడో యాత్ర తో దక్షిణ భారత దేశమే కాకుండా, ఈశాన్య రాష్ట్రాలలో ఉత్తరాదిన కాంగ్రెస్ పార్టీ పట్ల ప్రజలుఆదరణ ఎక్కువగా ఉందన్నారు. కర్ణాటక తెలంగాణలో భారీ మెజార్టీతో కాంగ్రెస్ అభ్యర్థులను గెలిపించారని ప్రతి ఒక్కరికిధన్యవాదాలు తెలిపారు. పార్టీ గెలుపు కోసం కృషి చేసిన ప్రతి ఒక్క కార్యకర్త అదే పట్టుదలతో రాబోయే ఎన్నికల్లో కూడా రాష్ట్రంలో 15 ఎంపీ స్థానాలు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థుల గెలుపు కోసం కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు నూకల వేణుగోపాల్ రెడ్డి, కాంగ్రెస్ కిసాన్ సెల్ జిల్లా అధ్యక్షుడు ముదిరెడ్డి నర్సిరెడ్డి, మిర్యాలగూడ మండల పార్టీ అధ్యక్షుడు కాకునూరు బసవయ్య గౌడ్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు తలకొప్పుల సైదులు, పొదిలె శ్రీనివాస్,దామరచర్ల సర్పంచ్ బంటు కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

# డాక్టరేట్‌ని అందుకున్న సేవా మూర్తులు సైదులు



**ముదిగొండ మండలం 21 (నినాదం న్యూస్):** యరకల సైదులు చేస్తున్న సామాజిక సేవలను గుర్తించిన ది యునైటెడ్ థియలాజికల్ రీసెర్చ్ యూనివర్సిటీ న్యూయార్క్ వారు శనివారం బేగంపేట మారి గోల్డ్ హెరిటల్‌లో న్యూమాంక్స్ కుంగ్‌ఫు ఆర్గనైజేషన్ ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో సైదులుకు డాక్టరేట్ పట్టాను కౌన్సిల్ జనరల్ ఆఫ్ టర్కీ యాల్మన్ అర్హాన్ ఒఖాన్ చేతుల మీదుగా స్వయంగా అందజేశారు. డాక్టరేట్ గ్రహీత సైదులు మాట్లాడుతూ డాక్టరేట్ పొందడం పట్ల సంతోషం వ్యక్తం చేశారు. తనకు డాక్టరేట్ ప్రధానంతో సామాజిక సేవలో తనకు బాధ్యత మరింత పెరిగింది అన్నారు. తన డాక్టరేట్ ను ప్రజలకు అంకితం చేస్తున్నన్నారు. ఇంకా పేద ప్రజలకు మరిన్ని సేవా కార్యక్రమాలు నిర్వహిస్తామని తెలిపారు. డాక్టరేట్ ప్రధానం చేసిన యూనివర్సిటీ నిర్వాహకులకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు.కార్యక్రమంలో కుంగ్ ఫు ఆర్గనైజేషన్ జాతీయ అధ్యక్షులు డాక్టర్ ఎం ఎన్ రవికుమార్, సినీ హీరోలు డా. నరేష్,డా. మురళీమోహన్, డా.కుంచపు రాంబాబు మరియు ప్రముఖ నటీమణులు మాజీ ఎంపీ డా. సుమలత, మాజీ ఎమ్మెల్యే డా. జయసుధ, పవిత్ర లోకేష్, డా. మాదాల రవికుమార్, శివమణి, నవీన్ , ఫౌండేషన్ వ్యవస్థాపకుడు తాడోజు శ్రీకాంత్ రాజ్, ఆరాధ్య ఫౌండేషన్ యాదాద్రి జిల్లా అధ్యక్షులు గనగాని నరసింహ, రాష్ట్ర కమిటీ సభ్యులు డాక్టర్ వెంకటేశ్వర్లు, డాక్టర్ ఆకవరం లక్ష్మణచారి, ఎలిమినేటి జహంగీర్, కల్వల నరేష్, బుంగపట్ల యాకయ్య, దబ్బేటి సోంబాబు గౌడ్, గిరగాని వీరేందర్, ఆచారి, జైపాల్ నాయక్ తదితరులున్నారు. డాక్టరేట్ పొందిన యరకల సైదులు కి ప్రజలు అభినందనలు తెలియజేశారు.

# ఉచిత వైద్య శిబిరం సద్వినియోగం చేసుకోవాలి

**మాజీ డిసిసి అధ్యక్షులు కేఎం ప్రతాప్ గౌడ్**



**కుత్బుల్లాపూర్, జనవరి 21 (నినాదం న్యూస్):** జీడిమెట్ల డివిజన్ కుత్బుల్లాపూర్ గ్రామంలో శివాత్మిక లాబరేటరీ అండ్ ఫార్మసీవారు ఏర్పాటుచేసిన ఉచిత వైద్య శిబిరంను స్థానిక ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని మాజీ డిసిసి అధ్యక్షులు కేఎం ప్రతాప్‌గౌడ్ తెలిపారు. ఉచిత వైద్య శిబిరం ప్రారంభోత్సవానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు. ఉచిత వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేసి, పేద ప్రజలకు వైద్య సేవలను అందిస్తు న్నందుకు,శివాత్మిక క్లినిక్ లాబరేటరీ అండ్ ఫార్మసీ వారిని ఈ సందర్భంగా కేఎం ప్రతాప్ అభినందించారు. ఇటువంటి ఉచిత వైద్య శిబిరాలను నిరుపేదలు జీవిస్తున్న ప్రాంతాలలో మరికొన్ని ఏర్పాటు చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో శివాత్మిక క్లినిక్ మేనేజింగ్ డైరెక్టర్,చిల్డ్రన్ స్పెషలిస్ట్ డాక్టర్ వెంకటరమణ, డాక్టర్ చంద్రశేఖర్ సోమ, డాక్టర్ మాధురి సోమ, డాక్టర్ హిమబిందు, డాక్టర్ రాఘవేంద్ర సోమ, స్థానిక నాయకులు యామగోని శ్రీకాంత్‌గౌడ్, శాతూరు మహేష్, బాలకృష్ణ గౌడ్, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# మండల రెడ్డి సేవ సంఘం అధ్యక్షుడుగా మహేందర్ రెడ్డి

**నిరుపేద కుల విద్యార్థులకు ఆర్థిక సహాయం అందించిన రెడ్డి కుల సంఘం**



**కేసముద్రం జనవరి 21 (నినాదం న్యూస్):** కేసముద్రం మండలం లోని రెడ్డి సేవా సంఘం 23 సర్వసభ్య సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సమావేశంలో సంఘం నిర్ణయించిన మేరకు రెడ్డి కులంలో పేద కుటుంబాలకు సంబంధించిన విద్యార్థులకు ఆర్థిక సహాయం చేయుటలో భాగంగా 7 గురు విద్యార్థులకు 35వేల రూపాయలను ఆర్థిక సహాయం చేయడం జరిగింది.

వీరిలో కిల్లి ఈశ్వరి ఇంటర్, మారం సమ్మిరెడ్డి సంరక్షణలో పెరుగుతూ ఇంటర్మీడియట్ కు చేరడం గర్వించదగ్గ విషయం, 2. పసునూరి మణికంఠ ఇంటర్ కె సముద్రం విలేజ్, 3,మూల అద్వైత్ రెడ్డి 7 క్లాస్ కల్వల, 4,కోయగూరి హరిణి టెన్త్ క్లాస్ కల్వల, 5,మట్ట రాజు బీటెక్ ఇనుగుర్తి,6, బుర్ర అఖిల ఇంటర్ కేసముద్రం విలేజ్ 7, గుర్రం వైష్ణవి కేసముద్రం స్టేషన్ వీరికి ఐదు వేల రూపాయల చొప్పున సంఘ అధ్యక్షులు అంబటి మహేందర్ రెడ్డి, కార్యవర్గం ఆర్థిక సహాయం చేయడం జరిగింది. అనంతరం నూతన కమిటీని ఎన్నుకోవడం జరిగింది. దానిలో ఏకగ్రీవంగా 4 వసారి అధ్యక్షులుగా అంబటి మహేందర్ రెడ్డి, ప్రధాన కార్యదర్శిగా పోలేపల్లి సంజీవరెడ్డి, కోశాధికారిగా మారం సమ్మిరెడ్డి, ఉపాధ్యక్షులుగా బీరం గోపాల్ రెడ్డి , పోలేపల్లి చెన్నారెడ్డి, బీరం జైపాల్ రెడ్డి లను ఎన్నుకున్నారు ఈ కార్యక్రమంలో కొత్త జగన్మోహన్ రెడ్డి, గంజి శ్రీనివాస్ రెడ్డి, ఆలేటి రమణారెడ్డి, బైరెడ్డి జగదీశ్ రెడ్డి, వేం శ్రీనివాస్ రెడ్డి, పొదిల నరసింహారెడ్డి, అంబటి యాకా రెడ్డి పాల్గొన్నారు.

# కళ్యాణలక్ష్మి చెక్కులను పంపిణీ చేసిన ఎమ్మెల్యే బత్తుల



**మిర్యాలగూడ, జనవరి 21: (నినాదం న్యూస్ ):** మిర్యాలగూడ పట్టణం ఎఆర్సి ఫంక్షన్ హాల్ లో మిర్యాలగూడ అసెంబ్లీ నియోజకవర్గం కల్యాణలక్ష్మి, షాదీముబారక్ చెక్కుల పంపిణీ కార్యక్రమం ఆదివారం నిర్వహించారు. లబ్ధిదారులకు మిర్యాలగూడ ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి చెక్కులను పంపిణి చేశారు. ఈ సంద్భర్భంగా ఆయన మాట్లాడుతూ గతంలో అప్లికేషన్స్ పెట్టుకొని పెండింగ్ లో ఉన్న చెక్కులను లబ్ధి దారులకు అందజేయడం జరుగుతుందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల మ్యానిఫెస్టోలో చెప్పిన విధంగా అతి త్వరలోనే అమలు చేయడం జరుగుతుందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటయిన నెల రోజుల్లోనే ఇచ్చిన మాట ప్రకారం మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, 10 లక్షల ఆరోగ్యశ్రీ పథకం అమలు చేస్తుందని ఆయన అన్నారు. కార్యక్రమంలో ఆర్డిఓ బి.చెన్నయ్య, తహసీల్దార్ ఎన్.హరిబాబు, మునిసిపల్ చైర్మన్ తిరునగరు భార్గవ్, కాంగ్రెస్ నాయకులు నూకల వేణుగోపాల్ రెడ్డి, పొదిలె శ్రీనివాస్, జడ్పిటీసిల ఫోరం ప్రధాన కార్యదర్శి బెజ్జం సాయి, మునిసిపల్ కౌన్సిలర్లు దేశిడి శేఖర్రెడ్డి, గంధం రామకృష్ణ, ఎండి.జాని, ఉదయ్ భాస్కర్, దామరచర్ల, వేములపల్లి ఎంపిపిలు, జడ్పిసిలు డి.నందిని రవితేజ, పి.సునీత, లలిత హాతీరామ్, సర్పంచ్లు టీ.శ్రీనివాస్, అంజిరెడ్డి, నాయకులు జి. జానకిరాంరెడ్డి, ఆర్ఐలు శ్యామ్, సత్యనారాయణ పాల్గొన్నారు.

# తమ్మినేని పరామర్శించిన జూలకంటి..



**మిర్యాలగూడ, జనవరి 21(నినాదం న్యూస్):** సిపిఎం రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం ఏఐజి ఆస్పత్రిలో చికిత్స పొందుతుండగా సిపిఎం పొలిట్ బ్యూరో సభ్యులు బివి రాఘవులు కేంద్ర కమిటీ సభ్యులు చెరుపల్లి సీతారాములతో కలిసి రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు మాజీ ఎమ్మెల్యే జూలకంటి రంగారెడ్డి ఆదివారం పరామర్శించారు. ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తమ్మినేని వీరభద్రం ఆరోగ్యం కుదుటపడి కోలుకుంటున్నారని చెప్పారు. త్వరలోనే ప్రజల వద్దకు వస్తారని తెలిపారు.

నినాదం

సోమవారం, తెలంగాణ
22 జనవరి 2024
www.ninadam.co.in

# చరితార్థుడైన కథానాయకుడు అక్కినేని

### నేడు మహా నటుడు అక్కినేని వర్ధంతి



తెలుగు జాతి గర్వించదగ్గ మహా నటుడు అక్కినేని నాగేశ్వరరావు. అక్కినేనిని నిర్వచించడం ఎవరి తరం? మహా నటుడిని విశ్లేషించడం ఎవరికి సాధ్యం? ఆయన రాసిచ్చిన "అఆలు" దిద్దనంత సులువు కాదు, అంత రంగాన్ని అర్థం చేసుకోవడం, అలుపెరుగని ప్రయాణంలో ఆయన్ని అందు కోవడమే కాదు, అనుసరించడమూ ఎవరికీ సాధ్యం కాలేదు. తెలుగు సినిమా నుంచి అక్కినేని నేర్చుకున్న దానికంటే, నేర్పిపెట్టిందే ఎక్కువ. అందుకే – తెలుగు సినిమా చదివితే అక్కినేని అర్థం కాకపోవచ్చు.. అక్కినేనిని చదివితే మాత్రం తప్పక తెలుగు సినిమా అవగత మవుతుంది. అంతెందుకు పొడిగానో తడిగానో అక్కినేని గురించి చెప్పాలంటే మళ్లీ అక్కినేని రావాలి. లేదా ఆయన వదిలెళ్లిన అఆలు జ్ఞాపకాల పలకలపై దిద్దుకోవాలి. తెలుగు చిత్రసీమను దశాబ్దాలపాటు నిరాటంకంగా ఏలిన రాజులు ఇద్దరు. ఒకరు విశ్వవిఖ్యాత నట సార్వభౌముడు నందమూరి తారక రాముడు, మరొకరు నట సామ్రాట్ అక్కినేని నాగేశ్వరరావు. చిత్రసీమలో నటులుగా పోటీ పడినా, జీవితంలో సోదర భావంతో మెలిగిన ఇరువురూ తెలుగు ప్రజా హృదయాల్లో సుస్థిర స్థానం సంపాదించారు. తెలుగు చిత్ర పరిశ్రమ మద్రాస్ నుంచి హైదరాబాద్ మార్చడంలో ప్రముఖ పాత్ర పోషించాడు అక్కినేని. పరభాషా చిత్ర పరిశ్రమ నుండి తెలుగు చిత్ర పరిశ్రమని వేరు చేసి, మన పరిశ్రమ ఔన్నత్యాన్ని దేశ విదేశాలకు చాటిన మహా నటుడు, నిర్మాత. అన్నపూర్ణ స్టూడియోస్ అధినేత. తన వారసులను పరిశ్రమకు అందించాడు అక్కినేని. స్టేజి నాటకాలలో స్త్రీ పాత్రలతో నటనకు మెరుగులు దిద్దుకునే క్రమంలో నాగేశ్వర్ రావు... ప్రముఖ చిత్ర నిర్మాత ఘంటసాల బల రామయ్యకు విజయ వాడ రైల్వే స్టేషన్ లో తారస పడి, ధర్మపత్ని సినిమాతో తెలుగు చిత్రసీమలో అరంగేట్రం చేశారు. 90యేళ్ల జీవితంలో 75 సంవత్సరాలు విభిన్న పాత్రల ద్వారా తెలుగు చిత్రరంగ క్రమానుగత ప్రగతిలో విడదీయ లేని బంధం, అనుబంధం అక్కినేనిది. 1928 సెప్టెంబర్ 20న కృష్ణా జిల్లా గుడివాడ తాలూకా నందివాడ మండలం రామాపురంలో వెంకట రత్నం పున్నమ్మ దంపతులకు జన్మించిన అక్కినేని, బాల్యం నుంచే నాటకాల మీద అనురక్తి పెంచు కున్నారు. 1941 లో పి.పుల్లయ్య దర్శకత్వం వహించిన ధర్మపత్ని బాల నటునిగా తొలిసారి మేకప్ వేసుకున్నారు. 1944లో ఘంటసాల బలరామయ్య నిర్మాత, దర్శకునిగా తెరకు ఎక్కించిన సీతారామ జననంలో, పూర్తి స్థాయి కథా నాయకుడి పాత్ర పోషించారు. 1949లో అన్నపూర్ణను వివాహ మాడిన అక్కినేని.. తెలుగు తమిళ, హిందీ భాషల్లో 256 సినిమాలు చేసిన అనుభవజ్ఞుడు. చివరిగా 1991 లో ఆయన నట జీవితం స్వర్ణోత్సవం సందర్భాన విడుదలైన సీతారామయ్య గారి మనమరాలు, కొత్త, యువ నటుల చిత్రాలతో పోటీపడి బాక్సాఫీసు హిట్ గా నిలిచింది. తన పుత్రుడు అక్కినేని నాగార్జున, మనవడు నాగ చైతన్యతో చివరి సినిమాలో ఆయన కలిసి నటించారు. ఆయన మనం చిత్రంలో సహజ నటనా ప్రతిభను రుచి చూపించారు. 75ఏళ్ళ సినీ ప్రస్తానంలో శరత్ చంద్ర నవల ఆధారిత దేవదాసు (1953)లో భగ్న ప్రేమికుని పాత్రకు జీవం పోశారు. ఈ పాత్రకు ఆ తర్వాత మరెంతో మంది మరిన్ని భాషలలో నటించినా, హిందీ సినిమా నటుడు దిలీప్ కుమార్... అక్కినేని నటించినదే ఒకేఒక దేవదాసు అని ప్రశంసించాడు. 1966లో నవ రాత్రి చిత్రంలో 9 పాత్రలు పోషించి ఔరా! అనిపించారు. 1975 లో భార్య అన్నపూర్ణ పేరు మీద అన్నపూర్ణ స్టూడియోస్ స్థాపించిన అక్కినేని అన్నపూర్ణ బ్యానర్ లో మొదటి సినిమా కళ్యాణి. అన్నపూర్ణ బ్యానర్ లో వచ్చిన మొదటి బ్లాక్ బస్టర్ మూవీ ప్రేమాభిషేకం. 1981 లో వచ్చిన ఈ సినిమా ఓ సంచలనం సృష్టించింది. లైలా మజ్ను, అనార్కలి, బాటసారి, ప్రేమ్ నగర్, ప్రేమాభిషేకం, మేఘ సందేశం లాంటి సినిమాల్లో విషాద పాత్రల్లో, మిస్సమ్మ, చక్రపాణి, ప్రేమించి చూడు వంటి చిత్రాల్లో హాస్యరస ప్రధాన పాత్రలు, మాయా బజార్ లో అభిమన్యునిగా, చెంచు లక్ష్మిలో విష్ణువుగా, భూకైలాస్ లో నారదునిగా, శ్రీకృష్ణార్జున యుద్ధంలో పాండవ మధ్యమునిగా పౌరాణిక పాత్రల్లో మెప్పించారు. అక్కినేని నటించిన తొలి స్వర్ణోత్సవ చిత్రం 1971 లో వచ్చిన దసరా బుల్లోడు. తెలుగులో తొలి ద్విపాత్రాభినయం చేసిన నటుడు అక్కినేని నాగేశ్వరరావు. దాసరి దర్శకత్వం వహించిన ప్రేమాభిషేకం హైదరాబాద్ లో 533రోజులు, నిరంత రాయంగా 365 రోజులు ప్రదర్శితమైన ఒకే ఒక్క తెలుగు సినిమా రికార్డు సొంతం చేసుకుంది. జయ దేవ, కాళిదాసు, జక్కన, విప్ర నారాయణ పాత్రలు అక్కినేని నటనకు కలికి తురాయిలు. మట్టి మనుషులు, ఒకే ఒక్కడు బుల్లితెర సీరియల్స్ లో నటించి, సమకాలీన నటులకు మార్గ దర్శకులు అయినారు. తెలుగు సినిమాలలో ఎందరో హీరోలైన అగ్ర నటులు విలన్ పాత్ర లలో కూడా నటించారు. కానీ అక్కినేని ఒక్కరే ఏ నాడూ విలన్ పాత్రలో కనిపించ లేదు. 'నా పర్సనాలిటీ(రూపం), కంఠం దుష్టపాత్రలకి సరిపోవు. ప్రేక్షకులు నన్ను విలన్‌గా అంగీకరించరనిపించింది. అందుకే ఎప్పుడూ విలన్ పాత్ర పోషించలేదు' అని నాగేశ్వరరావు స్వయంగా చెప్పేవారు. 1968లో భారత ప్రభుత్వ పద్మశ్రీ, 1988లో రఘుపతి వెంకయ్య అవార్డు, 1989లో రాజ్ కపూర్ స్మారక అవార్డు, 1991 లో దాదా సాహెబ్ ఫాల్కే అవార్డు, కేంద్ర ప్రభుత్వం ద్వారా పద్మభూషణ్, 94లో లైఫ్టైమ్ అచీవ్మెంట్, 95 లో అన్నా అవార్డు, ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వ ఎన్టీఆర్ జాతీయ పురస్కారం, డాక్టర్ ఆఫ్ లెటర్స్, మూడు ఫిల్మ్ ఫేర్, నట సామ్రాట్, కళా ప్రపూర్ణ లాంటి లెక్కలేనన్ని అవార్డులు సొంతం చేసుకున్న మహా నటుడు అక్కినేని. గుడి వాడ కళాశాలకు అక్కినేని ఇచ్చిన బూరి విరాళం తోనే ఏఎన్ఆర్ కళాశాల నామాంకిత అయింది.


నటసామ్రాట్ బిరుదాంకితుడుగా నటనా ప్రస్థానంలో ఎన్నో పాత్రల్లో నటించి మరెన్నో మరపు రాని చిత్రాల్లో తనకు మాత్రమే సాధ్యమయ్యే నటనతో అభిమానులను ఆకట్టు కున్నాడు. తన 91 వ ఏట 2014 జనవరి 22న తెలుగు జాతి గర్వించ దగిన మహా నటుడు పరమ పదించే వరకు వెండి తెరతో విడదీయ రాని వ్యక్తిగా కొనసాగారు. నట సామ్రాట్ అక్కినేనికి ఇద్దరు కొడుకులు, ముగ్గురు కుమార్తెలు – అక్కినేని వెంకట్, నాగార్జున, సత్యవతి, నాగ సుశీల, సరోజా. భార్య పేరుతో అన్నపూర్ణ స్టూడియోస్ నిర్మించాడు. అన్నపూర్ణ స్టూడియోస్ బ్యానర్ ద్వారా, కుమారుడు అక్కినేని నాగార్జున, మనవళ్లు సుమంత్, అఖిల్ సహా పలువురు నటీనటుల్నీ, దర్శకుల్నీ పరిచయం చేశాడు.

**- రామ కిష్టయ్య సంగన భట్ల**
**9440595494**

# ధీరోధాత్తుడు రామానందతీర్థ

**స్వామి రామానంద తీర్థ (అక్టోబర్ 3, 1903 - జనవరి 22, 1972) స్వాతంత్ర్య సమర యోధుడు, హైదరాబాద్ సంస్థాన విమోచనానికి పాటు పడిన మహా నాయకుడు, భారత పార్లమెంట్ సభ్యుడు, సన్యాసి, కార్మిక నాయకుడు, విద్యావేత్త. ఆయన అసలు పేరు వెంకటరావు ఖేడ్గీకర్. తండ్రి భాపూరావు, తల్లి యసుబాయి.1903 అక్టోబరు 3వ తేదీన అప్పటి హైదరాబాదు సంస్థానంలోని గుల్బర్గా జిల్లా, ఝువర్గీ తాలూకా సింద్గీ గ్రామంలో ఆయన జన్మించారు. ఆయన తండ్రి సన్యాసం స్వీకరించటంతో బంధువుల ఔదార్యంతో తన విద్యాభ్యాసాన్ని సాగించ వలసి వచ్చింది. లోకమాన్య బాల గంగాధర తిలక్‌ను ఈయన ఆదర్శంగా తీసుకున్నారు. ఉన్నత పాఠశాల విద్యార్థిగా ఉండగానే 1920 జూలై 31 వ తేదీ రాత్రి లోకమాన్య బాలగంగాధర తిలక్ కాలధర్మం చెందారన్న వార్త విని బ్రహ్మచారిగా తన జీవితాన్నంతా మాతృభూమి సేవకే అంకితం చేయగలను అని ప్రతిజ్ఞ చేసి, ఆ ప్రకారమే ఉండి పోయిన ధీరోధాత్తుడు ఆయన.**





గాంధీజీ ప్రారంభించిన సహాయ నిరాకరణ ఉద్యమంలో పాల్గొని బడికి గాంధీ టోపి వేసుకుని వెళ్ళి తన నిరసన తెలిపి కొంత కాలం చదువుకు సెలవిచ్చారు. తరవాత పూనాలోని తిలక్ విద్యాపీఠ్‌లో మూడేళ్ళు అధ్యయనం చేసి, ప్రజాస్వామ్యం, దాని క్రమాభివృద్ధి అనే అంశంపై సిద్ధాంత వ్యాసం రాసి పూనా విశ్వవిద్యాలయానికి సమర్పించి ఎం.ఏ పట్టా పొందారు. కొంత కాలం ప్రసిద్ధ కార్మిక నాయకుడు ఎన్ ఎం జోషి కార్మికోద్యమంలో పాల్గొన్నారు. 1926 లో ఢిల్లీలో ఉండగా పాక్షిక పక్షవాతానికి గురై కొంత కాలానికి కోలుకున్నాడు. తన ఆరోగ్య పరిమితి దృష్ట్యా జోషి అనుమతితో కార్మికోద్యమానికి స్వస్తి చెప్పి ఒస్మనాబాద్ స్కూల్ లో ప్రధానోపాధ్యాయుడిగా చేరారు. ఈ దరిమిలా హైదరాబాదు రాష్ట్రంలో హిందువులపై జరుపుతున్న దుశ్చర్యలు, ఆంక్షల గురించి తెలుసుకున్నారు. అప్పటి ప్రభుత్వం, హిందూ ఉన్నత పాఠశాల స్థాపనకు నిరాకరించింది. ఐతే ఓ లొసుగును ఉపయోగించుకుని ప్రాథమిక పాఠశాలను విస్తరించి ఉన్నత పాఠశాల నెలకొల్పాడు. ఆ స్కూల్ ప్రప్రథమ ప్రధానోపాధ్యాయుడిగా రామానంద తీర్థను నియమించడం జరిగింది. హిప్పర్గి పాఠశాల ప్రధానోపాధ్యాయుడై, ఆరు సంవత్సరాల పాటు ఆ విద్యా సంస్థను గురుకుల పద్ధతిపై చక్కగా ఆయన నిర్వహించారు. మరాఠ్వాడాలో ఉస్మానాబాదు జిల్లాలోని 1932లో స్వామి నారాయణ అనే గురువు ఆయనకు 'విద్వత్ సన్యాసం ' అనే పద్ధతి ప్రకారం సన్యాస దీక్ష ఇచ్చి, 'స్వామీ రామానంద తీర్థ' అని నామకరణం చేశారు. 1938లో రాజకీయ రంగంలోకి ప్రవేశించి ఆయన మహారాష్ట్ర పరిషత్తుకు కార్యదర్శిగా పనిచేసి, ఆ సంవత్సరమే తన నివాసాన్ని మోమినాబాదు నుంచి హైదరాబాదుకు ఆయన మార్చారు. నిజాం సంస్థానంలో ఆనాడు ఎవరూ పాలనా సంస్కరణల్ని కోరినా నవాబులు దానిని మతపరమైన అంశంగా చిత్రీకరించే వారు. దాంతో మత ప్రమేయం లేని ఒక రాజకీయ సంస్థ ఆవిర్భావం ఆవశ్యకమైంది. ఆ అవసరాన్ని తీరుస్తూ వెలిసిందే 'హైదరా బాద్ స్టేట్ కాంగ్రెస్. హైదరాబాద్ స్టేట్ కాంగ్రెస్ అవసరాన్ని తొలిసారి గుర్తించింది స్వామి రామానంద తీర్థ. ఆయనే సంస్థ స్థాపనకు ప్రధాన కారకుడు.

1938, సెప్టెంబర్ 8న ఒక మహాజన సభ సమావేశాన్ని జరిపి అందులో హైదరాబాద్ స్టేట్ కాంగ్రెస్ కార్యవర్గాన్ని ఎన్నుకోవాలని నిర్ణయించారు. కానీ, ఈ సమావేశ ముందు రోజు 1938, సెప్టెంబర్ 8న అప్పటి హైదరాబాద్, ప్రధాని సర్ అక్బర్ హైదర్ ఈ సంస్థను నిషేధిస్తూ ఉత్తర్వులు జారీ సందర్భన చేశారు. అలా హైదరాబాద్ సంస్థానంలోనే కాదు... బహుశా దేశంలోనే ఆవిర్భావానికి ముందే నిషేధానికి గురైన సంస్థగా హైదరాబాద్ స్టేట్ కాంగ్రెస్ నిలిచింది. బూర్గుల రామకృష్ణా రావు హైదరాబాద్ స్టేట్ స్టేట్ కాం కాంగ్రెస్ మత సంస్థ కాదని ప్రభుత్వానికి తెలియజేస్తూ చర్చలు నిర్వహించారు. ఈ నేపథ్యంలో అహింసాయుత సత్యాగ్రహం ద్వారా మాత్రమే నిషేధాజ్ఞల్ని తొలిగింప చేసు కోవాలని కాంగ్రెస్ ప్రతినిధులు భావించారు. 1938 అక్టోబర్ లో సత్యాగ్రహం ప్రారంభమైంది. ఆ సంవత్సరం అక్టోబర్ 24న రావి నారాయణరెడ్డి, రామకృష్ణ దూత్, జనార్ధనరావు దేశాయ్, గోవిందరావు నానక్ కలిసి స్వామి రామానంద తీర్థ నేతృత్వంలో సత్యాగ్రహం చేశారు. వీరిలో సత్యాగ్రహం ఉద్యమ మొదటి డిక్టేటర్ (సర్వాధికారి) రామానంద తీర్థ కావడం గమనార్హం. ఈ క్రమంలో స్వామి రామానంద తీర్థను హైదరా బాదులో 1938 అక్టోబరు 27వ తేదీన ప్రభుత్వం బంధించి, 18 నెలలు కఠిన శిక్షకు గురి చేసింది. నిషేధం తొలగించని కారణంగా, తాను వ్యక్తిగత సత్యాగ్రహం చేస్తానని స్వామీజీ అప్పటి హైదరాబాద్ నిజాం ప్రభుత్వానికి తెలియ చేయగా, 1940 సెప్టెంబర్ 11 వ తేదీన ఆయనను బంధించి, ప్రజారక్షణ నిబంధనల క్రింద నిజామాబాద్ కారాగారంలో నిర్బంధంలో ఉంచారు. 1942-1950 సంవత్సరాల మధ్య హైదరాబాదు స్టేట్ కాంగ్రెస్ అధ్యక్షులుగా ఉన్నారు. దేశీయ సంస్థానాల మహాసభ కార్య నిర్వాహక వర్గ సభ్యులుగా ఉన్నారు. 1942 ఆగస్ట్‌లో క్విట్ ఇండియా ఉద్యమ తీర్మానం ఆమోదింప బడిన బొంబాయి కాంగ్రెస్ సభలో పాల్గొని షోలాపూర్ నుంచి తిరిగి రాగానే ఆయనను నిజాం ప్రభుత్వం బంధించి1943 డిసెంబరులో విడుదల చేసింది. హైదరాబాదు సంస్థానం భారత యూనియన్‌లో విలీనం కావాలని ఉద్యమాన్ని ప్రారంభించి నందుకు ఆయనను 1948 జనవరిలో బంధించి, అనేక జైళ్ళల్లో ఉంచారు. నిజాం సైన్యం భారత ప్రభుత్వ సైన్యానికి లొంగిపోయిన 1948 సెప్టెంబర్ 17వ తేదీన రామానంద తీర్థ స్వామి నిర్బంధం నుండి విడుదల అయినారు. రామానంద తీర్థ నాందేడ్‌లోని పీపుల్స్ కాలేజి వ్యవస్థాపకుడు. హైదరాబాదు ఖాదీ సమితి వ్యవస్థాపక అధ్యక్షులు. హైదరాబాదు హిందీ ప్రచార సంఘానికి అధ్యక్షులు, 1952లో హైదరాబాదు కాంగ్రెస్ కమిటీకి అధ్యక్షులుగాను పని చేశారు. 1952 నుండి 1962 వరకు లోకసభ సభ్యులుగా ఉన్నాడు. 1953లో హైదరాబాదు నగరంలో ప్రప్రథమంగా జరిగిన అఖిల భారత కాంగ్రెస్ మహా సభకు స్వామీజీ ఆహ్వాన సంఘ అధ్యక్షులుగా వ్యవహరించారు. హైదరాబాదు సంస్థానాన్ని భాషా ప్రాతిపదికపై విభజించాలని 1953లోనే గట్టిగా కోరిన స్వామీజీ ఎనిమిది తెలంగాణ జిల్లాలను మద్రాసు రాష్ట్రం నుండి విడిపడ్డ ఆంధ్ర ప్రాంతంలో కలిపేసి తెలుగు ప్రజల చిరకాల వాంఛయైన విశాలాంధ్రను ఏర్పాటు చేయాలని ఒక ప్రకటన చేశారు. అంధ్ర ప్రదేశ్ ఏర్పడిన తర్వాత ఆయన అంధ్రప్రదేశ్ పౌరుడుగానే హైదరాబాదులో నివాసం ఏర్పరుచు కొన్నారు. 1957 నుండి ఆయన ఉస్మానియా సెనేట్‌లో శాశ్వత సభ్యులుగా కొంతకాలం ఉన్నారు. వినోభాజీ ప్రారంభించిన భూదాన్ ఉద్యమాలకు ఆయన చేయూత నిచ్చారు. స్వామీజి 1972 జనవరి 22 వ తేదీన హైదరా బాదులో నిర్యాణం చెందారు. రామానంద తీర్థ స్మారక తపాళా బిళ్ళను విడుదల చేశారు.

**రామ కిష్టయ్య సంగన భట్ల...**
**9440595494**

# వ్యావహారిక బాషకు పితామహుడు గిడుగు రామమూర్తి

తెలుగు వ్యావహారిక బాషకు పితామహుడిగా, అభినవ వాగను శాసనునిగా పేరెన్నిక గన్న సాహితీవేత్త గిడుగు రామమూర్తి పంతులు రామమూర్తి (1863-1940). ఆధునిక విజ్ఞాన వ్యాప్తికి, వచన రచనకు కావ్యభాష పనికి రాదనీ, సామాన్య జనానికి అర్థమయ్యే సమకాలీన "శిష్టవ్యావహారికం"లో ఉండాలనీ ఆనాటి సాంప్రదాయిక పండితులతో హోరాహోరీగా యుద్ధంచేసి ఆధునిక ప్రమాణ భాషను ప్రతిష్టించటానికి మార్గదర్శకుడైన వారు గిడుగు రామమూర్తి. గిడుగు వారి వ్యవహారిక భాషోద్యమం వల్ల ఆధునిక సాహిత్యం కొత్త సొగసులు సంతరించుకుంది. రచనా వైవిధ్యం, వైశిష్ట్యంతో పుష్టి చేకూరింది. విశ్వ విద్యాలయాలలో వాడుకభాష రాజ్య మేలుతోంది. పత్రికలు ఇబ్బడి ముబ్బడిగా పెరిగాయి. అక్షరాస్యత పెరిగింది. తెలుగు అధికార భాషగా, పరిపాలనా భాషగా కీర్తికెక్కింది. దీనికంతటికీ గిడుగు పిడుగే మూలకారకులు.

గ్రాంధికభాషలో ఉన్న తెలుగు వచనాన్ని ప్రజల వాడుక భాషలోకి తీసుకు వచ్చి, నిత్య వ్యవహారం లోని భాషలో ఉన్న అందాన్నీ, వీలునూ తెలియ జెప్పిన మహనీయుడు. ఆంధ్రదేశంలో వ్యావహారిక భాషోద్యమానికి మూల పురుషుడు. బహుభాషా శాస్త్రవేత్త, చరిత్రకారుడు, సంఘసంస్కర్త, హేతువాది. శిష్టజన వ్యవహారిక భాషను గ్రంథరచనకు స్వీకరింప జేయడానికి చిత్తశుద్ధితో కృషిచేసిన అచ్చ తెలుగు చిచ్చర పిడుగు గిడుగు. గిడుగు ఉద్యమంవల్ల ఏ కొద్దిమందికో పరిమితమైన చదువు వ్యావహారిక భాషలో సాగి, అందరికీ అందుబాటు లోకి వచ్చింది. పండితులకే పరిమితమైన సాహిత్య సృష్టి, సృజనాత్మక శక్తి ఉన్న ప్రతి ఒక్కరికీ వీలైంది. తెలుగు భాష గురించి ఆధునిక పద్ధతిలో ఆలోచించిన తొలి భాషా విజ్ఞాని ఆయన. ఈ వాడుక భాషా వాదాన్ని చేపట్టినందుకు గిడుగువారు పండితులతో యుద్ధం చేయవలసి వచ్చింది. దీన్ని గ్రామ్య వాదమనీ, గిడుగు వారు గ్రామ్యాచార్యులనీ గ్రాంధికవాదులు హేళన చేస్తూ పద్యాలూ, వ్యాసాలు రాశారు. జయంతి రామయ్య పంతులు, కాశీభట్ట బ్రహ్మయ్య శాస్త్రి, వేదం వెంకటరామ శాస్త్రి, శ్రీపాద కృష్ణమూర్తి శాస్త్రి మొదలైన వారితో ఢీకొనవలసి వచ్చింది. ఆంధ్రసాహిత్య పరిషత్తు గ్రాంధిక భాషావాదానికి అండగ నిలిచింది. గిడుగువారు 'తెలుగు' పత్రిక ద్వారా గ్రాంధిక వాదాన్ని ఖండిస్తూ వ్యావహారిక వాదాన్ని బల పరిచారు. పండితులే తప్పులు లేకుండా రాయలేని గ్రాంధికం బలవంతాన రుద్దడం ఎందుకంటూ "ఆంధ్ర పండిత బిషక్కుల భాషా భేషజం" అనే పుస్తకం ప్రచురించారు. తెలుగు సాహిత్యంపై పండితుల గుత్తాధి కారాన్ని పోగొట్టారు. ప్రజలలో ఒక్కరు కూడా నిరక్షరాస్యులు కాకూడదని, అందుకు వాడుక భాష సాధనం కానీ... గ్రాంధికమని తమకే రాని, తమకే తెలియని, భాషను పిల్లలు ఉపయోగించాలనీ అందులోనే పుస్తకాలు రాయాలనీ, దానిలోనే పాఠ్య పుస్తకాలుండాలని శాసించడం అవివేకమని ఉద్యమించారు. చెళ్లపిళ్ల వెంకటశాస్త్రి, తాతా సుబ్బరాయుడు శాస్త్రి వంటి ఉద్దండ పండితులే ఆయన వాదంలోని సబబు గుర్తించారు. బల పరచారు. కుండలాల, శాలువాల పండితుల సాహిత్యాధికారం, అసంబద్ధమైన వ్యాకరణ, ఛందశ్శాస్త్ర దండనాధికారం చెల్లదన్నారు.

సాహిత్య ఫ్యూడల్ సంప్రదాయాన్ని ధిక్కరించి, నిరాకరించి, నిర్మూలించి ప్రజాస్వామ్య పద్ధతిని తెలుగు సాహిత్యంలో ప్రతిష్ఠించాడు.

తప్పు ఒప్పులు నిర్ణయించే అధికారం ఎవరికీ లేదన్నారు.

భాషకైనా, మనిషికైనా మార్పు కూర్పు చేర్పు సహజమని బోధించారు, నచ్చచెప్పారు.

## అచ్చ తెలుగు చిచ్చర పిడుగు గిడుగు

**వ్యావహారిక భాషోద్యమం**



**నేడు గిడుగు రామ్మూర్తి వర్ధంతి**

తెలుగు భాషలో వచ్చిన చారిత్రాత్మకమైన మార్పుకు ప్రధాన కారణం గిడుగు రామమూర్తి సారథ్యంలో నడిచిన వ్యావహారిక భాష ఉద్యమం లేదా వ్యావహారిక భాషోద్యమం. ఇది 20వ శతాబ్దపు పూర్వార్ధంలో ప్రాచీనమైన గ్రాంథిక భాషకు... వ్యావహారిక లేదా వాడుక భాషకు మధ్య జరిగిన భాషా ఉద్యమం. పూర్వం తెలుగులో పాఠ్యాంశాలు అన్నీ గ్రాంధిక బాషలోనే ఉండేవి. 1907లో ఉత్తర కోస్తా జిల్లాలకు పాఠశాలాల ఇన్స్పెక్టర్‌గా వచ్చిన జె.ఎ.యేట్స్ అనే బ్రిటీష్ అధికారి ప్రజలు వ్యవహరించే భాష, పుస్తకాల భాష మధ్య ఉన్న తేడాలు చూసి ఆవేదన చెందారు. ఆయన అదే విషయాన్ని గిడుగుతో చర్చించారు. ఆ విధంగా గిడుగు జీవిత ఉత్తరార్ధంలో ఈ విషయాన్ని గురించి గాఢంగా ఆలోచించి తెలుగు విద్యా విధానంలో అన్యాయం జరుగుతున్నదని గుర్తించారు. గురజాడ, గిడుగులు, శ్రీనివాస అయ్యంగారు, యేట్సు ౦ ఈ నలుగురి ఆలోచనల వల్ల వ్యావహారిక భాషోద్యమం ఆరంభమైంది. 1919-20ల మధ్య వ్యావహారిక భాషోద్యమ ప్రచారం కొరకు 'తెలుగు' అనే మాసపత్రిక నడిపారు. వ్యవహారిక భాషను ప్రతిఘటించిన ఆంధ్ర సాహిత్య పరిషత్తు సభలో (1925, తణుకులో) నాలుగు గంటలపాటు ప్రసంగించి గ్రంథాల్లోని ప్రయోగాల్ని ఎత్తి చూపి తన వాదానికి అనుకూలంగా సమితిని తీర్మానింప జేసారు "గిడుగు". సాహితీ సమితి, నవ్య సాహిత్య పరిషత్తు మొదలైన సంస్థలు కూడా గిడుగు వాదాన్ని బలపరచాయి. స్కూలు కాలేజీ పుస్తకాల్లో గ్రాంథిక భాషే పాతుకు పోయిందిబీ కొన్నిటిలో వీరేశలింగం ప్రతిపాదించిన సరళ గ్రాంథికం కూడా వచ్చింది. గిడుగు రామమూర్తి ఊరూరా ఉపన్యాసాలిస్తూ గ్రాంథికంలో ఏ రచయితా నిర్దిష్టంగా రాయలేడని నిరూపించారు. 1919లో గిడుగు "తెలుగు" అనే మాస పత్రికను స్థాపించి తన శాస్త్రీయ వ్యాసాలతో, ఉపన్యాస పాఠాలతో అవిశ్రాంతంగా పోరాటం సాగించారు. కాని ఆ పత్రిక ఒక ఏడాది మాత్రమే నడిచింది. చెళ్ళపిళ్ళ వెంకటశాస్త్రి, తల్లావజుల శివశంకరశాస్త్రి, కందుకూరి వీరేశలింగం, పంచాగ్నుల ఆదినారాయణ శాస్త్రి, వజల చిన సీతారామశాస్త్రి మొదలైన కవులు, పండితులు వ్యావహారిక భాషావాదం వైపు మొగ్గు చూపారు. 1919 ఫిబ్రవరి 28న రాజమహేంద్ర వరంలో కందుకూరి వీరేశలింగం అధ్యక్షులుగా, గిడుగు కార్యదర్శిగా "వర్తమానాంధ్ర భాషా ప్రవర్తక సమాజం" స్థాపించారు.

1924లో కాకినాడలోని ఆంధ్ర సాహిత్య పరిషత్తు అధికారికంగా వ్యావహారిక భాషా నిషేధాన్ని ఎత్తివేసింది. 1933లో గిడుగు రామమూర్తి సప్తతి మహోత్సవం ఆయన అభిమానులు, శిష్యులు రాజమహేంద్ర వరంలో బ్రహ్మాండంగా జరిపారు. తెలికచెర్ల వెంకటరత్నం సంపాదకుడుగా ప్రపంచం నలుమూలల నుంచి వచ్చిన 46 పరిశోధక వ్యాసాలతో వ్యాస సంగ్రహం అనే ఉద్గ్రంథాన్ని ఆయనకు సమర్పించారు. 1936 లో నవ్యసాహిత్య పరిషత్తు అనే సంస్థను ఆధునికులు స్థాపించి సృజనాత్మక రచనల్లో శిష్ట వ్యావహారికాన్ని ప్రోత్సహించే "ప్రతిభ" అనే సాహిత్యపత్రికను ప్రచురించారు. 1937లో తాపీ ధర్మారావు సంపాదకులుగా "జనవాణి" అనే పత్రిక కేవలం ఆధునిక ప్రమాణ భాషలోనే వార్తలు, సంపాదకీయాలు రాయటం మొదలు పెట్టింది.

వాడుక భాష గ్రామ్యభాష కాదు. సజీవ భాష. తెలుగు భాష మారుతోంది. కాబట్టి కొత్త వ్యాకరణాలు, సవరణలు వెలువడ్డాయి. నన్నయ భాషకి, తిక్కన భాషకి, ప్రబంధ బాషకి, దక్షిణాంధ్ర యుగం నాటి భాషకి చాలా భేదాలున్నాయి.

వ్యావహారిక భాషావాదం ప్రాచీన సాహిత్యానికి వ్యతిరేకంగా ఏర్పడలేదు. ప్రాచీన కావ్యాలను, వ్యాకరణాలను గౌరవిస్తూనే వాడుక భాషకి ప్రాచుర్యం కల్పించాలి.

వాడుక భాషలో కూడా ఉత్తమ సాహిత్యాన్ని సృష్టించవచ్చును. ఉదాహరణ: గురజాడ అప్పారావు గారి కన్యాశుల్కం. గ్రాంథిక భాష పండితులకే అర్థం కాదు. గొప్ప పండితులు కూడా తప్పులు లేకుండా రాయలేరు. మారుతున్న కాలానికి అనుగుణంగా శాస్త్ర, సాంకేతిక రంగాలలో విజ్ఞానం పెంపొందించు కోవాలంటే పాఠ్య గ్రంథాలు వాడుక భాషలోనే ఉండాలి. వాడుక భాష ప్రజల భాష. గ్రాంథిక భాష పండితుల భాష. ఆ రోజుల్లోనే అతనికి దగ్గర అడవుల్లో ఉండే సవరల భాష నేర్చుకొని వాళ్ళకు చదువు చెప్పాలనే కోరిక కలిగి, తెలుగు, సవర భాషలు రెండూ వచ్చిన ఒక సవర వ్యవహర్తను ఇంట్లోనే పెట్టుకొని చాలా ఏళ్ళు సవర భాష నేర్చుకున్నారు. సవర భాషలో పుస్తకాలు రాసి సొంత డబ్బుతో స్కూళ్ళు పెట్టి అధ్యాపకుల జీతాలు చెల్లించి సవరలకు వాళ్ళ భాషలోనే చదువు చెప్పే ఏర్పాట్లు చేశారు. మద్రాసు ప్రభుత్వం ఈ కృషికి మెచ్చి 1913లో "రావ్ బహదూర్" బిరుదు ఇచ్చారు. భాషాశాస్త్రంలో అప్పుడప్పుడే వస్తున్న పుస్తకాలు చదివి వ్యాకరణ నిర్మాణ విధానం నేర్చుకొన్నారు. ముప్ఫై అయిదేళ్ళ కృషితో 1931లో ఇంగ్లీషులో సవర భాషా వ్యాకరణాన్ని, 1936లో సవర-ఇంగ్లీషు కోశాన్ని నిర్మించారు.

మద్రాసు ప్రభుత్వం గిడుగు ఆంగ్లంలో తయారుచేసిన సవర భాషా వ్యాకరణాన్ని 1931లోను, సవర-ఇంగ్లీషు కోశాన్ని 1938లోను అచ్చువేశారు. 1934లో ప్రభుత్వం అతనికి 'కైజర్-ఇ-హింద్ ' అనే స్వర్ణ పతకాన్నిచ్చి గౌరవించింది. మనదేశంలో మొట్టమొదట ఆస్ట్రో-ఏషియాటిక్ భాషా కుటుంబంలో ఒక శాఖ అయిన ముండా భాషల ఉపకుటుంబ భాషను శాస్త్రీయంగా పరిశీలించిన వారు గిడుగు రామమూర్తి. ఆర్యభాషా వ్యవహర్తలు మన దేశానికి రాకముందు (క్రీ.పూ. 15వ శతాబ్ది) నుంచి వీళ్ళు మనదేశంలో స్థిరపడ్డారు. వీరిని "శబరు"లనే ఆదిమ జాతిగా ఐతరేయ బ్రాహ్మణం (క్రీ.పూ. 7వ శతాబ్ది) లో పేర్కొన్నారు. హైస్కూల్లో చరిత్రపాఠం చెప్పేరోజుల్లోనే దేవాలయాల్లో ఉన్న శాసనాల లిపిని స్వతంత్రంగా నేర్చుకుని చదివారు. విషయ పరిశోధన చేసి వాటి ఆధారంగా ఎన్నో చారిత్రకాంశాలు, ముఖ్యంగా గాంగ వంశీయులను గురించి రామమూర్తి ఇంగ్లీషులో ప్రామాణిక వ్యాసాలు రాసి ప్రచురించారు. 1911లో గిడుగు 30 ఏళ్ళ సర్వీసుతో అధ్యాపక పదవి నుంచి స్వచ్ఛందంగా రిటైరయ్యాక, ఆధునికాంధ్ర భాషాసంస్కరణ వైపు దృష్టి మరల్చారు. 1940 జనవరి 15వ తేదీన ప్రజామిత్ర కార్యాలయంలో పత్రికా సంపాదకులను సంబోధిస్తూ చేసిన తన తుది విన్నపంలో వ్యావహారిక భాషా వ్యాప్తికి చాలా సంతృప్తి పొందారు. కాని, ప్రభుత్వ విద్యాశాఖ, విశ్వ విద్యాలయాలు గ్రాంథికాన్ని వదిలి పెట్టక పోవటానికి బాధపడ్డారు. గిడుగు జన్మదినమైన ఆగస్టు 29 ను 'తెలుగు భాషా దినోత్సవము'గా ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వము పరిగణిస్తున్నది. తెలుగు వ్యావహారిక బాషకు పితామహుడిగా పరిగణించ బడే, తెలుగు బాషకు ఎనలేని సేవ చేసిన గిడుగు 1940, జనవరి 22న కన్ను మూశారు.

**రామకిష్టయ్య సంగనభట్ల...**
**9440595494**

## సమ్మక్క సారక్క వీర వనితలు

పచ్చని అడవిలో కొలువైన సమ్మక్క సారక్క
కుంకుమ బరిణే లో గద్దెకు పయనం
కోయ పూజారులతో కొలువైన చిలకలగుట్ట
తల్లికి తడి బట్టలతో తానాలతో పూనకాలు!!!

ధరణిలో సమ్మక్క సారక్కలు
కంక వనంలో సమ్మక్క సారక్క
మమ్ముకాపాడే సమ్మక్క సారక్క
కోయ ప్రాంతమందు సమ్మక్క సారక్క!!!

వీరులు శూరులు సమ్మక్క సారక్క
త్యాగాల సిరులు సమ్మక్క సారక్క
కుంకుమ భరణిలో సమ్మక్క సారక్క పూజలు
సమ్మక్క సారక్క దీవెనలతో కొంగుబంగారం!!!

నిలువెత్తు బంగారు బెల్లంతో
మొక్కులుజి
అంబరమంటే సంబురం మన మేడారం
కోరిన కోరికలు తీర్చే సమ్మక్క సారక్కలు
భారతదేశం లో జరిగే అతి పెద్ద జాతరమేడారం!!!

మూడు రోజులపాటు ముచ్చటగా జరిగే మేడారం
జాతర
బంగారం పెట్టి బాగుండాలని కోరే భక్తులు
నలుమూలల నుండి తరలివచ్చే భక్తులు
మహిమలున్న దేవతా మూర్తి సమ్మక్క!!!
భక్తులు తల్లికి నిలువెత్తు బంగారు పెట్టి కొలిచెదరు
జయశంకర్ జిల్లాలో జనసాంద్ర మయే మేడారం!!!



**దేవులపల్లి రమేశ్**
**గ్రామం మండలం, నంగునూర్**
**సిద్దిపేట జిల్లా, తెలంగాణ**
**చరవాణి :- 9963701294**

# వైభవంగా చిత్తారమ్మ దేవి జాతర వేడుకలు

- వేలాదిగా తరలివచ్చిన భక్తులు
- మేకలు, కోళ్లను బలిచ్చి మొక్కుల చెల్లింపు
- బ్రహ్మోత్సవాలలో భాగంగా అమ్మవారిని దర్శించుకున్న కొలను హనుమంతరెడ్డి, కూనా శ్రీశైలం గౌడ్
- ముఖ్య అతిథులను ఆలయ మర్యాదలతో సత్కరించిన ఆలయ కమిటీ సభ్యులు





**కుత్బుల్లాపూర్, జనవరి 21 (నినాదం న్యూస్)**
కుత్బుల్లాపూర్ నియోజకవర్గం గాజులరామారం డివిజన్ కేంద్రంలో ఎన్నో దశాబ్దాల క్రితం కొలిచిన భక్తుల పాలిట కొంగుబంగారంగా వెలసిన శ్రీ చిత్తారమ్మ దేవి జాతర వేడుకల ప్రధాన ఘట్టం ఆదివారం అంగరంగ వైభవంగా, కన్నుల పండుగగా నిర్వహించారు. ఈ వేడుకలకు హైదరాబాద్ రంగారెడ్డి జిల్లాలతో పాటు తెలంగాణలోని అనేక జిల్లాల నుండి, సమీప రాష్ట్రాల నుండి భక్తులు వేలాదిగా తరలివచ్చారు. భక్తులు అమ్మవారిని దర్శించుకుని మేకలు, కోళ్లను బలి ఇచ్చి తమ మొక్కులను చెల్లించుకున్నారు. తన కుటుంబాన్ని అమ్మవారి చల్లని చూపులతో కాపాడాలని భక్తులు మొక్కుకున్నారు. అమ్మవారి జాతర బ్రహ్మోత్సవాల లో భాగంగా ఆదివారం ప్రధాన ఘట్టం పూజా కార్యక్రమాలను ఆలయ అర్చకులు, వేద పండితులు, ఆలయ కమిటీ ఫౌండర్ అండ్ చైర్మన్ కూన అంతయ్య గౌడ్, ప్రధాన కార్యదర్శి ఆర్ బాలరాజు, ఇతర కమిటీ సభ్యుల సమక్షంలో వేదమంత్రాలతో పూజలను ప్రారంభించారు. జాతర వేడుకల ప్రధాన ఘట్టమైన ఆదివారం నిర్వహించిన పూజా కార్యక్రమాల్లో భాగంగా ఉదయం 3 గంటలకు అమ్మవారికి అభిషేకం, 4:00కు విజయ దర్శనం కార్యక్రమం నిర్వహించారు. అనంతరం తలంబ్రాలతో (ఓడి బియ్యం) కార్యక్రమాన్ని ఆలయ అర్చకులు చేపట్టారు. ఉదయం 11 గంటలకు శ్రీ చిత్తారమ్మ దేవి అమ్మవారికి భక్తులు భక్తిశ్రద్ధలతో నెత్తిన బోనములు నెత్తిన ఎత్తుకొని ప్రధాన వీధుల గుండా వెళ్లి అమ్మవారి ఆలయం చుట్టూ ప్రదక్షణ చేసి చిత్తరమ్మ దేవికి బోనములు సమర్పించుకున్నారు. ఈ వేడుకలు సందర్భంగా కాంగ్రెస్ పార్టీ కుత్బుల్లాపూర్ నియోజకవర్గ ఇన్చార్జి కొలను హనుమంత రెడ్డి, మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్ అమ్మవారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ సభ్యులు దేవాలయ అర్చకులతో ఆలయ మర్యాదలతో సాదరంగా ఆహ్వానించి అమ్మవారికి ప్రత్యేక పూజలు అనంతరం ఘనంగా సత్కరించి వేదమంత్రాలతో ఆశీర్వచనాలు అందజేశారు. శ్రీ చిత్తరమ్మ దేవి జాతర వేడుకల్లో భాగంగా మధ్యాహ్నం మూడు గంటలకు ఊరేగింపు కార్యక్రమం నిర్వహించారు. ఈ ఊరేగింపు రహదారి పొడవునా పోతరాజుల నృత్యాలతో భక్తులను ఎంతగానో అలరించాయి. అమ్మవారి జాతర బ్రహ్మోత్సవాల్లో భాగంగా అన్ని శాఖల అధికారులు సమన్వయంతో భక్తులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా ముందస్తు చర్యలు చేపట్టారు. బోనాలు చెల్లించుకునే భక్తులకు క్రమ పద్ధతిలో వెళ్లి తమ మొక్కులు చెల్లించుకొని బోనాలు సమర్పించుకున్నారు. ఎటువంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా ఆలయ పరిసరాలు సమీపంలోని అన్ని వీధులు, రహదారులను కవర్ చేస్తూ ఏర్పాటు చేసిన సీసీ కెమెరాలు పర్యవేక్షణలో పోలీసులు నిఘాను ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ చైర్మన్ కూన అంతయ్య గౌడ్, ప్రధాన కార్యదర్శి ఆర్ బాలరాజు, ఆలయ కమిటీ సభ్యులు పి శంకర్ రెడ్డి, ఇంద్రసేనారెడ్డి, శ్రీనివాస్ గౌడ్, ఇంద్రసేన గుప్తా, జి నరసింహ, ఆర్ నరసింహ, పెంటా రెడ్డి, ఆర్ సత్తయ్య, కిష్టారెడ్డి పాల్గొన్నారు.

## కుత్బుల్లాపూర్‌లో కోలన్ హనుమంత రెడ్డి పర్యటన



**కుత్బుల్లాపూర్, జనవరి 21 (నినాదం న్యూస్):** కుత్బుల్లాపూర్ నియోజకవర్గం నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని ప్రగతినగర్, మిథులానగర్, ఆర్ కె టౌన్ షిప్ లను కుత్బుల్లాపూర్ నియోజక కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కోలన్ హనుమంత రెడ్డి పర్యటించి పరిస్థితులను పరిశీలించారు. అక్కడి ప్రజల ఎదుర్కొంటున్న డ్రైనేజీ, నీరు, కుక్కలు, రోడ్ల సమస్యలను ప్రత్యక్షంగా పరిశీలించి ప్రజలను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో నియోజవర్గం చెందిన హనుమంత రెడ్డి ప్రధాన అనుచరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యేకు అభినందన



**కుత్బుల్లాపూర్, జనవరి 21 (నినాదం న్యూస్)** అభివృద్ధి, సంక్షేమమే ధ్యేయంగా గత రెండు పర్యాయాలు ఎమ్మెల్యేగా సేవలందిస్తూ కుత్బుల్లాపూర్ ప్రజల మన్ననలను పొందిన కుత్బుల్లాపూర్ ఎమ్మెల్యే కేపీ.వివేకానంద అభివృద్ధిని విశ్వసిస్తూ అసెంబ్లీ ఎన్నికల్లో కుత్బుల్లాపూర్ ప్రజలు అందించిన విజయంతో హ్యాట్రిక్ గెలుపును అందుకున్న ఎమ్మెల్యే కేపీ.వివేకానంద ను బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అభినందించారు. ఆదివారం తెలంగాణ భవన్ లో జరిగిన మల్కాజ్గిరి పార్లమెంటరీ ముఖ్య నాయకుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కేపీ వివేకానంద మాట్లాడుతూ బిఆర్ఎస్ అధినేత కెసీఆర్ మార్గదర్శకత్వం, వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ సహాయ సహకారాలు, కుత్బుల్లాపూర్ ప్రజల ఆశీస్సుల వల్లే ఇంతటి అఖండ విజయాన్ని సాధించానని ఇది నా ఒక్కడి విజయం మాత్రమే కాదని, కుత్బుల్లాపూర్ ప్రజల విజయమన్నారు.

## ల్యాండ్ మార్క్-2 కాలనీను సందర్శించిన కౌన్సిలర్



**కుత్బుల్లాపూర్, జనవరి 21 (నినాదం న్యూస్):** కుత్బుల్లాపూర్ నియోజకవర్గం, దుండిగల్ మున్సిపాలిటీ భౌరంపేట్ లోని ల్యాండ్ మార్క్-2 కాలనీను కౌన్సిలర్ నర్సారెడ్డి శ్రీనివాస్ రెడ్డి కాలనీ వాసులతో కలిసి సందర్శించారు. గత వర్షాకాలంలో కురిసిన వానలకు కాలనీ నీట మునగడం జరిగింది. భవిష్యత్ లో కాలనీ వాసులకు ఎటువంటి ఇబ్బంది జరుగకుండా కాలనీ ప్రహరీ నుండి నూతన కల్వర్టు ను కట్టుకునేల తన వంతు సహకారం అందిస్తానని కౌన్సిలర్ పేర్కొన్నారు. దీని ఏర్పాటు కోరకు ఎమ్మెల్యే, ఎమ్మెల్సీ స్థానిక మున్సిపల్ చైర్మన్, కౌన్సిలర్ల సహాయం తీసు కొని శాశ్వత పరిష్కారం జరిగేలా చూస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో కాలనీ సంక్షేమ సంగం సభ్యులు, పాల్గొన్నారు.

# పద్మశాలీల సంక్షేమానికి పెద్ద పీట





- ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి

**సంగారెడ్డి ప్రతినిధి, జనవరి 21( నినాదం న్యూస్ )**
పటాన్చెరు నియోజకవర్గ పరిధిలోని పద్మశాలి కులస్తుల సంక్షేమానికి కట్టుబడి ఉన్నామని, సంక్షేమ పథకాలలో అభివృద్ధి కార్యక్రమాల్లో వారికి సముచిత స్థానం కల్పిస్తున్నామని స్థానిక శాసనసభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి అన్నారు. భారతి నగర్ డివిజన్ పరిధిలోని బీహెచ్ఈఎల్ పెద్దమ్మ గుడి సమీపంలో పద్మశాలి సంక్షేమ సంఘం బిహెచ్ఎల్ శాఖ 50 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా ఆదివారం ఏర్పాటు చేసిన స్వర్ణోత్సవ సమ్మేళనం కార్యక్రమానికి ఎమ్మెల్యే జీఎంఆర్ హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. చేనేత రంగానికి ఊపిరిలూదిన గొప్ప నాయకుడు మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ అని అన్నారు. నియోజకవర్గంలోని పద్మశాలిల కులస్తుల అభివృద్ధికి కృషి చేశామని తెలిపారు. పటాన్చెరు నియోజకవర్గం నుండి మూడుసార్లు ఎమ్మెల్యేగా విజయం సాధించడంలో పద్మశాలి కులస్తుల సహకారం మరువలేనిదని అన్నారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు సింధు ఆదర్శ్ రెడ్డి, పుష్ప నగేష్, రాగం నాగేందర్, బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు వంగరి అశోక్, మ్యాకం మల్లేష్, సంఘం అధ్యక్షులు రమేష్, ప్రధాన కార్యదర్శి నారాయణ, సోమ దాసు, సంఘం ప్రతినిధులు పాల్గొన్నారు.

# టీఆర్ఎస్ భవన్‌కు అల్వాల్ సర్కిల్ నాయకులు



**అల్వాల్, జనవరి 21 (నినాదం న్యూస్) :** బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర కార్యాలయం తెలంగాణ భవన్ లో బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అధ్యక్షతన జరిగిన మల్కాజిగిరి పార్లమెంట్ సమీక్షా సమావేశంలో పాల్గొన్న అల్వాల్ కార్పొరేటర్ శాంతి శ్రీనివాసరెడ్డి, తెలంగాణ రాష్ట్ర మాజీ ఎంబీసీ కార్పొరేషన్ చైర్మన్ నంది కంటి శ్రీధర్, బిఆర్ఎస్ నాయకులు అనిల్ కిషోర్, ఢిల్లీ పరమేష్, వి.ఎన్.రాజు, లోకేష్, రాజేందర్, అరుణ్, సాయిరాం గౌడ్, సిద్దు, శరణ్ గిరి, మహిళా నాయకులు మీనా, నిర్మల, పార్టీ డివిజన్ బయలుదేరి వెళ్లారు.

# ప్రజా చైతన్యమే గద్దర్ ఆలోచన విధానం

- వెన్నెల గద్దర్



**అల్వాల్, జనవరి 21 (నినాదం న్యూస్):** ప్రజా చైతన్యం ద్వారానేసమాజంలో అసమానతలను తొలగించాలని నిరంతరం పాటుపడిన మహా వ్యక్తి ప్రజాయుద్ధ నౌక గద్దర్ అని గద్దర్ కుమార్తె వెన్నెల గద్దర్ తెలిపారు. మాల విద్యావంతుల వేదిక ఆధ్వర్యంలో నూతనంగా ఏర్పాటు చేసిన 2024 క్యాలెండర్ ను మాల విద్యావంతుల వేదిక జాతీయ కన్వీనర్ ఆస శ్రీరాములు తో కలిసి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రజాస్వామ్య దేశంలో అంబేద్కర్ ఆలోచన విధానాన్ని గడపగడపకు తీసుకెళ్ళి ప్రతి ఒక్కరిని చైతన్య పరిచిన వ్యక్తి గద్దరని ఆమె కొనియాడా . విశ్వ రత్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ తరువాత ప్రజాసేవలో ప్రపంచ ఖ్యాతి చెందిన మహా వ్యక్తి గద్దరని సీనియర్ జర్నలిస్ట్ మాల విద్యావంతుల వేదిక జాతీయ కన్వీనర్ ఆస శ్రీరాములు తెలిపారు . గద్దర్ పాటలు ప్రతి పదం కు అర్థం ఉందని ప్రతి పదంలో చైతన్యం ఉందని , ప్రతి అడుగు పేద వర్గాల అభివృద్ధి కోసం వారి వారి ఆత్మగౌరవం కోసం చివరి వరకు పోరాడిన మహా నాయకుడు గద్దర్ అని కీర్తించారు కార్యక్రమంలో మాల విద్యావంతుల వేదిక ప్రధాన కార్యదర్శి ఉత్తం శ్రీనివాస్, ఆస సాయి కుమార్, బొల్లం ఎల్లయ్య, కే.సతీష్ కుమార్ , ఆస భాగయ్య, అరుణ్ కుమార్ , ఉత్తం నారాయణ లు పాల్గొన్నారు.

## ప్రజలకు నాణ్యమైన వస్తువులు అందించాలి

- మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతరావు




**అల్వాల్ జనవరి 21 (నినాదం న్యూస్) :** అల్వాల్ పట్టణంలోఐ గేర్ ఆప్టికల్స్ బ్రాండెడ్ అవుట్లెట్‌ను ప్రారంభించిన మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతరావు. ఓల్డ్ ఆల్వాల్ మెయిన్ రోడ్ శ్రీ బేకరీ సమీపంలో నిర్వాహకులతో కలిసి ఐ గేర్ ఆప్టికల్స్‌ను ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ సరసమైన నాణ్యత తో కూడిన కళ్ళజోళ్లను వినియోగదారులకు అందుబాటులో ఉండాలని అప్పుడే వ్యాపారం అభివృద్ధి జరుగుతుందని ఆయన సూచించారు ఈ కార్యక్రమంలో స్థానిక కాంగ్రెస్ నాయకులు నిమ్మ అశోక్ రెడ్డి, రాజసింహారెడ్డి, నల్ల బలవంత రెడ్డి, సంతోష్ రెడ్డి, దేవేందర్ ,శేఖర్, నిర్వాహకులు. రెడ్డి శ్రీనివాస్, రెడ్డి సందీప్, మండవ రమేష్, రెడ్డి శంకర్ రవికుమార్, సురేందర్. తదితరులు పాల్గొన్నారు.

## శ్రీరాముని సేవలో మేము సైతం

- జెండాలతో చిన్నారుల ఊరేగింపు



**సంగారెడ్డి ప్రతినిధి, జనవరి 21 (నినాదం న్యూస్):** ఈనెల 22న అయోధ్యలో శ్రీరాముని ప్రాణ ప్రతిష్ట సందర్భంగా ఆలయాలలో నిత్యం పలు కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. ఇందులో భాగంగా సంగారెడ్డి జిల్లా సదాశివపేట పట్టణంలోని హౌసింగ్ బోర్డ్ కాలనీలో శ్రీ ఆంజనేయ స్వామికి అభిషేకాలు నిర్వహించారు. అనంతరం జెండాలు చేతిలో పట్టుకొని జైశ్రీరామ్ అంటూ నినాదాలు చేస్తూ ఊరేగింపుగా బయలుదేరారు. దారి పొడవున శ్రీరామ నగర సంకీర్తనలు పాడుకుంటూ భక్తి భావంతో ముందుకెళ్లారు. చిన్నారులు కూడా శ్రీరాముని సేవలో మేము సైతం అంటూ అభిషేకం అనంతరం జెండాలతో జై శ్రీరామ్ అంటూ ఊరేగింపులో కలిసిపోయారు.

## రామాలయంలో స్వచ్ఛ అభియాన్ కార్యక్రమంలో పాల్గొన్న కార్పొరేటర్ శ్రవణ్



**మల్కాజిగిరి, జనవరి 21 (నినాదం న్యూస్)**
ఈరోజు భారత ప్రధాని నరేంద్ర మోడీ స్వచ్ఛ అభియాన్ పిలుపుమేరకు ఆదివారం ఓల్డ్ మల్కాజిగిరి లోని రామాలయంలో జీడి బాలచందర్ ఏర్పాటు చేసిన స్వచ్ఛత కార్యక్రమంలో మల్కాజిగిరి డివిజన్ కార్పొరేటర్ శ్రవణ్ పాల్గొని గుడిలో కొంత భాగాన్ని శుభ్రం చేశారు. ఈ కార్యక్రమంలో వి కె మహేష్, జగదీష్, పృధ్వి, జీడి సుదర్శన్ తదితరులు పాల్గొన్నారు.

## మోటార్ వెహికల్ ఆక్ట్ (2023)ని ఉపసంహరించుకోవాలి

- సీఐటీయూ డిమాండ్

**మల్కాజిగిరి, జనవరి 21 (నినాదం న్యూస్):**



బీజేపీ మోడీ కేంద్ర ప్రభుత్వం లారీ, ట్రక్, ఆటో మొదలైన డ్రైవర్ లకు నష్టం కలిగించే మోటార్ వెహికల్ ఆక్ట్ 2023 ను తీసుకువచ్చింది. దీనిని సిఐటియు తీవ్రంగా ఖండిస్తుందని మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కమిటీ నాయకులు బంగారు నర్సింగరావు అన్నారు. ఈ సందర్భంగా నర్సింగరావు మాట్లాడుతూ ఇది రవాణా, వాహన డ్రైవర్ లకు ఆమోదయోగ్యం కానిది. రవాణా, వాహన డ్రైవర్ అనుకోకుండా ప్రమాదం జరిగిన సంఘటనలో ప్రాణ నష్టం, మరణం సంభవిస్తే 10 లక్షల జరిమానా, 7 సంవత్సరాల జైలు శిక్ష విధించడం అన్యాయమని ఆవేదన వ్యక్తం చేశారు. ఎవ్వరూ కూడా కావాలని ఆక్సిడెంట్ చేయరని, కావున వెంటనే ఆ చట్టాన్ని ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. రానున్న రోజుల్లో కార్మికులు మరింత సంఘటితమై సీఐటీయూ ఆధ్వర్యంలో పోరాటానికి సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. కాంగ్రెస్ ప్రభుత్వం తీసుకువచ్చిన ఉచిత మహిళ రవాణా వల్ల ఇబ్బందులకు గురవుతున్న ఆటో డ్రైవర్ లకు ప్రత్యామ్నాయ ఆర్థిక సహకారం అందించి ఆదుకోవాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు. ఆటో డ్రైవర్ లు ఐక్యంగా ఉండి వారి సమస్యల పరిష్కారం కొరకు ఉద్యమించాలని దానికి సీఐటీయూ కార్మిక సంఘం సంపూర్ణ మద్దతు ఉంటుందని తెలియజేశారు.

## స్వయం ఉపాధి పథకాలతో యువత ముందంజ

- ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి



**కాప్రా, జనవరి 21(నినాదం న్యూస్):** స్వయం ఉపాధి పథకాల తో యువత ముందుకు సాగడం అభినందనీయమని ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి అన్నారు. కుషాయిగూడ పరిధిలోని డీమార్ట్ శివ సాయి నగర్ ప్రధాన రహదారిలో ఏర్పాటుచేసిన ఫ్రూట్ జ్యూస్ సెంటర్ ను ఎమ్మెల్యే లక్ష్మా రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ చదువుకున్న నిరుద్యోగ యువత స్వయం ఉపాధి పథకాలు చేపడుతూ తమ కాళ్ల మీద తాము నిలబడటమే కాకుండా ప్రత్యక్షంగానూ పరోక్షంగానూ ఎందరికో ఉపాధి ని చూపించడం ఆదర్శనీయమన్నారు. పలు విద్యా సంస్థలు దేవాలయం ఉన్నచోట జ్యూస్ సెంటర్ ను ఏర్పాటు చేసిన నిర్వాహకుడు నాగేంద్ర ను అభినందించారు. ఈ కార్యక్రమంలో చర్లపల్లి కాలనీల సమాఖ్య సీసీఎస్ ప్రతినిధులు, నాయకులు అనుముల నరసింహారెడ్డి, నేమూరి మహేష్ గౌడ్, ఎంపల్లి పద్మా రెడ్డి, సారా అనిల్ ముదిరాజ్, గంప కృష్ణ, తాళ్ల వెంకటేష్ గౌడ్, కుమారి, కొండగళ్ల అశోక్, షాబాద్ దామోదర్ రెడ్డి, కందుల సత్యనారాయణ, కృష్ణారెడ్డి, సారా వినోద్ ముదిరాజ్, శ్రీకాంత్ రెడ్డి, మల్లేష్, పలుగుల శ్రీను, తదితరులు పాల్గొన్నారు.

## సిసి రోడ్డు పనులకు శంకుస్థాపన..



**సంగారెడ్డి ప్రతినిధి, జనవరి 21 (నినాదం న్యూస్):** అమీన్పూర్ మున్సిపల్ పరిధిలోని 3వ వార్డ్ శ్రీవాణి నగర్ కాలనీలో 81 లక్షల అంచనా వ్యాయం నిర్మించ తలపడిన సీసీ రోడ్డు పనులకు శంకుస్థాపన చేసిన అమీన్పూర్ మున్సిపల్ చైర్మన్ తుమ్మల పాండురంగారెడ్డి . ఈ కార్యక్రమంలో అమీన్పూర్ మున్సిపల్ వైస్ చైర్మన్ నరసింహ గౌడ్, కమిషనర్ జ్యోతి రెడ్డి ,స్థానిక కౌన్సిలర్ కల్పన ఉపేందర్ రెడ్డి, బోయిని బాలమణి బాలరాజు, కో ఆప్షన్ సభ్యులు తల్లరి రాములు, బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## కిషన్ రెడ్డిని కలిసిన బిజెపి జిల్లా అధ్యక్షురాలు గోదావరి



**సంగారెడ్డి ప్రతినిధి, జనవరి 21 (నినాదం న్యూస్)**
తెలంగాణ బిజెపి రాష్ట్ర అధ్యక్షులు మరియు కేంద్ర మంత్రి కిషన్ రెడ్డిని నూతనంగా సంగారెడ్డి జిల్లా అధ్యక్షురాలిగా బాధ్యతలు చేపట్టిన గోదావరి అంజిరెడ్డి మర్యాదపూర్వకంగా కలిశారు. ఆమె వెంట బిజెపి రాష్ట్ర సీనియర్ నాయకులు అంజి రెడ్డి కలిసి శాలువా పూలకుచంతో ఘనంగా సన్మానించారు.

## సహజ జీవనాన్నే గాంధీ అనుసరించారు: బుద్ధ ప్రసాద్





**పాలేరు, జనవరి 21(నినాదం న్యూస్):** నేలకొండపల్లి మండలం సహజ జీవన విధానాన్నే మహాత్మా గాంధీ అనుసరించారని ఏపీ మాజీ మత్రివర్యులు, గాంధేయ వాది మండలి బుద్ధ ప్రసాద్ అన్నారు. నేలకొండపల్లి బౌద్ధ మహా స్థూపం ఎదురుగా వున్న సిద్దార్థ యోగ విద్యాలయంలో జాతీయ ప్రకృతి ఆరోగ్య సమ్మేళనం ఆదివారం నిర్వహించారు. సమ్మేళనాన్ని ఏపీ మాజీ ఉప సభాపతి, మాజీ మత్రివర్యులు మండలి బుద్ధప్రసాద్, ప్రముఖ దివంగత వైద్యులు బొడేపూడి శేషయ్య సతీమణి రామంతో కలిసి జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. అంతకుముందు సంప్రదాయ వ్యవసాయ విధాన ప్రచారకర్త జయరామ్ జెండా ఎగురవేశారు. ప్రకృతి వైద్యులు, డా ఏ పీ జే అబ్దుల్ కలాం నేషనల్ అవార్డు గ్రహీత పద్మా రామచంద్రరావు మాట్లాడుతూ నేలకొండపల్లి కేంద్రంగా 24 ఏళ్ల క్రితం ఇక్కడ ప్రకృతి ఆశ్రమం ద్వారా ఉచిత చికిత్స చేస్తున్నామని వివరించారు. దేశ వ్యాప్తంగా ఎంతో మంది రోగులు దీర్ఘ కాల రోగాలైన బీపీ, సుగర్, థైరాయిడ్, కా వంటి వ్యాధులు నయం అయ్యాయని చెప్తుంటే సంతోషంగా వుంది. నేలకొండపల్లి కేంద్రంగా ప్రకృతి విశ్వవిద్యాలయం స్థాపించి ఆరోగ్య సేవల్ని, సహజ జీవన విధానాన్ని ప్రపంచ వ్యాప్తంగా ప్రచారం చేయాలని సంకల్పించినట్లు వివరించారు. బుద్ధ ప్రసాద్ మాట్లాడుతూ నేలకొండపల్లి కి తెలుగు జాతిలో ప్రత్యేకత వుందన్నారు. బౌద్ధం, భక్త రామదాసు తరువాత నేలకొండపల్లి ప్రకృతి చికిత్సలో పేరు గాంచనుందన్నరు. కోవిడ్ సమయంలో వాక్సిన్ అందుబాటులోకి రాకముందు మనమంతా ఇలాంటి వ్యాధులకు పెద్దలు ఎం చెప్పారని వెతికామన్నారు. అలాంటి సమయంలో మనల్ని ప్రకృతి వైద్యమే కాపాడిందన్నారు. ఆధునిక వైద్యం మహాత్మా గాంధీ ప్రకృతి వైద్యానికే ప్రాధాన్యత నిచ్చారని గుర్తుచేశారు. మనిషికి ఉపయోగపడని మొక్క లేదని వివరించారు. ప్రముఖ పారిశ్రామికవేత్త మాజీ మంత్రి ఈటల రాజేందర్ సతీమణి జమున మాట్లాడుతూ ప్రకృతి వైద్యానికి వంటిల్లే మూలం కాబట్టి కుటుంబంలోని మహిళలే బాధ్యత తీసుకోవాలని సూచించారు. తద్వారా కుటుంబంలో ఎవరికి ఎలాంటి వ్యాధులు రాకుండా ముందే నివారించే అవకాశం వుందన్నారు. చౌటుప్పల్ కు చెందిన ట్రినిటీ హై స్కూల్ విద్యార్థులు పలు యోగా ప్రదర్శనలు ఇచ్చారు. చరఖా,నూలు యంత్రాలను ప్రదర్శ లో ఉంచారు. గాంధీ గ్లోబల్ ఫ్యామిలీ ఆధ్వర్యంలో పలు సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. వంద రకాల దేశవాళీ బియ్యం, నాటు కూరగాయ విత్తనాల ప్రదర్శన చేపట్టారు. వస్త్ర ప్రదర్శనలు, కూలీ జోట్ బ్యాగులు స్టాల్ ఏర్పాటు చేశారు. ఆరోగ్య నియమాలు ,తినవలసిన పదార్థాలు, తినకూడని వి , వైద్యులు పద్మా రామచంద్రరావు రూపొందించిన డైట్ షీట్ అంశాలు ప్లెక్షీ లు ఏర్పాటు చేశారు. పురాతన దేశీయ క్రీడ ముల్లక్బం ను బాలబాలికలు ప్రదర్శించడం చూపరులను ఆకట్టుకుంది. ప్రముఖ గేయ రచయిత అందెశ్రీ, సినీ గాయని విజయలక్ష్మి తమ పాటలతో అలరించారు. రెండు తెలుగు రాష్ట్రాల నుంచి సుమారు నాలుగు వేల మంది సదస్సుకు హాజరయ్యారు. నో బాయిల్ , నో ఆయిల్ విధానంలో తయారు చేసిన అల్పాహారం, భోజనం, చిరుతిళ్ళను ప్రజలకు విందుగా ఏర్పాటు చేశారు. పౌల్ట్రీ రంగ ప్రముఖులు సీ బలరాం ప్రసాద్, గణిత శాస్త్ర ప్రముఖులు బసవేశ్వరు రావు, గాంధీ గ్లోబల్ ఫ్యామిలీ బాధ్యులు రాజేశ్వర రెడ్డి, సెన్సార్ బోర్డు మాజీ సభ్యులు సంజయ్ కిషోర్, నాగార్జున స్కూల్స్ చైర్మన్ విఠల్ రెడ్డి, ప్రకృతి సాహిత్య కారులు గజ్జెల రామేశ్వర రావు, అరుణోదయ నాగన్న, ప్రవేటు పాఠశాలల సంఘం ప్రతినిధి పాపన్న, వైద్యులు జయచంద్ర, నిర్వాహకులు అప్పారావు తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ సీతారాముల చిత్రపటాల పంపిణీ



**సంగారెడ్డి ప్రతినిధి, జనవరి 21 (నినాదం న్యూస్ )**
ఈ నెల 22 న అయోధ్యలో జరిగే రాముని విగ్రహ ప్రాణప్రతిష్ఠ కార్యక్రమం సందర్భంగా సంగారెడ్డికి కల్వకుంట అశ్వత్ సంగారెడ్డి లోని సంజీవ్ నగర్ కాలనీలో శ్రీ సీతారాముల చిత్ర పటాలను పంపిణీ చేశారు.

## వీరశైవ లింగాయత్ లింగ బలిజ సంఘం రాష్ట్ర యువజన కార్యదర్శిగా శెట్టి సాయికుమార్ లింగాయత్

**మల్కాజిగిరి, జనవరి 21(నినాదం న్యూస్)**



రాష్ట్ర వీరశైవ లింగాయత్ లింగ బలిజ సంఘం రాష్ట్ర యువజన కార్యదర్శి గా ఓల్డ్ సఫిల్ గూడ కు చెందిన శెట్టి సాయికుమార్ లింగాయత్ ఎన్నికయ్యారు. ఈ ఆయన మాట్లాడుతూ రవీంద్ర భారతిలో జరిగిన రాష్ట్ర నూతన కార్యవర్గ సమావేశంలో తనను రాష్ట్ర యువజన కార్యదర్శిగా ఎన్నుకోవడం జరిగిందని, లింగాయత్‌ల హక్కుల రక్షణకు కృషి చేస్తానని తనకు బాధ్యతలు అప్పగించిన రాష్ట్ర నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర గౌరవ అధ్యక్షులు వెన్న ఈశ్వరప్ప, రాష్ట్ర అధ్యక్షులు పట్లోల సంగమేశ్వర, కేంద్రకమిటీ సభ్యులు శెట్టి శివకుమార్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి దినేష్ పాటిల్, రాష్ట్ర కోశాధికారి రాచప్ప, రాష్ట్ర యువజన అధ్యక్షులు భరత్ పటేల్, రాష్ట్ర యువజన ప్రధాన కార్యదర్శి సోమేష్, గ్రేటర్ హైదరాబాద్ అధ్యక్షులు శివ శరణ్, గ్రేటర్ హైదరాబాద్ ప్రధాన కార్యదర్శి రఘు, తదితరులు పాల్గొన్నారు.

## అమ్మవారిని దర్శించుకున్న కార్పొరేటర్ కుటుంబ సభ్యులు

**కుత్బుల్లాపూర్, జనవరి 21 (నినాదం న్యూస్) :**



కుత్బుల్లాపూర్ నియోజక వర్గం గాజులరామారం డివిజన్ కేంద్రంలో దశాబ్దాల క్రితం వెలసిన శ్రీ చిత్తారమ్మ దేవి జాతర బ్రహ్మోత్సవాల సందర్భంగా డివిజన్ కార్పొరేటర్ రావుల శేషగిరి కుటుంబ సభ్యులతో కలిసి అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ అర్చకులు కమిటీ సభ్యులు కార్పొరేటర్ కుటుంబ సభ్యులను ఆలయ మర్యాదలతో సాధనంగా ఆహ్వానించి ప్రత్యేక పూజలు అనంతరం వేదమంత్రాలతో ఆశీర్వచనాలు అందజేసి ఘనంగా సత్కరించారు.

# దర్జాగా ప్రభుత్వ భూమి ఆక్రమణ

- ముదిగొండ రెవిన్యూలో కోట్ల విలువ చేసే భూమిని కాజేసేందుకు సిద్ధమైన అక్రమార్కులు
- ప్రభుత్వ భూమికి పాస్ బుక్‌లు మంజూరు చేయించుకొని కుంటల లెక్క రిజిస్ట్రేషన్ చేస్తున్న హైటెక్ దళారీ





**ముదిగొండ, జనవరి 21(నినాదం న్యూస్):** పట్టా భూమి పక్కన ప్రభుత్వ భూమి ఉన్నదా నాకు చెప్పేయ్ రిజిస్ట్రేషన్ చేయించే బాధ్యత నాది, తాహసిల్దార్ కార్యాలయంలో మనం ఏది చెప్తే అది, ఎంత చెప్తే అంత మండలంలో మనల్ని ఆపేదెవరు మనకి అడ్డపడేది ఏవరు అధికారులకు ముడుపులు అందిస్తే చాలు మన పని ఏదైనా ఇలా చేపిస్తా అంటూ ప్రభుత్వ భూమి కనిపిస్తే చాలు అంగట్లోనే మింగేసే అక్రమార్కులు, దళారీలు మండలంలోని గడ్డిమందు కంటే ప్రమాదకరంగా వారి ఆగడాలకు రోజు రోజుకు అడ్డుహద్దుపు లేకుండా పోతున్నాయి. మండలంలోని తహసీల్దారు రిజిస్ట్రేషన్ కార్యాలయంలో దళారీగా (బ్రోకర్) చలామణి అవుతూ కోట్లు విలువ చేసే ప్రభుత్వ భూములను సైతం కొల్లగొడుతూ ప్రభుత్వ కార్యాలయాలలోనే దర్జాగా తిరుగుతూ కార్యాలయాలనే తన అత్తారిల్లుగా మార్చుకొని ఇష్టానుసారంగా అధికారులకు ముడుపులు ఇస్తూ ప్రభుత్వానికి వ్యతిరేకంగా, నిబంధనలకు విరుద్దంగా ప్రభుత్వ భూములకు రిజిస్ట్రేషన్లు చేయిస్తూ కోట్ల వెనకేసుకుంటున్నా అడిగే నాధుడే కరువయ్యాడు. వివరాలలోకి వెళ్ళితే మండల కేంద్రమైన ముదిగొండ రెవెన్యూ పరిధిలోని తాహసిల్దార్ కార్యాలయానికి కోతవేటు దూరములో ఉన్న కోట్లు విలువ చేసే ప్రభుత్వ భూమిపై ఈ అక్రమార్కులు కన్ను పడటంతో ముదిగొండ రెవెన్యూ సర్వే నెంబరు 50, 49 మధ్యలో గల ప్రభుత్వ భూమి సుమారు ఎకరం ఉండే భూమిని కాజేసెందుకే కుట్ర పన్ని ప్రభుత్వ భూమి పక్కనున్న పట్టాదారుడు రైతుకు వారి సలహాలు, సూచనలతో పగడ్బందీగా అనుమానాలకు తావు లేకుండా సుమారు ఎకరం ప్రభుత్వ భూమిని దర్జాగా వ్యవసాయ భూమిగా పాసుబుక్ మంజూరు చేయించుకున్నారు. ఈ ప్రభుత్వ భూమిలోనే ఎన్నో సంవత్సరాలుగా అ భూమిని కాపాడుకుంటూ వస్తు ఏనాటికైనా చిన్న గూడు కట్టుకొని ఉందమని, అ జానడ జాగ కోసం మండల కేంద్రంలోని ఎస్సీలలోని పలు కుటుంబాలు అ జాగలో ప్రభుత్వం వస్తే ఇల్లు కట్టుకుందామని కోటి ఆశలతో జీవిస్తుండగా వారికే తెలియకుండా రాబందులుగా నా భూమి అంటూ ప్రభుత్వ భూమి ఏమైనా దళితులకే రాసిపెట్టి ఉందా దళితులకు ఇదో ఫ్యాషన్ అయిందంటూ భూమిని రిజిస్ట్రేషన్ చేయించుకున్నారు అ అక్రమార్కులు. అడిగితే బెదిరింపులకు దిగి స్థానిక స్టేషన్లో ఫిర్యాదు చేసినట్లు కూడా సమాచారం. లిఅదే కాకుండా న్యూలక్ష్మీపురం గ్రామంలోని ఖమ్మం ప్రధాన రహదారి పక్కనే ఉన్న సబ్ స్టేషను, నర్సరీ అనుకొని ఉన్న సువర్ణాపురం రెవిన్యూలోని ప్రభుత్వ భూమిని కూడా ఈ దళారీనే అక్రమించుకునట్లు మండలంలో గుసగుసలు బలంగానే వినిపిస్తున్నాయి.లి ఇప్పటికైనా స్థానిక అధికారులు ప్రభుత్వ భూమిని గుర్తించి హద్దులు నిర్ణయించి అర్హులైన నిరుపేదలకు పంపిణీ చేయాలని ముదిగొండ ప్రజలు కోరుతూ ఉన్నారు.

**బట్టబయలైన ప్రభుత్వ భూమి అక్రమ రిజిస్ట్రేషన్ విషయం**

పట్టాదారుడు 50వ సర్వే నెంబర్లు తన (2:30) రెండు ఎకరాల ముప్పై కుంటలు భూమి ఉండగా పక్కనే ఉన్న ప్రభుత్వ భూమిని కలుపుకొని మూడు ఎకరాల ముప్పై కుంటలు (3:30)లకు పాసుబుక్ మంజూరు చేయించుకున్నాడు. దీంతో అట్టి భూమి ఒక రియల్ ఎస్టేట్ వ్యాపారి విక్రయించగా లేఅవుట్ (నాలా), సోడా పర్మిషన్ కు అసలు భూమిని 2:30 కుంటలనే మాత్రమే చూపిస్తూ పరిమిషన్లకు దరఖాస్తు చేసుకోవడం పలువురిని ఆశ్చర్యానికి గురిచేస్తుంది. ప్రభుత్వ పర్మిషన్ లకు అసలు భూమిని (2:30) చూపిస్తు విక్రయించిన వ్యక్తికి మాత్రం పాసుబుక్ లో మూడు ఎకరాల ముప్పై కుంటలు (3:30) భూమిని చూపిస్తూ విక్రయించినట్లు సమాచారం. ఈ విషయంలోనే ఇద్దరు మధ్య తలెత్తిన వివాదంతోనే ప్రభుత్వ భూమి అక్రమంగా రిజిస్ట్రేషన్ చేయించుకునే విషయం బట్టబయలైంది. ఈ ఇద్దరు మధ్య తలెత్తిన ఈ భూమి వివాదం చివరికి కోర్టులో నడుస్తుండగానే పట్టాదారుడు షాడో తాహసిల్దార్ కార్యాలయంలో రిజిస్ట్రేషన్ దళారీగా (బ్రోకర్)గా చలామణి అవుతూ కార్యాలయాన్ని తన అత్తారిల్లుగా మలుచుకొని సంవత్సరాలుగా అక్రమంగా, సక్రమంగా రిజిస్ట్రేషన్లు చేస్తూ కోట్ల వెనకేసుకున్నా అ దళారికి ఆ భూమిని విక్రయించినట్లు సమాచారం. ఆ భూమిని అ దళారి రెండు మూడు కుంటల లెక్క రిజిస్ట్రేషన్లు చేస్తూ అమాయక ప్రజలను మోసగిస్తూ ప్రభుత్వ భూమిని సైతం అంటగడుతున్నాడని మండల ప్రజలు ఆందోళ చెందుతున్నారు. గతంలోనే మండలంలో ఐదుకుంటల కంటే తక్కువగా ఉంటే రిజిస్ట్రేషన్ చేయొద్దని జిల్లా కలెక్టర్ గౌతమ్ కుమార్ ఆదేశాలు ఇచ్చిన కలెక్టర్ ఆదేశాలను పక్కనపెట్టి గత అధికారులు ఈ దళారి దగ్గర ముడుపులు అందుకొని ఐదుకుంటలోపు భూమికి కూడా రిజిస్ట్రేషన్ చేయించినట్లు మండలంలో గుసగుసలు బలంగానే వినిపిస్తున్నాయి.

**పాత్రికేయుల దృష్టికి భూమి ఆక్రమణ విషయం**

మండలంలోని పాత్రికేయులకు ప్రభుత్వ భూమి ఆక్రమణ గురైందన విషయం తెలియడంతో మండల తాహసిల్దార్ వై. రామారావును దృష్టికి తీసుకెళ్లిగా సర్వే చేపట్టి ప్రభుత్వ అ భూమిని గుర్తించి వెలికితి తీయాలని పాత్రికేయులు కోరగా వెంటనే స్పందించిన తాహసిల్దార్ తన సిబ్బందిని ముదిగొండ రెవిన్యూ సర్వే నెంబరు: 50, 49 మధ్యలో గల ప్రభుత్వ భూమిని సర్వే చేయాలని ఆదేశించారు. దీంతో పాత్రికేయులతో కలిసి రెవెన్యూ సిబ్బంది సర్వేకి వెళ్ళగా అక్కడే ఉన్న ఆ దళారి సర్వే చేయడానికి మీరెవరు, ఇక్కడ ఎందుకు వచ్చారు సర్వే ఎక్కడ చేయాలో నేను చెబుతా అక్కడే చేయాలంటూ అధికారులపై బెదిరింపులకు దిగి మీకేం పని ఇక్కడ, మీరు ఎవరు అసలు సర్వే చేయడానికి అంటూ మండల పాత్రికేల్లాందరు చూస్తుండగానే అధికారులను భయాందోళనకు గూరుచేస్తూ బెదిరింపులకు దిగాడు.

**పాత్రికేయులపై అత్యుత్సాహం..**

ప్రభుత్వ భూములు సర్వే చేపట్టిన రెవెన్యూ అధికారులను ఓ దళారి భయాందోళనకు గురి చేయటంతో అక్కడే ఉన్న పాత్రికేయులు ప్రభుత్వ అధికారులపై అలా మాట్లాడుతూ తగదని అనగా అసలు మీరందరూ ఎవరు దేనికి వచ్చారు మీకేంటి సంబంధం అంటూ పాత్రికేయులు పై కూడా అత్యుత్సాహ ప్రదర్శన చేసే విధంగా ప్రయత్నించిన ఘనుడు. ప్రభుత్వ భూమిని అక్రమంగా రిజిస్ట్రేషన్ చేయించుకోవటమే కాకుండా అక్కడికి వచ్చిన అధికారులను సర్వేను కవరేజ్ చేసేందుకు వచ్చిన పాత్రికేయులపై అత్యంత ప్రదర్శన చూపిస్తూ ప్రభుత్వ భూమి తన సొంత భూమిలాగా ఎవరికైనా భూమిని ఇస్తా కానీ మీ పాత్రికేయులకు, పేద ప్రజలకు రానివ్వనంటూ బెదిరింపులకు పాలు పడటంతో దళారీ వ్యవహరించిన తీరుకు మండల నాయకలు (అతని స్వభాభిమానులు) తలలు పట్టుకున్నారు. అతని తీరుతో రేపు భవిష్యత్తులో తమకు ఇబ్బందులు పడే పరిస్థితి వస్తుందని తెలివిగా పక్కకు ఉన్నట్లు సమాచారం.

**పార్టీని, లీడర్లను బదనం చేసే ప్రయత్నం..**

గతంలోనే అక్రమంగా ప్రభుత్వ భూమిని కలుపుకొని అధికారుల అండతో పాసుబుక్ మంజూరు చేయించుకొని నేడు ప్రభుత్వ భూమి అక్రమణ విషయం మండలంలో చర్చినీంశముగా మారడంతో మధిర నియోజకవర్గ ఎమ్మెల్యే, డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్కకు, పార్టీకి ఈ అక్రమ భూమి విషయంలోకి లీడర్ తో పాటు పార్టీని కూడా బదనం చేసే విధంగా పార్టీ పేరును, లీడర్ పేరును వాడుకుంటున్నట్లు మండలంలో జోరుగా ప్రచారం జరుగుతుంది. ప్రజ పాలనతో ప్రజల సమస్యలను తీర్చేందుకు ప్రజల సంపదను ప్రజలకు ఇంచేందుకు కొత్త ప్రభుత్వ ఏర్పాటుకు కీలక రోలు పోషించిన మధిర నియోజవర్గ ఎమ్మెల్యే, డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క తన నియోజకవర్గంలో జరిగిన ప్రభుత్వ భూమి అక్రమాలపై దృష్టి సారించి ప్రభుత్వ భూమిని కాపాడి ఇందిరమ్మ రాజ్యంలోని పేద ప్రజలకు పెంచాలని మండల ప్రజలు కోరుతున్నారు. అక్రమ విషయంపై డిప్యూటీ సీఎం భట్టితో పాటు, జిల్లా కలెక్టర్ దృష్టి కూడా తీసుకుపోతున్నట్లు సమాచారం.

## యుటిఎఫ్ కుటుంబ సంక్షేమనిధి పథకం స్ఫూర్తి దాయకం



**పెనుబల్లి, జనవరి 21( నినాదం న్యూస్):** తెలంగాణ రాష్ట్ర ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ ప్రారంభించిన కుటుంబ సంక్షేమ నిధి పథకం స్ఫూర్తిదాయకమైనదని మరణించిన ఉపాధ్యాయుల కుటుంబాలను ఆదుకుంటుందని ఇలాంటి పథకాలను ఇతర సంఘాలు కూడా అమలు చేసే ప్రయత్నం చేస్తూ సామాజిక స్పృహ కలిగి ఉండటం అవసరమని సత్తుపల్లి శాసనసభ్యులు మట్టా రాగమయి దయానంద్ అభిప్రాయపడ్డారు. తెలంగాణ రాష్ట్ర ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ మండల అధ్యక్షుడు జి వీరస్వామి అధ్యక్షత వహించారు. పెనుబల్లి మండల మహాసభకు ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే రాగమయి హాజరయ్యారు. ఇటీవల మరణించిన రామగిరి హనుమంతరావు కుటుంబానికి సానుభూతిని తెలియజేశారు. ఇటీవల మరణించిన ఉపాధ్యాయుల చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. యుటిఎఫ్ కుటుంబ సంక్షేమ నిదికి సంబంధించిన ఆరు లక్షల రూపాయల చెక్కును కుటుంబానికి అందించారు. విద్యారంగ, ఉపాధ్యాయుల సమస్యలు పరిష్కారానికి తమ ప్రభుత్వం కట్టుబడి ఉందని, సమస్యల పరిష్కారానికి తనవంతు కృషి చేస్తానని బాధిత కుటుంబానికి అండగా ఉంటామని ఆమె అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు చీకటి రామారావు, అలుగోజు చిన్నస్వామి, గూడూరు మాధవరెడ్డి, కీసర వెంకటేశ్వరరెడ్డి, బొర్రా కోటేశ్వరరావు, పొట్లపల్లి వెంకటేశ్వరరావు, వంగా దామోదర్ రావు, మిట్టపల్లి కిరణ్ కుమార్, వసుమర్తి విశ్వనాద్, గోదా చెన్నారావు, బజ్జూరి వంశీ,చెక్కిలాల వంశీ, తెలంగాణ రాష్ట్ర ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ రాష్ట్ర ఉపాధ్యక్షులు చావ దుర్గాభవాని, రాష్ట్ర కార్యదర్శి, కోశాధికారి జి. నాగమణి, జిల్లా అధ్యక్షులు జీవీ నాగమల్లేశ్వరరావు, సీనియర్ నాయకులు బండి నరసింహారావు, జిల్లా మండల బాధ్యులు వివి రామారావు, ఎన్హెచ్ ప్రసాద్, రంగబాబు, కే నాగేశ్వరరావు,జి హనుమంతు, జి. రవికుమార్, జి.విజయలక్ష్మి బి.కృష్ణారావు, బి.వెంకటేశ్వర్లు,బండి రాము , తెజావత్ రమేష్, వి.తిరుపతిరావు తదితరులు పాల్గొన్నారు.

## అమ్మ బాబోయ్ దోమలు

- దోమల బెడద నుండి కాపాడండి



**అల్వాల్, జనవరి 21(నినాదం న్యూస్):** అల్వాల్ పట్టణ వాసులను దోమల బెడద నుండి కాపాడాలని తెలంగాణ విశ్రాంత ఉద్యోగుల సంఘ ప్రతినిధులు కోరారు. ఇటీవల అల్వాల్ సర్కిల్ అల్వాల్ డివిజన్ ప్రశాంత్ నగర్ కు విచ్చేసిన మల్కాజిగిరి నియోజకవర్గ ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి కి తెలంగాణ విశ్రాంత ఉద్యోగుల సంఘం రాష్ట్ర కార్యదర్శి పెద్ది రమేష్, తమ ప్రతినిధులతో కలిసి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అల్వాల్ లో గల కొత్తచెరువు , చిన్నరాయుని చెరువులో విపరీతమైన గుర్రపు డెక్క ఉన్నందున, దాని వలన దోమల బెడద ఎక్కువగా ఉన్నదన్నారు. దీనివలన అల్వాల్ సర్కిల్లో గల పార్కులలో, ప్రభుత్వ కార్యాలయంలో, ప్రైవేటు మరియు ప్రభుత్వ పాఠశాలల్లో, దేవాలయంలో, కమ్యూనిటీ హాలులలో, మరియు, ఇండ్లలో విపరీతంగా దోమలు ఉండడం వలన ప్రజలకు తీవ్రఇబ్బందులు గురి అవుతున్నారన్నారు. అనారోగ్యాల పాలవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఇట్టి దోమల వలన చాలా ప్రమాదకరమైన వ్యాధులు మలేరియా, ఫిలిమియా, డెంగ్యూ వ్యాధులతో ప్రజలు తీవ్ర ఇబ్బంది పడుతున్నారని స్పష్టం చేశారు. కావున కొత్త చెరువులో గల గుర్రపు డెక్కను యుద్ధ ప్రాతిపాదిక మీద తీసివేసి ప్రజలను దోమల బెడద కాపాడాలని కోరారు. కొత్తచెరువు, చిన్నరాయుడు చెరువు ఎల్లవేళలా జిహెచ్ఎంసి ప్రధాన కార్యాలయము ప్రక్కనగల ట్యాంక్ బండ్, ఎలా నిర్వహించు చున్నారో, అలాగే అల్వాల్ లో గల చెరువులను సుందరీకరణ నిర్వహించాలని ఎమ్మెల్యే కు విజ్ఞప్తి చేశారు.

# పిల్లలకు తల్లిదండ్రులే రోల్‌మోడల్

- ఎమ్మెల్యే కేపీ.వివేకానంద
- సెకండ్ ఇన్నింగ్స్ ఫ్యామిలీ ర్యాలీని జెండా ఊపి ప్రారంభించిన ఎమ్మెల్యే



**కుత్బుల్లాపూర్, జనవరి 21 (నినాదం న్యూస్)**
పిల్లలు యువతకు వారి తల్లిదండ్రులే రోల్ మోడల్ అని కుత్బుల్లాపూర్ ఎమ్మెల్యే కేపీ వివేకానందు తెలిపారు.పిల్లల బంగారు భవిష్యత్తు కోసం అహర్నిషలు పనిచేసి తమ పిల్లల ఉజ్వల భవిష్యత్తుతో మన ఆనందంలో తమ ఆనందాన్ని వెతుక్కుంటూ జీవించే తల్లిదండ్రులను ఎన్నటికీ మరువకూడదని ఎమ్మెల్యే పేర్కొన్నారు. నెక్లెస్ రోడ్డులో ఎల్డర్లీ కేర్ సెంటర్ ఆధ్వర్యంలో సుమారు 50 నుంచి 70 కుటుంబాలలోని పిల్లలు, పెద్దలు అంతా కలిసి సరదాగా గడిపేందుకు నెక్లెస్ రోడ్డు నుంచి గండిపేట్ వరకు నిర్వహించిన "సెకండ్ ఇన్నింగ్స్ ఫ్యామిలీ ర్యాలీ"ని ఎమ్మెల్యే కేపీ వివేకానంద జెండా ఊపి ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో ఎల్డర్లీ కేర్ సెంటర్ నిర్వాహకులు మాధురి, గణేష్ ఆకెళ్ళ, పెద్దలు, పిల్లలు తదితరులు పాల్గొన్నారు.

## మల్కాజ్గిరి పార్లమెంట్ బిఆర్ఎస్ పార్టీ సమావేశంలో ఎమ్మెల్యే

**అల్వాల్, జనవరి 21 (నినాదం న్యూస్):**



బంజారాహిల్స్‌లోని తెలంగాణ భవన్ లో ఆదివారం నిర్వహించిన మల్కాజిగిరి పార్లమెంట్ నియోజకవర్గ బీఆర్ఎస్ పార్టీ సన్నాహక సమావేశానికి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి, కార్పొరేటర్లు శాంతి శ్రీనివాస్ రెడ్డి, ఎంబిసి మాజీ చైర్మన్ నందికంటి శ్రీధర్, సీనియర్ నాయకులు అనిల్ కిషోర్, ఢిల్లీ పరమేష్, వియన్ రాజు పాల్గొన్నారు. ఉన్నారు.

## హనుమాన్ చాలీసా పారాయణంలో పాల్గొన్న సునీత శేఖర్ యాదవ్





**మల్కాజిగిరి,జనవరి (నినాదం న్యూస్)**
అయోధ్య బాలరాముని విగ్రహ ప్రతిష్ఠాపన పురస్కరించుకొని గత 11 రోజులుగా అష్టలక్ష్మి దేవాలయంలో నిర్వహిస్తున్న హనుమాన్ చాలీసా పారాయణం కార్యక్రమంలో లో మౌలాలి డివిజన్ కార్పొరేటర్ సునీత శేఖర్ యాదవ్ పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఆలయ కమిటీ సభ్యులు కార్పొరేటర్ ను ఘనంగా సన్మానించారు.

# జర్నలిస్ట్ బోగోజు సురేష్ మృతి సహచర జర్నలిస్టులకు తీరని లోటు

- టీడబ్ల్యూజెఎఫ్ జిల్లా నాయకులు కొమ్మనబోయిన యాకయ్య

**తొర్రూరు, జనవరి 21 (నినాదం న్యూస్)**
తొర్రూరు జర్నలిస్ట్ బోగోజు సురేష్ అకాల మరణం సహచర జర్నలిస్టులకు తీరని లోటు అని... జర్నలిస్టు కుటుంబాన్ని అన్ని విధాలుగా ప్రభుత్వమే ఆదుకోవాలని తెలంగాణ వర్కింగ్ జర్నలిస్టు ఫెడరేషన్ (టిడబ్ల్యూజెఎఫ్) జిల్లా నాయకులు కొమ్మనబోయిన యాకయ్య ప్రభుత్వాన్ని కోరారు. శనివారం బోగోజు సురేష్ కు గుండెపోటు రావడంతో అకాల మరణం చెందిన జర్నలిస్టు సురేష్ ను వారి స్వగ్రామం గొట్టిపర్తి గ్రామానికి సహచర జర్నలిస్టులు వెళ్లి పూలమాలవేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా



వారు మాట్లాడుతూ గత పది సంవత్సరాలకు పైగా జర్నలిస్టు వృత్తిలో కొనసాగుతూ ప్రశ్నించే గొంతుకల పక్షాన నిలిచి ప్రజా సమస్యల పరిష్కారంలో సురేష్ చేసిన కృషి ఎనలేనిదని సురేష్ కుటుంబ సభ్యులను అన్ని విధాలుగా ప్రభుత్వమే ఆదుకోవాలని అన్నారు. తోటి సహచర జర్నలిస్టు మిత్రులందరు సురేష్ కుటుంబానికి అన్ని సమయాలలో అండగా ఉంటూ వారి కష్టసుఖాలలో పాలుపంచుకుంటామని తెలిపారు. నివాళు లర్పించిన వారిలో జర్నలిస్టులు బందు శ్రీధర్, అంకం సురేష్, గట్టు కిరణ్, ప్రవీణ్, చేను రామకృష్ణ, వేర్పుల మహేష్, రెడ్డబోయిన దిలీప్, వీరాంజనేయులు, పొదగంటి శేఖర్, పున్నం సారయ్య, రమేష్, మహేందర్, సోమేష్, దాసు, బిక్షపతి, సమ్మయ్య, తదితర జర్నలిస్టులు బోగోజు సురేష్ అంతిమయాత్రలో పాల్గొన్నారు.

## చట్టవ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడితే కఠిన చర్యలు తప్పవు

- ఎస్సై కొంక అశోక్



**పరకాల, జనవరి 21 (నినాదం న్యూస్)**
దామెర పోలీస్ స్టేషన్ పరిధిలో యువత మరియు ప్రజలు చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడితే కఠిన చర్యలు తప్పవని ఎస్సై కొంక అశోక్ హెచ్చరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూపోలీస్ స్టేషన్ పరిధి లోని అన్ని గ్రామాల్లో ప్రజలు ఎటువంటి అల్లర్లు, గొడవలకు పాల్పడవద్దని మద్యానికి యువత బానిస కావద్దని అన్నారు.రాత్రి సమయాల్లో ప్రజలు కొంత మంది గ్రామాల్లో అల్లర్లు సృష్టిస్తున్నారని, వారిని ఉపేక్షించేది లేదని అన్నారు.గ్రామాల్లో రహదారులపై, గుంపుగా కూర్చొని మద్యం సేవిస్తున్నారని, వారిపై కేసులు నమోదు చేస్తామని అన్నారు.వాహనదారులు విధిగా హెల్మెట్ ను ధరించాలని తెలియజేశారు. వాహనదారులు రహదారి నిభందనలు కచ్చితంగా పాటించాలని, లేనిచో కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు.గ్రామాల్లో ఏమైనా అల్లర్లు , గొడవలు జరిగినా వెంటనే పోలీస్ స్టేషన్ నంబర్లు 8712685020 ఎస్సై ఫోన్ నంబర్ 8712685228 నంబరు కు సమాచారం అందించాలని కోరారు. చట్టాన్ని చుట్టంగా మార్చుకొని ఇష్టారాజ్యంగా వివరిస్తే కటకటాలు లెక్క పెట్టాల్సిందేనని వారు అన్నారు.

## పేదవాడి ఆకలి తీర్చడమే మా క్లబ్ అదృష్టం

- లయన్స్ క్లబ్ ప్రెసిడెంట్ బెజం ప్రేమ్ కుమార్




**కేసముద్రం, జనవరి 21 (నినాదం న్యూస్)**
కేసముద్రం లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో జరుగుతున్న హంగర్ రిలీఫ్ 21వ ప్రోగ్రాం కొల్లూరు శంకరయ్య కేసముద్రం స్టేషన్లో నిర్వహించడం జరిగింది. ఇట్టి కార్యక్రమం లో లయన్స్ క్లబ్ ప్రెసిడెంట్ బెజం ప్రేమ్ కుమార్ సెక్రటరీ పరంకుశం శ్రీహరి వ్యవస్థాపక అధ్యక్షులు డాక్టర్ కె చంద్రశేఖర్ ఫాస్ట్ జెడ్ సి ఎర్నం శ్రీరాములు ఫాస్ట్ ప్రెసిడెంట్ బోగోజు నాగేశ్వర చారి పాస్ట్ ట్రెజరర్ చింత కరుణాకర్ లయన్ మారం సమ్మిరెడ్డి ఫాస్ట్ ట్రెజరర్ లయన్ చీదరి ఆనంద్ లయన్ తంగళ్ళపల్లి భాస్కర్ లయన్ తాటికొండ రామారావు కొడకండ్ల ప్రభాకర్ లయన్ మడిపెద్ది వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

# హిందూ భక్తిని చాటుకున్న ముస్లీంలు

**కేసముద్రం, జనవరి 21 (నినాదం న్యూస్)**
అయోధ్యలో శ్రీరాముడి విగ్రహ ప్రాణ ప్రతిష్ట సందర్భంగా ఇనుగుర్తి మండల కేంద్రంలో శ్రీ లక్ష్మి నరసింహ స్వామీ దేవాలయ అర్చకులు టి.కృష్ణమాచార్యులు ఆధ్వర్యంలో ఇనుగుర్తి గ్రామం లోని పలు వీధుల్లో శ్రీరాముడి ఊరేగింపు కలదు. ఆ సమయంలో శ్రీరాముడి ఊరేగింపుకు ఉపయోగించనున్న పల్లకిని ఇనుగుర్తి గ్రామానికి చెందిన రబ్బానీ(లేట్)కుమారులైన ఇలియాస్, ఇంతియాజ్, రియాజ్‌లు తమ స్వంత ఖర్చులతో తయారు చేపించి పూజారి కృష్ణమాచార్యులు కి అందజేశారు. ఈ సందర్భంగా ఇలియాస్ మాట్లాడుతూ పల్లకి ని మేము అందజేసే అవకాశం రావడం ఆనందంగా ఉందని తెలిపారు.అందజేసిన రబ్బానీ కుటుంబాన్ని పూజారి కృష్ణమాచార్యులు తో పాటు గ్రామ పెద్దలు,గ్రామస్థులు అభినందిస్తూ మతాల కంటే మానవత్వం గొప్పదని



అభివర్ణించారు..ఈ కార్యక్రమంలో పూజారి కృష్ణమాచార్యులు, ఎంపిటిసి పింగిలి రజిత శ్రీనివాస్, వద్దిరాజు పెద్ద వెంకటేశ్వర్లు, పోతుల సంజీవరెడ్డి , నవనందుల శ్రీనివాస్ , బాలాజీ, ఇలియాస్ పదవతరగతి మిత్రులు ,పొన్నం కవిత ,జడల యాకేష్ ,శ్రీరామ్ చందర్ తదితరులు పాల్గొన్నారు.

## ఆలయ పరిసరాలను శుభ్రం చేసిన బీజేపీ నాయకులు



**పరకాల, జనవరి 21 (నినాదం న్యూస్)**
అయోధ్యలోని రామ మందిరంలో బాల రాముని విగ్రహ ప్రాణ ప్రతిష్ట సందర్భంగా భారత ప్రధానమంత్రి నరేంద్ర మోడీ పిలుపు మేరకు ఆదివారం బిజెపి పరకాల పట్టణ అధ్యక్షులు మార్త బిక్షపతి ఆధ్వర్యంలో పరకాల పట్టణంలోని శ్రీ చెన్నకేశవ స్వామి ఆలయ పరిసర ప్రాంతాలను బిజెపి నాయకులు శుద్ధి చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యులు డాక్టర్ సిరంగి సంతోష్ కుమార్, కాచం గురుప్రసాద్ ,జిల్లా ప్రధాన కార్యదర్శి ఆర్ పి జయంతి లాల్ , కార్యదర్శి ఎర్రం రామన్న ,మున్సిపల్ మాజీ చైర్మన్ మార్త రాజభద్రయ్య, సీనియర్ నాయకులు దుబాసి వెంకటస్వామి,తడుపునూరి నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

# స్నేహ రత్న అవార్డు అందుకున్న రమేష్

**కేసముద్రం, జనవరి 21 (నినాదం న్యూస్)**
నల్లగొండ జిల్లాలో పుడమి సాహితీ వేదిక సంస్థ వారు ఐదో వార్షికోత్సవంలో భాగంగా జిల్లా ప్రధాన ఆసుపత్రిలోని సంపూర్ణ సురక్ష కేంద్ర మేనేజర్ బానోతు రమేష్ కి సేవారత్న -2024 అవార్డు మేమంటతో తెలుగు అకాడమీ చైర్మన్ ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రం నందమూరి లక్ష్మీపార్వతి చేతుల మీదుగా సత్కరించడం జరిగింది. వారు హెచ్ఐవి ఎయిడ్స్ పట్ల నిత్యం సేవా కార్యక్రమాలు చేస్తున్నందుకు గాను వారి సేవలను గుర్తించి ఈ సంస్థ చైర్మన్ చిలుముల బాల్రెడ్డి ఎంపిక చెయ్యటం జరిగింది సంపూర్ణ సురక్ష కేంద్రం జిల్లా మేనేజర్ రమేష్ మాట్లాడుతూ సమాజంలో హెచ్ఐవి/ఎయిడ్స్ పట్ల సేవా కార్యక్రమాలు చేయుటకు నాకు మరింత బాధ్యతగా పెరిగిందని తెలియజేశారు ఇలాంటి సేవ కార్యక్రమాలు చేస్తున్న వారిని గుర్తించి ఇలా సన్మానించడం ద్వారా మరింత ఉత్సాహంతో రెట్టింపుగా పనిచేయడానికి దోహదపడతాయని ఇవే జీవితంలో గుర్తు



ఉంటాయని అన్నారు సమాజంలో సేవ చేస్తున్న వారికి ఇలా గుర్తించడం ద్వారా మరింత రెట్టింపు ఉత్సాహంతో సేవా కార్యక్రమాలు చేయుటకు ఇవే వారి ఆస్తులని తెలియజేయడం జరిగింది.

## అనుమతి లేకుండా అనాధికార నిర్మాణాలు చేపడితే కఠిన చర్యలు



**వరంగల్ జిల్లా ప్రతినిధి, జనవరి 21 (నినాదం న్యూస్)**
అనుమతి లేకుండా అనధికారిక నిర్మాణాలు చేస్తే నిబంధనల మేరకు కఠిన చర్యలు తీసుకుంటామని వరంగల్ మహా నగర పాలక సంస్థ సిటీ ప్లానర్ బానోతు వెంకన్న పేర్కొన్నారు. ఆదివారం ఉదయం గ్రేటర్ వరంగల్ పరిధిలోని ఎన్ ఎన్ నగర్,బి ఆర్ నగర్ లలో నాలాను అక్రమంగా ఆక్రమించుకొని నిర్మించిన ప్రహరీ గోడ, బేస్మెంట్ ను పట్టణ ప్రణాళిక అసిస్టెంట్ సిటీ ప్లానర్ శ్రీనివాస్ రెడ్డి ఆధ్వర్యంలో తొలగించడం జరిగినది. ఈ సందర్భంగా సిటీ ప్రాంతాల వెంకన్న మాట్లాడుతూ గ్రేటర్ వరంగల్ లో టి ఎస్ బి పాస్ లో అనుమతి పొందిన తదుపరి నిర్మాణాలు చేపట్టాలని అన్నారు. ఎఫ్టిఎల్ బఫర్ జోన్లలో, ప్రభుత్వ భూములను, నాలలను ఆక్రమించుకొని చేసిన అక్రమ నిర్మాణాలు తొలగించడంతోపాటు,మున్సిపల్ చట్టం ప్రకారం నిర్మాణ దారులపై కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో టిపిబిఓ అనిల్, పట్టణ ప్రణాళిక, డి ఆర్ ఎఫ్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# శ్రీసీతారాముల వారి శోభయాత్రను విజయవంతం చేయండి

**పరకాల, జనవరి 21 (నినాదం న్యూస్)**
పరకాల పట్టణ కేంద్రంలో హుజరాబాద్ రోడ్డు రామాలయం నుండి శ్రీ సీతారాముల వారి శోభాయాత్ర సోమవారం అయోధ్య రామయ్య విగ్రహ ప్రతిష్ట శుభ సందర్భంగా పరకాల పట్టణంలోని హుజురాబాద్‌రోడ్‌లో గల శ్రీ మహాలక్ష్మి, శ్రీ గోదాదేవి సమేత శ్రీ సీతారామచంద్రస్వామి దేవస్థానం నుండి ఉదయం ఎనిమిది గంటలకు శ్రీ సీతలక్ష్మణ సమేత శ్రీరామచంద్రమూర్తి రథ శోభాయాత్ర పరకాల పట్టణ ప్రధాన రహదారి గుండా విహరించి తిరిగి మధ్యాహ్నం 12 గంటలకు రామాలయం చేరుకుంటుంది. అనంతరం 12 గంటల నుండి 12:30 వరకు ఎల్ఈడి స్క్రీన్ ద్వారా అయోధ్య నుంచి ప్రత్యక్ష ప్రసారం భక్తులకు వీక్షించేటట్టు ఏర్పాటు చేయడం జరిగింది. అనంతరం మహా అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగిందని ఆలయ వ్యవస్థాపకులు చిట్టి రెడ్డి సమ్మక్క



మరియు వారి కుమారులు వెంకట్ రెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమానికి శ్రీ సీతారామ ఆంజనేయ స్వామి భక్తులు అధిక సంఖ్యలో హాజరై ఈ శోభాయాత్రను విజయవంతం చేయగలరని దేవస్థానం కమిటీ పిలుపునిచ్చారు.

## కాంతమ్మ సంవత్సరీకంలో పాల్గొన్న వర్ధన్నపేట ఎమ్మెల్యే నాగరాజు



**వరంగల్ జిల్లా ప్రతినిధి, జనవరి 21 (నినాదం న్యూస్)**
హనుమకొండ 56వ డివిజన్ పరిధిలోని ప్రగతినగర్ కాలనీ కి చెందిన కర్ర సమ్మీరెడ్డి తల్లి కర్ర కాంతమ్మ సంవత్సరీకంలో పాల్గొని చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించిన వర్ధన్నపేట శాసనసభ్యులు, మాజి ఐపిఎస్ అధికారి కేఆర్ నాగరాజు.ఈ కార్యక్రమంలో 56వ డివిజన్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కుటుంబ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.
బీఆర్ఎస్ నాయకులు కాంగ్రెస్ పార్టీలో భారీగా చేరికలు

## యాదవ సంఘం నూతన క్యాలెండర్ ఆవిష్కరించిన ఎస్సై వంశీధర్



**కేసముద్రం, జనవరి 21 (నినాదం న్యూస్)**
తెలంగాణ యాదవ మహాసభ కేసముద్రం మండల అధ్యక్షులు మేకల కాసు సాయి యాదవ్ ఆధ్వర్యంలో నూతన సంవత్సర క్యాలెండర్ ని ఆవిష్కరించిన ఎస్సై వంశీధర్ మరియు దంతాలపల్లి ఎస్సై రమేష్ బాబు మహబూబాద్ జిల్లా అధ్యక్షులు సూత్రపు రాజు యాదవ్, రాజు యాదవ్, మహబూబాద్ టి వై ఎస్ ఎఫ్ జిల్లా అధ్యక్షుడు రాకేష్ యాదవ్, మహబూబాబాద్ పట్టణ అధ్యక్షులు పెరుగు వేణు యాదవ్, రాకేష్ యాదవ్,తదితరులు పాల్గొన్నారు.

# కాషాయ ధ్వజాలను పట్టణ ప్రజలకు వితరణ

**పరకాల, జనవరి 21 (నినాదం న్యూస్)**
దేశ ప్రధాని నరేంద్ర మోడీ పిలుపు మేరకు పరకాల పట్టణ కేంద్రంలో రామ కార్యంగా పట్టణంలోని హిందు కుటుంబాలకు ఎర్రం రామ్మన్న సహకారంతో శ్రీ రామ జన్మ భూమి తీర్థ క్షేత్ర ట్రస్ట్ ఆధ్వర్యంలో ప్రతి ఇంటిపై కాషాయ జెండా ఎగరవేయాలని ఆలోచనతో ఇంటి ప్రతి కుటుంబానికి ఒక ధ్వజం వితరణ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే మొలుగూరి బిక్షపతి, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు డాక్టర్ సిరంగి సంతోష్ కుమార్, డాక్టర్ పెసరు విజయచందర్ రెడ్డి, కాచం గురుప్రసాద్ , దేవునూరి మేఘనాథ్, బెజ్జంకి పూర్ణ చారి ,గాజుల నిరంజన్ , సంఘ పురుషోత్తం , నగెళ్ళి రంజిత్ ,మున్సిపల్ మాజీ చైర్మన్ మార్త రాజ భద్రయ్య, సీనియర్ నాయకులు మారేడు కొండ భాస్కరాచారి, తడుపునూరి నాగరాజు, శ్రీరామ జన్మభూమి తీర్థ క్షేత్ర ట్రస్ట్



సభ్యులు కొడకండ్ల శ్రీకాంత్ , గండ్ర శ్రీనివాస్ రెడ్డి ,తదితరులు పాల్గొన్నారు.

## పార్టీ కండువా కప్పి పార్టీ లోకి ఆహ్వానించిన వర్ధన్నపేట ఎమ్మెల్యే



**వరంగల్ జిల్లా ప్రతినిధి, జనవరి 21 (నినాదం న్యూస్)**
హనుమకొండ సుబేదారి క్యాంప్ కార్యాలయం నందు హసన్ పర్తి మండల పరిధిలోని వంగపహాడ్ 2వ డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు పొన్నాల రఘు ఆధ్వర్యంలో బిఆర్ఎస్ పార్టీకి చెందిన పిఎసిఎస్ చైర్మన్ మేరుగు రాజేష్ వైస్ చైర్మన్రాజు వరికోలు రవి, జయపాల్ రెడ్డి, బిఆర్ఎస్ పార్టీ కాంటెస్ట్ జడ్పీటిసి మదన్ గౌడ్ ను కాంగ్రెస్ పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించిన వర్ధన్నపేట శాసనసభ్యులు కేఆర్ నాగరాజు. ఈ కార్యక్రమంలో హన్మకొండ జిల్లా కిసాన్ జిల్లా అధ్యక్షుడు పింగిలి వెంకట్రెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు తంగేళ్లపల్లి తిరుపతి, హసన్ పర్తి మండల అధ్యక్షుడు పోరెడ్డి మహేందర్ రెడ్డి, అనిల్ రెడ్డి, డివిజన్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

# గ్రామీణ ప్రాంతాల అభివృద్ధికి ప్రభుత్వ కృషి

- ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్

**చింతపల్లి, జనవరి 21 (నినాదం న్యూస్)**
గ్రామీణ ప్రాంతాల అభివృద్ధికి కృషి చేయడమే తమ ప్రభుత్వ లక్ష్యమని దేవరకొండ నియోజకవర్గ శాసనసభ్యులు నేనావత్ బాలునాయక్ అన్నారు. మండలంలోని తక్కళ్ళపల్లి, గొల్లపల్లి, రాయనిగూడెం,తీదేడు, దేన్య తండా గ్రామాలలో సిసి రోడ్ల నిర్మాణపనులకు శంకుస్థాపన,ప్రారంభ కార్యక్రమాలలో ఆదివారం ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా గొల్లపల్లి గ్రామంలో నూతనంగా నిర్మించిన గ్రామపంచాయతీ భవనాన్ని ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల



అభివృద్ధికి తమ ప్రభుత్వం చిత్తశుద్ధితో పనిచేస్తుందని అన్నారు. ఎన్నికల సమయంలో కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన ఆరు గ్యారెంటీలను గ్యారెంటీగా అమలు చేస్తామని ఆయన హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ కొండూరి భవాని పవన్ కుమార్, జడ్పిటిసి సభ్యురాలు కంకణాల ప్రవీణ వెంకటరెడ్డి, వైస్ ఎంపీపీ యాచారం యాదయ్య గౌడ్, సర్పంచులు దార్ల విశ్వనాథం రాటకొండ రుద్రమదేవి నరేంద్ర ప్రసాద్, ముద్దం సత్యమ్మ , కళమ్మ, ఎంపి టి సి. కుంభం శ్వేత శ్రీశైలం గౌడ్,డిసిసి ఉపాధ్యక్షుడు దొంతం సంజీవరెడ్డి, మాజీ ఎంపీపీ రవి, మాజీ జెడ్పిటిసి హరి నాయక్, ముద్దం రవీందర్ గౌడ్, కేశగోని రవీందర్ గౌడ్, బి. ఆర్ ఎస్. రాష్ట్ర నాయకులు కంకణాల వెంకట్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# మంచి పత్రికను ప్రజలు ఎల్లప్పుడూ ఆదరిస్తారు...


- నినాదం పత్రికకు ఎల్లప్పుడూ అండగా ఉంటా
- సూర్యాపేట జిల్లా ప్రెస్‌క్లబ్ అధ్యక్షులు కారంగుల అంజన్న గౌడ్

**కోదాడ, జనవరి 21 (నినాదం న్యూస్)**
గత కొంతకాలంగా పూర్తిస్థాయిలో పరిశీలన చేస్తున్నానని, నిష్పక్షపాతంగా వార్తల అందిస్తూ ప్రజా సమస్యలపై నినాదం దినపత్రిక నిరంతరం పోరాటం కొనసాగిస్తుందని, ఇదే స్ఫూర్తిని కొనసాగించాలని సూర్యాపేట జిల్లా ప్రెస్ క్లబ్ అధ్యక్షులు కారంగుల అంజన్న గౌడ్ అన్నారు. కోదాడ పట్టణంలో నినాదం దినపత్రిక 2024 క్యాలెండర్ ను ఆవిష్కరించి మాట్లాడారు...నిలువ నీడ లేక ఆర్థికంగా సతమతమవుతున్న కుటుంబాల యొక్క దినస్థితిని, వ్యాధుల బారిన పడి వైద్యం చేయించుకోలేని అభాగ్యులను నినాదం పత్రిక వెలుగులోకి తీసుకొని వచ్చి అక్షర రూపంలో వారికి బాసటగా నిలబడిందన్నారు. ప్రజా సమస్యలపై అనేక కథనాలను ప్రచురించిందని, భవిష్యత్తులో ఇంకా మంచి వార్త కథలను అందించాలని కోరారు. పత్రికా విలువలను పాటిస్తూ ప్రతి జర్నలిస్టు ముందుకు కొనసాగాలన్నారు. ఏ పార్టీకి మద్దతుగా లేకుండా ప్రజలకు , ప్రజా సమస్యలకు మద్దతుగా అక్షరముతో పోరాటం కొనసాగించాలన్నారు. జర్నలిజం కత్తి మీద సాములాంటిదని వ్యతిరేక వార్తలు రాసినప్పుడు నాయకుల నుండి దాడులు జరిగే అవకాశం ఉందని, బెదిరింపులకు పాల్పడతారని అటువంటి జర్నలిస్టులు ఎవరు ఇబ్బంది పడవద్దు అని వారికి అండగా నేను ఉంటానని ఆయన హామీ ఇచ్చారు. ఈ ఆవిష్కరణ కార్యక్రమంలో పత్రిక కోదాడ ఇన్చార్జి కొలిచలం నరేష్, టౌన్ రిపోర్టర్ సిరికొండ శ్రీనివాస్, జర్నలిస్టులు పగడాల వాసు ,గుడిమెట్ల రామకృష్ణ ఉన్నారు.



## అనుమతులు లేని ఆల్ఫోర్స్ కాలేజ్ హెూల్డింగ్స్‌లను తొలగించాలి

- టీజీవీపీ డిమాండ్



**నిజామాబాద్ ప్రతినిధి, జనవరి 21 (నినాదం న్యూస్)**
నిజామాబాద్ నగరంలోని బస్టాండ్ ప్రాంగణంలో అనుమతి లేకుండా వెలిసిన ఆల్ఫోర్స్ గ్రూప్ ఆఫ్ కాలేజ్ పై చర్యలు తీసుకోవాలని ఇప్పటికే టి జి వి పి ఆధ్వర్యంలో డి ఐ ఇ వినతి పత్రం అందజేశామన్నారు. దీనికి వెంటనే స్పందించిన పత్రిక ముఖంగా ఆల్ఫోన్స్ గ్రూప్ ఆఫ్ కాలేజీకి నిజామాబాదులో ఎటువంటి అనుమతులు లేవని స్పష్టం చేశారు. దాని ఆధారంగా ఆదివారము బస్టాండ్ ప్రాంగణంలో ఆల్ఫోర్స్ గ్రూప్ ఆఫ్ కాలేజ్ కి సంబంధించిన హెూల్డింగ్స్ ఉండడాన్ని (టి జి వి పి ) నాయకులు గమనించి బస్టాండ్ మేనేజర్ కు శనివారం డి ఐ ఇ ఓ చెప్పిన విషయాని ఆధారాలతో వినతి పత్రం అందజేశారు. బస్టాండ్ లో ఉన్నటువంటి అల్ఫోర్స్ కాలేజ్ హెూల్డింగ్స్ ని చూసి అమాయక ప్రజలు అడ్మిషన్స్ కి లక్షలో డబ్బు మోసపోయే అవకాశం ఉంది వాటిని వెంటనే తొలిగించాలి అని కొరగా దానికి మేనేజర్ సానుకూలంగా స్పందించి వాటిని తొలగిస్తామని హామీ ఇవ్వడం జరిగిందన్నారు. కార్యక్రమం లో జిల్లా అధ్యక్షులు బొబ్బిలి కళ్యాణ్ మరియు నగర అధ్యక్షులు అఖిల్ మరియు మహేష్ , వినీత్ తదితలరులు పాల్గొన్నారు.

## పలువురిని పరామర్శించిన రావుల



**వనపర్తి జిల్లా ప్రతినిధి, జనవరి 21 (నినాదం న్యూస్)**
ఇటీవల పోలిశెట్టి బ్రదర్స్ జర్నలిస్టు కుటుంబాన్ని మాజీ ఎంపీ రావుల చంద్రశేఖర్ రెడ్డి ఆదివారం రోజు పోలిశెట్టి సులోచనమ్మ అకాల మరణం చెందడంతో వారి కుటుంబాన్ని పరామర్శించారు అనంతరం ఇటీవల ఉన్నత చదువుల కోసం యునైటెడ్ స్టేట్స్ వెళ్ళి మరణించిన గట్టు.దినేష్ తల్లితండ్రులు గట్టు.లావణ్య వెంకన్న దంపతులను కుటుంబ సభ్యులను పరామర్శించి తీవ్ర సంతాపంతెలిపారు.ఏకైక కుమారుణ్ణి కోల్పోవడం దురదృష్టకరం అని ఆ లోటు పుడ్చలేనిది అని అన్నారు.మనో నిబ్బరంతో వుండాలని ఇంకా ఏమైనా అమెరికాలో ఫార్మాలిటీస్ ఉన్న తాను సహాయ పడతానని అన్నారు.అనంతరం పోల్‌శెట్టి బ్రదర్స్ అమ్మ సులోచనమ్మ మరణం పట్ల సంతాపం తెలిపి పరామర్శించారు. గంధం. బాలపీరు చెల్లెలు బాలకృష్ణమ్మ మృతి నన్ను బాధించింది అని అన్నారు.కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు.అనంతరం మాజీ సర్పంచ్ రాజశేఖర్ గౌడ్ అబ్బాయి రేవంత్ గౌడ్ ప్రమాదానికి గురైన విషయం తెలుసుకున్న రావుల వారిని పరామర్శించారు.రావుల చంద్రశేఖరరెడ్డి వెంట చైర్మన్ లోక్ నాథ్ రెడ్డి,వైస్ చైర్మన్ వాకిటి. శ్రీధర్ మీడియా కన్వీనర్ నందిమల్ల.అశోక్ ,పాకనాటి.కృష్ణ, బీచుపల్లీ యాదవ్, నందిమల్ల.రమేష్, ఎం. డి గౌస్,సయ్యద్. జెమీల్,ఫజల్,ఖాదర్,బాలు నాయుడు, గంధం నాగరాజు, మాజీ కౌన్సిలర్ ఇందిరమ్మ తదితరులు ఉన్నారు. పరామర్శించిన వారిలో సీనియర్ జర్నలిస్టులు మల్యాల బాలస్వామి నిరంజన్ శ్రీనివాసులు జ్ఞానేశ్వర్ రమేష్ భాను పూరి సురేష్ శెట్టి తదితరులు పాల్గొన్నారు.

## అయోధ్య రామ సీత సహిత రామ మందిరం వేసి ఆహ్వానం



**వరంగల్ జిల్లా ప్రతినిధి, జనవరి 21 (నినాదం న్యూస్)**
గ్రేటర్ వరంగల్ మున్సిపాలిటీ కార్పొరేషన్ పరిధిలోని వరంగల్ 40వ డివిజన్ కరీమాబాదులో అయోధ్యలో శ్రీరాముని యొక్క బాల రాముని ప్రతిష్టాపన పురస్కరించుకొని కివి పాఠశాలలో అందంగా రంగవల్లులతో అయోధ్య రామ సీత సహిత రామ మందిరం వేసి ఆహ్వానం పలికారు. ఈ కార్యక్రమం లో పాఠశాల ప్రిన్సిపల్ దాసి సతీష్ మూర్తి, వైస్ ప్రిన్సిపల్ అన్న దేవర ప్రవీణ్ కుమార్,పాఠశాల డైరెక్టర్ దాసి రజని,విద్యార్థులకు రామ మందిర విశిష్టను విద్యార్థినీ, విద్యార్థులకు తెలియచేశారు. అందమైన రంగ వల్లులను వేసిన ఉపద్యాయినులు స్వాతి ,రంజిత, 9వ తరగతి విద్యార్థులను అభినందించారు.

## పల్లె దవాఖానాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలి

- ఎమ్మెల్యే, బాలు నాయక్



**చింతపల్లి, జనవరి 21 (నినాదం న్యూస్)**
ప్రజా సంక్షేమం కోసం ప్రభుత్వం ఏర్పాటుచేసిన పల్లె దవాఖానాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని స్థానిక ఎమ్మెల్యే నేనావత్ బాలునాయక్ అన్నారు. మండలంలోని తీదేడు గ్రామంలో నిర్మించిన పల్లె దవాఖానా భవనాన్ని ఆదివారం ఆయన ప్రారంభించారు .ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామీణ ప్రాంత పేద ప్రజలకు పల్లె దవాఖానాలు ఎంతో ఉపయోగ పడతాయని అన్నారు. పల్లె దవాఖానాలో ఆసుపత్రి సిబ్బందితో పాటు, మందులు ఎల్లప్పుడూ అందుబాటులో ఉండాలని ఆయన ఆదేశించారు. దవాఖానాకు ప్రహరీ గోడ నిర్మాణం కోసం నిధులు మంజూరు చేస్తానని ఆయన హామీ ఇచ్చారు. అంతకుముందు ఆయన గ్రామంలో అండర్ గ్రౌండ్ డ్రైనేజీ నిర్మాణం కోసం శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపి పి. కొండూరు భవాని పవన్ కుమార్,స్థానిక సర్పంచ్ కాయితి జితెందర్ రెడ్డి , వైస్ ఎంపీపీ యాచారం యాదయ్య గౌడ్,డిప్యూటీ డిఎంహెచ్ఓ కృష్ణకుమారి, స్థానిక వైద్యాధికారి శ్రీదేవి, టిఎస్ఎంఎస్ఐడిసి. డి ఇ ఇ.లోఖీ లాల్ , ఎంపిడిఓ.రాజు, ఇంజనీర్ లు జీవన్ సింగ్,ఎండి. అబ్దుల్ ముక్తదీర్ , మాల్ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ దొంతం సంజీవరెడ్డి, నాయకులు కొండూరు పవన్ కుమార్, డి శ్రీనివాస్ యాదవ్, అంగిరేకుల గోవర్ధన్, అడ్వకేట్ కొర్ర రామ్ సింగ్ నాయక్, హరి నాయక్, శక్రు నాయక్ , పోల అశోక్ గౌడ్, కొర్వి గిరి ,భాస్కర్, కాంట్రాక్టర్ లాలూ నాయక్,తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీకి ప్రజలే గుణ పాఠం చెబుతారు

- బడుగుల లింగయ్య యాదవ్

**సూర్యాపేట జిల్లా ప్రతినిధి, జనవరి 21 (నినాదం న్యూస్)**
కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలను నెరవేర్చకపోతే ప్రజలు బుద్ధి చెప్పే సమయం ఆసన్నమైనదని రాజ్యసభ సభ్యుడు బడుగుల లింగయ్య యాదవ్ అన్నారు. ఆదివారం జిల్లా పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ దేశంలోనే మొదటి స్థానంలో నిలబెట్టిన ఉద్యమ నాయకుడిని దూషించడం సరికాదని రేవంత్ రెడ్డి భాష మార్చుకోవాలని హెచ్చరించారు. కాంగ్రెస్ పార్టీ హామీలు 420 హామీ లని విమర్శించారు. జనవరి 22వ తేదీన



హైదరాబాద్ తెలంగాణ భవన్ లో జరిగే నల్లగొండ నియోజక వర్గం స్థాయి టిఆర్ఎస్ పార్టీ సమీక్ష సమావేశానికి టిఆర్ఎస్ పార్టీ నాయకులు పెద్ద సంఖ్యలో పాల్గొనాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో పార్టీ రాష్ట్ర కార్యదర్శి వై వెంకటేశ్వర్లు, పెన్ పహాడ్ ఎంపీపీ నెమ్మాది బిక్షం, జిల్లా నాయకులు బండారు రాజా, పాల్గొన్నారు.

## మంత్రి పొన్నంకు ధన్యవాదాలు..

- ఆలయ ఈవో కిషన్ రావు



**భీమదేవరపల్లి, జనవరి 21 (నినాదం న్యూస్)**
ఉత్తర తెలంగాణలో ప్రసిద్ధిగాంచిన హనుమకొండ జిల్లా భీమదేవరపల్లిమండలం లోని కొత్తకొండ శ్రీ వీరభద్ర స్వామి 2024 సంక్రాంతి జాతర బ్రహ్మోత్సవాలు విజయవంతంగా పూర్తయినందున బ్రహ్మోత్సవ కార్యక్రమాలను, భక్తుల సౌకర్యాలను ప్రత్యేక దృష్టితో సమీక్షించి తన సహాయ సహకారాలను అందించిన తెలంగాణ రాష్ట్ర రవాణా,బీసీ సంక్షేమ శాఖా మంత్రి హుస్నాబాద్ శాసన సభ్యులు పొన్నం ప్రభాకర్ గౌడ్ కి ఆలయ ఈఓ పి.కిషన్ రావు దేవాలయం తరపున శ్రీ స్వామివారి ఫోటో,తీర్థ ప్రసాదాలు అందజేశారు కొత్తకొండ దేవస్థాన అర్చకులు వేద ఆశీర్వచనం అందించారు.

## శ్రీరామ కృష్ణ విద్యానికేతన్ ఆధ్యాత్మిక శోభయాత్రలో ఎమ్మెల్యే ధన్‌పాల్

**నిజామాబాద్ ప్రతినిధి, జనవరి 21 (నినాదం న్యూస్)**
అయోధ్య రామమందిర విగ్రహ ప్రాణ ప్రతిష్ట మహెూత్సవం సందర్భంగా శ్రీ రామకృష్ణ విద్యానికేతన్ హై స్కూల్ వారు ఆధ్యాత్మిక, ధార్మిక శోభయాత్రను నిర్వహించడం జరిగింది, ముఖ్య అతిధిగా పాల్గొన్న ధన్ పాల్ సూర్యనారాయణ మాట్లాడుతూ రాముని యొక్క జీవితం సమస్త మానవాళికి ఆదర్శం అని, చిన్నప్పటినుండే పిల్లలకు మన సంస్కృతి, సంప్రదాయాలను నేర్పించాలని, విద్యతో పాటు రామాయణం, మహాభారతం, వంటి సారాంశాలను పిల్లలకు బోధించాలని, పిల్లలో ఆధ్యాత్మిక, దైవ భావన పెంపొందే విధంగా మంచి లక్షణాలు అలవాటు చేయాలని సూచిస్తూ



రామునిసీత, లక్ష్మణుని, హనుమంతు వేశాధారణలో ఉన్న పిల్లతో సరదాగా ఫోటో దిగారు. ఈ కార్యక్రమంలో స్కూల్ ప్రిన్సిపాల్ శశిరేఖ, ఉపాధ్యాయులు శ్రీనివాస్, మధుసూదన్,బిజెపి జిల్లా ఉప అధ్యక్షులు నాగోళ్ళ లక్ష్మి నారాయణ, కార్పొరేటర్ ఇల్లేందుల మమతా ప్రభాకర్, పార్శి రాజు,మఠం పవన్, హరీష్ రెడ్డి, భాస్కర్,సాయి కృష్ణ, స్కూల్ సిబ్బంది పాల్గొన్నారు.

## వేం నరేందర్ రెడ్డిని కలిసి శుభాకాంక్షలు తెలిపిన కాంగ్రెస్ నాయకులు

**కేసముద్రం, జనవరి 21 (నినాదం న్యూస్)**



ఆదివారం గచ్చిబౌలిలోని రోలింగ్ హిల్స్ లో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి ప్రభుత్వ సలహాదారునిగా నియమించబడిన వేం నరేందర్ రెడ్డి ని మర్యాద పూర్వకంగా కలిసి శు భాకాంక్షలు తెలిపారు మహబూబాబాద్ కేసముద్రం నెల్లికుదురు మండల కాంగ్రెస్ నాయకులు గణపురం అంజయ్య, గంట సంజీవ రెడ్డి, ఎదళ్ళ యాదవరెడ్డి,హెచ్ వెంకటేశ్వర్లు,యూత్ నాయకులు కొంతం శరత్ పటేల్.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం క్యాబినెట్ హెూదాలో నరేందర్ రెడ్డి కి సముచితమైన స్థానం కల్పించడం పట్ల హర్షం వ్యక్తం చేశారు.

## తెలుగు సాహిత్యాన్ని విద్యార్థులకు పరిచయం చేయాలి

**కోదాడ, జనవరి 21 (నినాదం న్యూస్)**
కొత్తగూడెం చిల్డ్రన్స్ కల్చరల్ సొసైటీ జనవరి 20, 21 తేదీలలో రెండు రోజులపాటు నిర్వహించిన 'కథా కవితా కార్యశాల విజయవంతంగా ముగిసింది. ఈ కార్యక్రమానికి 8 మంది తేజ విద్యాలయ విద్యార్థులు మరియు తెలుగు అధ్యాపకులు శ్రీనివాస్ , సిరికొండ అనూష పాల్గొన్నారు. ఈ కార్యశాలలో, కిలారి స్వర్ణ, కట్టుకోజుల రమేష్, ఏలే, శిరంశెట్టి కాంతారావు, భగవంతం మొదలగు వర్ధమాన కవులు, కథకులు పాల్గొని వివిధ పాఠశాలలకు చెందిన 350మంది విద్యార్థులను వారి ఆసక్తులకు అనుగుణంగా కథా జట్లు, కవితా జట్లుగా విభజించి కథా, కవితా రచనలలో పాటించవలసిన మెలకువలను తెలియజేశారు. తెలుగు భాష గొప్పతనం మీద వక్తలు మాట్లాడారు. ఈ కార్యశాల నిస్సందేహంగా చిన్నారుల మనోఫలకాలపై చెరగని ముద్రవేస్తుందని చెప్పగలం.దీని ఫలాలు నెమ్మది, నెమ్మదిగా కనిపిస్తాయి.ఈ కార్యశాలలో పాల్గొన్న విద్యార్థులు ప్రధానంగా తెలుగు భాషపై మరింత అభిమానాన్ని కనబరుస్తూ,ఇష్టంగా పుస్తక పఠనం చేయటం అలవర్చుకుంటారు అని కొత్త గూడెం క్లబ్ కన్వీనర్ డాక్టర్ రమేష్ బాబు గారు పేర్కొన్నారు. ఇతర కవులు మాట్లాడుతూ తెలుగు పద సంపదను అభివృద్ధిపరుచుకుంటున్నారు.పాఠాలలోని,వివిధ పత్రికలలోని, పుస్తకాలలోని కవితలు, కథలను ప్రత్యేక శ్రద్ధతో పరిశీలించి ఆయా రచనలలోని నిగూఢ అర్థాన్ని అవగాహన



చేసుకుంటారు. సమాజాన్ని, ప్రకృతిని నిశితంగాపరిశీలిస్తారు, తాము నేర్చిన జ్ఞానంతో కథా రచనలు, కవితా రచనలు చేయటానికి ప్రయత్నిస్తారు. అన్ని అంశాల్లో సృజనను జోడిస్తారు. ఈ ప్రక్రియలో విద్యార్థులలోని సృజనాత్మకత వెలికివస్తుంది. ఇది వారికి విశాల ఆలోచనా దృక్పథాన్ని నేర్పుతుంది. వారు తమకు తారసపడిన సమస్యలకు,సంఘటనలకు కలంతో తమదైన శైలిలో స్పందించటం జరుగుతుందని చెప్పారు.

## ర్యాలీని జయప్రదం చేయాలి

**కోదాడ, జనవరి 21 (నినాదం న్యూస్)**



మునగాల అమరవీరుల స్మారక భవనంలో కేంద్ర ప్రభుత్వ రైతు కార్మిక ప్రజా వ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా ఈనెల 26న కోదాడలో జరుగు ట్రాక్టర్లు సైకిల్ మోటార్ల ర్యాలీని జయప్రదం చేయాలని జిల్లా రైతు సంఘం ఉపాధ్యక్షులు మేదరమెట్ల వెంకటేశ్వరరావు అన్నారు. శనివారం మునగాల మండల కేంద్రంలో విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ...కేంద్ర ప్రభుత్వం గత ఎన్నికలకు ముందు ఇచ్చిన స్వామినాథన్ కమిటీ సిఫారసుల ప్రకారము వరి ధాన్యానికి క్వింటాలుకు 3500 ఇస్తామని చెప్పి అట్లాగే నిరుద్యోగులకు సంవత్సరానికి రెండు కోట్ల ఉద్యోగాలు ఇస్తామని చెప్పి అధికారంలోకి రాగానే నేటికీ అమలు పరచలేదన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా రైతు సంఘం ఉపాధ్యక్షులు దేవరం వెంకట్ రెడ్డి మండల రైతు సంఘం అధ్యక్షులు చంద్రయ్య కౌలు రైతు సంఘం రాష్ట్ర కమిటీ సభ్యులు షేక్ సైదా వ్యవసాయ కార్మిక సంఘం మండల అధ్యక్ష కార్యదర్శులు ఆరే రామకృష్ణారెడ్డి సోమపంగు జానయ్య సిఐటియు మండల కార్యదర్శి బచ్చలకూరి స్వరాజ్యం డివైఎఫ్ఐ జిల్లా కమిటీ సభ్యులు ఒట్టేపు చిన్న సైజులు తదితరులు పాల్గొన్నారు.

# జర్నలిస్టులకు వృత్తితో పాటు క్రీడలు ఎంతో అవసరం

- అర్బన్ ఎమ్మెల్యే దన్ పాల్ సూర్యనారాయణ గుప్తా

**నిజామాబాద్ ప్రతినిధి, జనవరి 21 (నినాదం న్యూస్)**
జర్నలిస్టులకు క్రీడలు ఎంతో అవసరం అనే నిజామాబాద్ అర్బన్ ఎమ్మెల్యే దన్ పాల్ సూర్యనారాయణ గుప్తా అన్నారు. ఈ మేరకు ఆదివారం నిజామాబాద్ పోలీస్ పరేడ్ మైదానంలో గంగా టీం వర్సెస్ హరిద్ర టీం మధ్యలో ఫైనల్ మ్యాచ్ ఉదయం జరగగా ప్రారంభ కార్యక్రమానికి నిజామాబాద్ అర్బన్ ఎమ్మెల్యే దన్ పాల్ సూర్యనారాయణ గుప్తా ముఖ్యఅతిథిగా హాజరై క్రీడలను ప్రారంభించారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథిగా హాజరైన నిజామాబాద్ అర్బన్ ఎమ్మెల్యే ధనపాల్ సూర్యనారాయణ గుప్త క్రీడా పోటీలను ప్రారంభించి క్రీడాకారులను పరిచయం చేసుకున్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ విధి నిర్వహణలో నిత్యం మానసిక ఒత్తిడికి గురయ్యే జర్నలిస్టులకు క్రీడలు ఎంతో అవసరమని అన్నారు. నిజామాబాద్ ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో రిపబ్లిక్ డే పురస్కరించుకుని నిర్వహిస్తున్న స్పోర్ట్స్ మీట్ లో భాగంగా



క్రికెట్ పోలీస్ పరేడ్ మైదానంలో రెండు రోజుల పాటు జర్గిన క్రికెట్ టోర్నమెంట్ లో ఆయన కాసేపు క్రికెట్ ఆడారు. ప్రతి ఏటా రెండు సార్లు స్పోర్ట్స్ మీట్స్ నిర్వహించడం అభినంద నీయమని అన్నారు. మానసికంగా ఒత్తిడి ని అధిగమించేందుకు శారీరక శ్రమ దృఢత్వం అవసరమని సూచించారు. క్రీడలతో మానసిక ప్రశాంతత చేకూరుతుందని చెప్పారు. జర్నలిస్టులు క్రీడా స్ఫూర్తిని ఛాటాలన్నారు. మొదటి రోజు మూడు లీగ్ మ్యాచ్ లు జరుగగా రెండు జట్లు ఫైనల్ కు అర్హత సాధించాయి. గంగా టీం వర్సెస్ హరిద్ర టీం పోటీ పడగా మొదట క్రీడాకారుల సమక్షంలో హరిద్ర టిమ్ టాస్ గెలిచి బ్యాటింగ్ ఎంచుకుంది. నిర్ణీత 12 ఓవర్లలో 98 పరుగులు చేసింది. గంగా టింకు లక్ష చేదనగా 99 పరుగులు ఇచ్చారు. అనంతరం బ్యాటింగ్లో దిగిన గంగా టీం నిర్ణిత 12వ వార్డులో 98 పరుగులు చేసి డ్రాగ మ్యాచ్ కొనసాగింది. అనంతరం ఎంపైర్లు క్రికెట్ టీం ఇన్చార్జిలు కలిసి సూపర్ ఓవర్గా చేస్తూ మ్యాచును ప్రారంభించారు. మొదట గంగా టీం బ్యాటింగ్ చేయగా సూపర్ ఓవర్లో ఆరు బాలల్లో 10 రెండ్లు చేసి పదకొండురంగలను టార్గెట్ ఇచ్చారు. నిర్ణీత సూపర్ ఓవర్లో హరిద్ర టీం నాలుగు బాళ్లలో లక్ష్యాన్ని చేదించి విజయం సాధించింది. ఈ కార్యక్రమంలో ప్రెస్ క్లబ్ అధ్యక్ష కార్యదర్శులు రామకృష్ణ, శేఖర్ లతో పాటు క్రికెట్ పోటీల నిర్వాహకులు జెట్టి గోవిందరాజు, మహిపాల్, సీనియర్ జర్నలిస్టులు జర్నలిస్టు సంఘాల నాయకులు పాల్గొన్నారు.

# బీఆర్ఎస్ పార్టీది ముగిసిన అధ్యాయం

- కేంద్రంలో కూడా ప్రజాపాలన కావాలని ప్రజలు కోరుకుంటున్నారు
- ఇక నుండి ఏఎన్నికలైనా కాంగ్రెస్ పార్టీదే విజయం
- కరెంట్ బిల్లుల పై కేటిఆర్ మాట్లాడిన దాన్ని తీవ్రంగా ఖండిస్తున్నాం
- ప్రజలు కర్రుకాల్చి వాత పెట్టినా పొగరు మాటలు మాట్లాడుతున్నారు
- ఒక్క అభివృద్ధి పని చేయకుండా బిజెపి నాయకులు ఏ ముఖం పెట్టుకొని ఓట్లు అడుగుతారు
- నగర కాంగ్రెస్ అధ్యక్షుడు కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి



**కరీంనగర్, జనవరి 21 (నినాదం న్యూస్)**
కాంగ్రెస్ సర్కార్ ఏర్పడక ముందే ప్రజలకు స్పష్టంగా కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం ఏర్పడిన నాటి నుండి వంద రోజులలో ఆరు గ్యారంటీలను అమలు చేస్తామని చెప్పి ఓట్లు అడిగిందని ప్రభుత్వం ఏర్పడి నలభై అయిదు రోజులు కూడా కాలేదు కేటిఆర్ కరెంట్ బిల్లులు కట్టకండి బిల్లులు సోనియా గాంధీకి పంపండి అని మాట్లాడిన మాటలను నగర కాంగ్రెస్ అధ్యక్షుడు కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి తీవ్రంగా ఖండించారు.నగర కాంగ్రెస్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ, ప్రజలు కర్రు కాల్చి వాత పెట్టినా కేటిఆర్ కు పొగరు తగ్గలేదని గంగులకమలాకర్ ఇంకా పగటి కలలు కంటున్నట్టు న్నాడని బిఆర్ఎస్ పార్టీ ది ఇక ముగిసిన అధ్యాయమే అని నరేందర్ రెడ్డి ఎద్దేవా చేశారు.రాబోయే పార్లమెంట్ ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ భారీ మెజారిటీ తో గెలువ బోతుందని కేంద్రంలో కూడా ప్రజా పాలన కావాలని ప్రజలు కోరుకుంటున్నారని అన్నారు.సర్క్యూట్ గెస్ట్ హౌజ్ నిర్మాణంలో జరిగిన అవకతవకలపై విచారణ జరుగుతోందని గత పది సంవత్సరాలుగా గంగుల కమలాకర్ ఇష్టారాజ్యంగా వ్యవహరించాడని నిబంధనలకు విరుద్ధంగా పని చేసిన అధికారులు కాంట్రాక్టర్లు బలికాక తప్పదని నరేందర్ రెడ్డి అన్నారు.ఇక్కడి ప్రజల అవసరాలు అభివృద్ధి పై అవగాహన ఉన్న నాయకులు పొన్నం ప్రభాకర్,శ్రీధర్ బాబులు మంత్రులుగా ఉన్నారని సీనియర్ నాయకులు ఉత్తమ్ కుమార్ రెడ్డి ఉమ్మడి జిల్లా ఇంఛార్జి మంత్రి గా ఉన్నారని వీరి నాయకత్వంలో అభివృద్ధితో పాటు గతంలో జరిగిన అవినీతిపై విచారణ జరుగుతోందని నరేందర్ రెడ్డి పేర్కొన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో ఆరు గ్యారంటీలను అమలు పరచడం ఖాయమని రాబోయే పార్లమెంట్ ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ భారీ మెజారిటీతో గెలిచి తీరుతుందని నరేందర్ రెడ్డి అన్నారు.గత కొన్ని సంవత్సరాలుగా బిఆర్ఎస్ నాయకుల అండదండలతో కరీంనగర్ చుట్టూ భూములు కబ్జాలకు గురి అయ్యాయని కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చింది కాబట్టి కబ్జాలకు పాల్పడ్డ వారి గుండెల్లో రైళ్లు పరుగెడుతున్నాయని మంత్రి పొన్నం ప్రభాకర్ కూడా స్పష్టంగా కబ్జాలకు ఎవరు పాల్పడ్డా కేసులు ఎదుర్కోక తప్పదని చెప్పారని ఆయన అన్నారు.ఈ కార్యక్రమంలో ఎండి తాజ్,కొరివి అరుణ్ కుమార్,శ్రవణ్ నాయక్,అబ్దుల్ రెహమాన్,ముదిగంటి అనిల్,గుండాటి శ్రీనివాస్ రెడ్డి,ముక్క భాస్కర్,జీడి రమేష్,ఆమెర్,మహమ్మద్ భారీ,బషీర్,కీర్తి కుమార్,సిరాజొద్దిన్,ఇమ్రాన్ తదితరులు పాల్గొన్నారు.

## జాతీయ కబడ్డీ పోటీలకు ఎంపికైన క్రీడాకారిణిని అభినందించిన సంజయ్ కుమార్



**జగిత్యాల, జనవరి 21 (నినాదం న్యూస్)**
జగిత్యాల పట్టణానికి చెందిన వేముల శాన్వి ఎస్ జి ఎఫ్ అండర్ 14 బాలికల కబడ్డీ లో జాతీయ స్థాయి కబడ్డీ పోటీలకు ఎంపికై ఈనెల 28వ తేదీ నుండి ఆంధ్రప్రదేశ్ లో జరిగే జాతీయ కబడ్డీ పోటీలకు తెలంగాణ రాష్ట్రం తరఫున ప్రాతినిధ్యం వహిస్తుంది. ఈ మేరకు ఆదివారం జగిత్యాల ఎమ్మెల్యే క్వార్టర్స్ లో ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్ ను మర్యాదపూర్వకంగా కలువగా శాన్విని జగిత్యాల జిల్లా కబడ్డీ అసోసియేషన్ అధ్యక్షులు జగిత్యాల ఎమ్మెల్యే సంజయ్ కుమార్ అభినందించారు. ఈ కార్యక్రమంలో జగిత్యాల జిల్లా కబడ్డీ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి ఆరే తిరుపతి పాల్గొన్నారు.

## ఎన్నారైని కలిసిన ఎమ్మెల్యే



**జగిత్యాల, జనవరి 21 (నినాదం న్యూస్)**
జిల్లా కేంద్రమైన జగిత్యాల పట్టణంలోని రాం బజార్ కు చెందిన ఎన్నారై 26 దేశాల్లో 50 వేల మంది ఉద్యోగులు కలిగి ఉన్న అప్లైడ్ మెటీరియల్స్ సంస్థకు వైస్ ప్రెసిడెంట్ అయిన నలుమాసు ఓంకార్ జగిత్యాలకు రాగా, వారిని ఆదివారం జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్ మర్యాద పూర్వకంగా కలిసి అల్పాహార కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వర్తమాన అంశాలపై చర్చించినారు.ఈ కార్యక్రమంలో జగిత్యాల పట్టణ వైశ్య సంఘం అధ్యక్షులు మంచాల కృష్ణ ,బట్టు శ్యామ్ సుందర్, నలుమాసు రామ్ మనోహర్, రాచకొండ నరేందర్, జిడిగే పురుషోత్తం, గట్టు వామన్ తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్ర అభివృద్ధి మోడీతోనే సాధ్యం

- బిజెపిలోకి కొనసాగుతున్న వలసలు
- కమలం గూటికి పెద్దపల్లి ఉపసర్పంచ్



**జమ్మికుంట, జనవరి 21 (నినాదం న్యూస్)**
జమ్మికుంట మండలం పెద్దంపల్లి గ్రామ ఉపసర్పంచ్ గూడూరు శ్రీనివాస్ రెడ్డి ఈరోజు బిజెపి జాతీయ ప్రధాన కార్యదర్శి కరీంనగర్ పార్లమెంట్ సభ్యులు బండి సంజయ్ కుమార్, జిల్లా అధ్యక్షులు గంగాడి కృష్ణారెడ్డి, హుజురాబాద్ నియోజకవర్గ కన్వీనర్ మాడ గౌతమ్ రెడ్డి ఆధ్వర్యంలో బిజెపిలో చేరారు. వీరికి బండి సంజయ్ పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. రాబోయే రోజుల్లో పార్టీ పటిష్టత కోసం పనిచేయాలని బండి సంజయ్ శ్రీనివాస్ రెడ్డికి సూచించారు. ఈ సందర్భంగా గూడూరు శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ గతంలో భారతీయ జనతా పార్టీ క్రియాశీల కార్యకర్తగా, జమ్మికుంట మండల అధ్యక్షులుగా 2 పర్యాయాలు (5 సంవత్సరాలు) పనిచేసి 2021లో కొన్ని పరిస్థితుల కారణంగా టిఆర్ఎస్ లో చేయడం జరిగిందని, కానీ ఆ పార్టీ సిద్ధాంతం, నాయకుల వ్యవహార శైలి నచ్చక ఇన్ని రోజులు రాజకీయాలకు దూరంగా ఉన్నానని తెలిపారు. నరేంద్ర మోడీ ప్రభుత్వం మరోసారి దేశంలో అధికారంలోకి రావలసిన ఆవశ్యకత ఉందని భావించి బిజెపిలో చేరుతున్నానని అన్నారు. అయోధ్యలో రామ మందిర నిర్మాణం కోసం గతంలో బాబ్రీ మసీదు కూల్చే సమయంలో అయోధ్యకు వెళ్లి వారం రోజులు జైలు జీవితం గడపానని తెలియజేసారు. ఈ రోజు నన్ను పార్టీలోకి ఆహ్వానించిన ఎంపీ బండి సంజయ్ కుమార్ కి, జిల్లా అధ్యక్షులు గంగాడి కృష్ణారెడ్డికి, హుజురాబాద్ నియోజకవర్గ కన్వీనర్ మాడ గౌతమ్ రెడ్డి కి ధన్యవాదాలు తెలిపారు.

## జూపాక రెడ్డి సంఘం అధ్యక్షులుగా రూపురెడ్డి గోవర్ధన్ రెడ్డి ఏకగ్రీవ ఎన్నిక

**జమ్మికుంట, జనవరి 21 (నినాదం న్యూస్)**



హుజురాబాద్ మండలం జూపాక గ్రామంలో ఆదివారం రోజున రెడ్డి సంఘం ఆధ్వర్యంలో జరిగినటువంటి ఎలక్షన్లలో రూపురెడ్డి గోవర్ధన్ రెడ్డిని జూపాక రెడ్డి సంఘం అధ్యక్షులుగా ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు ఉపాధ్యక్షులు మహేందర్ రెడ్డి, కార్యదర్శిగా పింగిలి నారాయణరెడ్డి, కోశాధికారిగా నందికొండ నరసింహారెడ్డి, కార్యవర్గ సభ్యులు బోద్దిరెడ్డి సమ్మిరెడ్డి, బోద్దిరెడ్డి ప్రతాపరెడ్డి, మిల్కూరు మల్లారెడ్డి కమిటీని ఎన్నుకున్నామని రెడ్డి సభ్యులు తెలిపారు విరి నియామకం పట్ల మండల నాయకులు జిల్లా నాయకులు వర్షం వ్యక్తం చేశారు.

## అభయాంజనేయస్వామి దేవాలయంలో దేవాలయ శుద్ధి



**కరీంనగర్, జనవరి 21 (నినాదం న్యూస్)**
సోమవారం రోజున అయోధ్యలో బాల రాముడు విగ్రహం ప్రతిష్ట సందర్భంగా ఆదివారం రోజున లక్ష్మీ నగర్ అభయాంజనేయ స్వామి దేవాలయంలో దేవాలయ శుద్ధి కార్యక్రమం చేయడము జరిగింది. దేవాలయం కమిటీ అధ్యక్షులు ఆడెపు కమలాకర్ శుద్ధి చేసి,ఈ సందర్భంగా మాట్లాడుతూ,సోమవారం రోజున బాల రాముని ప్రతిష్ట సందర్భంగా ప్రతి ఒక్కరు వారి ఇంటి లోపల ఐదు దీపాలు వెలిగించాలని విధిగా దేవాలయాలు దర్శించుకోవాలని కోరారు.ఈ కార్యక్రమమునకు ఆలయ కమిటీ బాధ్యులు ఆడెపు కమలాకర్, వేముల వెంకన్న, కటకం చంద్రయ్య, కటకం కనకయ్య, అనిత, అనసూయ, రాజేశ్వరి, గురు చరణ్, కార్యక్రమ బాధ్యులు శశి కాంత్ తదితరులు పాల్గొన్నారు.

## రైల్వే ఆస్తులకు నష్టం కలిగించే వారిపై కఠిన చర్యలు తప్పవు

- రైల్వే సీఐ రామ్మూర్తి



**జమ్మికుంట, జనవరి 21 (నినాదం న్యూస్)**
రైల్వే ఆస్తులకు నష్టం కలిగించిన వారిపై కఠిన చర్యలు తప్పవని రైల్వే సీఐ రామ్మూర్తి హెచ్చరించారు. ఆదివారం మడిపల్లె రైల్వే గేటు వద్ద జమ్మికుంట రైల్వే స్టేషన్ వద్ద ప్రజలకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శనివారం రాత్రి జమ్మికుంట రైల్వే స్టేషన్ దాటినా తరువాత మడిపల్లి రైల్వే గేట్ కి దగ్గరలో ఎవరో గుర్తు తెలియని వ్యక్తులు పుణె- కాజీపేట్ ఎక్స్ ప్రెస్ ట్రైన్ పై రాళ్ళు విసిరినారనీ తెలిపారు. దాని విషయములో మడిపల్లి రైల్వే గేట్ వద్ద జమ్మికుంట రైల్వే స్టేషన్ ముందు కాజీపేట రైల్వే సీఐ రాంమూర్తి, రామగుండం రైల్వే పోలీస్ హెడ్ కానిస్టేబుల్ జీ తిరుపతి ఆధ్వర్యంలో ప్రజలతో అవాగాహన కార్యక్రమం నిర్వహించారు. రైలు బండి పై రాళ్లు విసరడం వలన రైలులో వెళ్ళే ప్రయాణికులకు దెబ్బలు తగిలితే ప్రాణాపాయం జరిగే అవకాశం ఉంటుందనీ వారి ప్రయాణానికి అంతరాయం కలుగుతుందన్నారు. రైల్వే ఆస్తులకు నష్టము కలుగుతుందనీ ఇట్టి చర్యలకు పాల్పడిన వారిపై చట్ట పరమైన చర్యలు తీసుకుంటామని ఆయన అన్నారు.

## అయోధ్య రామయ్య పూజిత అక్షింతలు వితరణ...

**కరీంనగర్, జనవరి 21 (నినాదం న్యూస్)**



కరీంనగర్ జిల్లా విశ్వహిందూ పరిషత్ ఆధ్వర్యంలో అయోధ్య రామ జన్మభూమి తీర్థ ట్రస్ట్ పూజిత అక్షింతలు,ఆహ్వానాన్ని ఆదివారం కరీంనగర్‌లో రాష్ట్ర రవాణా బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్, ఎంపీ బండి సంజయ్ కుమార్, ఎమ్మెల్యే గంగుల కమలాకర్, జిల్లా కలెక్టర్, జాయింట్ కలెక్టర్, అడిషనల్ కలెక్టర్, ఆర్డిఓ, ఇతర ప్రభుత్వ అధికారులతో పాటు ఆల్ ఫోర్స్ విద్యా సంస్థల అధినేత నరేందర్ రెడ్డి, ప్రముఖ నాయకులు, అధికారులు ఇంటింటికి వెళ్లి వారి కుటుంబసభ్యులకు పూజిత అక్షింతలు వితరణ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో రాష్ట్ర విహెచ్పి సేవా ప్రముఖ్ కోమల రాజేందర్ రెడ్డి, వి.హెచ్. పి,గోరక్ష ప్రముఖ విభాగ్ ఊటుకూరి రాధాకృష్ణారెడ్డి, నగర అధ్యక్షులు రమేష్, జగదీష్ లతో పాటు బజరంగ్ దళ్ కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

## అంజన్న సన్నిధికి భక్తుల పాదయాత్ర

**మల్యాల, జనవరి 21 (నినాదం న్యూస్)**
నేడు అయోధ్యలో బాలరాముని ప్రాణ ప్రతిష్ట కార్యక్రమాన్ని పురస్కరించుకొని కరీంనగర్ జిల్లా కేంద్రానికి చెందిన సుమారు 60 మంది భక్తులు కొండగట్టు శ్రీ ఆంజనేయ స్వామి సన్నిధానానికి కరీంనగర్ నుండి పాదయాత్రగా వచ్చారు. పాదయాత్రగా వచ్చిన రామసేవకులకు మల్యాల మండల బిజెపి అధ్యక్షుడు నేరెళ్ల శ్రవణ్ 10 వద్ద స్వాగతం పలికారు. అనంతరం శ్రీ ఆంజనేయ స్వామి దర్శించుకున్న భక్తులు శ్రీరాముని విగ్రహ ప్రతిష్టాపన కోసం యావత్ భారతవని ఎదురు చూస్తున్నదని రామ భక్తులందరూ సోమవారం జరిగే కార్యక్రమం కోసం సనాతనంగా ఉండాలని పిలుపునిచ్చారు.



## అంబేద్కర్ సంఘం నూతన అధ్యక్షుడిగా మారపల్లి మహేష్

**జమ్మికుంట, జనవరి 21 (నినాదం న్యూస్)**



ఇల్లందకుంట మండల కేంద్రంలో ఆదివారం అంబేద్కర్ యువజన సంఘం మాజీ అధ్యక్షుడు శనిగరపు రాము ఆధ్వర్యంలో నూతన గ్రామ కమిటీ అధ్యక్షులు గా మారపల్లి మహేష్ ని ఏక గ్రీవంగా ఎన్నుకొన్నారు..ఈ సందర్భంగా అధ్యక్షులు మారపల్లి మహేష్ మాట్లాడుతూ తన పై నమ్మకం ఉంచి అధ్యక్షునిగా ఎనుకున్న ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు తెలిపారు. భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఆశయ సాధనలో భాగంగా సంఘాన్ని బలోపేతం చేయుటకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని, ఆయన కన్న కలలు నిజం చేయుటకు ప్రతి ఒక్కరం కంకణ బద్ధులై ముందుకు సాగాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు మారపల్లి ప్రశాంత్ ,హరిబాబు, శ్రీధర్, కుమార్ ,గౌతమ్, తోపాటు అంబికా సంఘం నాయకులు సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## పోలింగ్ కేంద్రాలను సందర్శించిన రెవెన్యూ అధికారులు

**జమ్మికుంట, జనవరి 21 (నినాదం న్యూస్)**
ప్రత్యేక ఓటును నమోదు కార్యక్రమంలో భాగంగా జమ్మికుంట మండలంలోని ప్రతి పోలింగ్ కేంద్రాలను ఆదివారం స్థానిక గిర్ధావర్లు బి ఎల్ వో సూపర్వైజర్లు సందర్శించారు. కొత్తగా 18 సంవత్సరాలు నిండి ఓటు లేని వారు ఆర్జీ పెట్టుకున్న ఆర్జీలు ఫామ్ 8 లు అనగా పోలింగ్ స్టేషన్లో మార్పు ఫోటోలు తప్పుగా ఉన్నచో అలాగే పేరుగాని ఇంటి పేరు గానీ తండ్రి పేరు గాని ఏమైనా తప్పుగా ఉన్నచో పుట్టిన తేదీ సవరణలు, అలాగే ఓటర్ జాబితాలో పేరు ఉండి మరణించిన వారి వివరాలు పెళ్లయిన వారి వివరములు సేకరించి పటిష్టమైన ఓటరు జాబితాను తయారు చేయాలని రాష్ట్ర ఎన్నికల సంఘం సూచనలు మేరకు శనివారం ఆదివారం ప్రత్యేక ఓటర్ నమోదు కార్యక్రమం నిర్వహించినారు.ఈ కార్యక్రమంలో జమ్మికుంట మండల గిర్ధావార్లు సంతోష్ కుమార్ తిరుపతి బిఎల్ఓ సూపర్వైజర్లు ప్రశాంత్ బోల్లరాజు,బిట్ల రమేష్,హైమావతి, ఖాసీం జమ్మికుంట మండల బిఎల్వోలు తదితరులు పాల్గొన్నారు.




## హనుమాన్ చాలీసా పారాయణం కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే



**కరీంనగర్, జనవరి 21 (నినాదం న్యూస్)**
అయోధ్య రామమందిర విగ్రహ ప్రాణప్రతిష్ఠాపన కార్యక్రమంలో భాగంగా అయోధ్య సేవా సమితి ఆధ్వర్యంలో నగరంలోని రాంనగర్ మార్కెట్ గ్రౌండ్లో ఏర్పాటు, చేసిన హనుమాన్ చాలీసా పారాయణం కార్యక్రమానికి కరీంనగర్ శాసనసభ్యులు గంగుల కమలాకర్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా 108 సార్లు హనుమాన్ చాలీసా పారాయణం 5 లక్షల పుష్పములతో శ్రీ సీతారామచంద్ర స్వామికి పుష్పార్చన నిర్వహించారు. అనంతరం స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పరబ్రహ్మానందగిరి స్వామీజీ, కూర్మాచలం సంతోష్ కుమార్ ఆచార్యులు,భోగ శ్రీనివాస్, స్థానిక కార్పొరేటర్ బోనాల శ్రీకాంత్, నాయకులు కర్ర సూర్య శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రతిమ ఆసుపత్రి ఆధ్వర్యంలో అల్ఫోర్స్‌లో ఉచిత వైద్య శిబిరం




**కరీంనగర్, జనవరి 21 (నినాదం న్యూస్)**
అల్ఫోర్స్ విద్యా సంస్థలు, లయన్స్ ఇంటర్నేషనల్ ప్రతిమ ఆసుపత్రి సంయుక్త ఆధ్వర్యంలో ఉచిత సూపర్ స్పెషాలిటీ వైద్య శిబిరము,నేటి సమాజంలో ప్రతి ఒక్కరు ఆరోగ్యంగా ఉండటానికై చాలా శ్రమిస్తూన్నారని ప్రత్యేక శ్రద్ధ వహిస్తూన్నారని అల్ఫోర్స్ విద్యా సంస్థల అధినేత డా వి. నరేందర్ రెడ్డి , లయన్ హనుమండ్ల రాజిరెడ్డి ,లయన్స్ క్లబ్ గవర్నర్ 1, లయన్ ఎన్.వి. రావు, గవర్నర్ 2, కార్యక్రమ సమన్వయకర్త లయన్ డా.బి. మధుసూదన్ రెడ్డి తో ఇతర ప్రతినిధులతో కలసి స్థానిక భగత్నగర్ లోని అల్ఫోర్స్ ఇ-టెక్నో స్కూల్లో ఏర్పాటుచేసినటువంటి ఉచిత సూపర్ స్పెషాలిటీ వైద్య శిబిరాన్ని ఘనంగా ప్రారంభించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, అరోగ్యంగా ఉండటం వలన చాలా లాభాలు ఉంటాయని రోజువారి కార్యకలా పాలను సాఫీగా నిర్వర్తించవచ్చని చెప్పారు. ఐక్యరాజ్యసమితి వారు సైతం అరోగ్య రక్షణ పట్ల ప్రత్యేకంగా శ్రద్ధ వహిస్తున్నదని గుర్తచేస్తూ ప్రతి ఒక్కరు అరోగ్యకరమైన ఆహారాన్ని తీసుకోవడమే కాకుండా తగిన సలహాలు సూచనలు పాటించి ఉషారుగా ఉండాలని సూచించారు. ప్రత్యేకంగా వైద్యులు సూచించిన విధంగా వ్యవహారిస్తూ ముందుకు సాగాలని కోరారు. పౌష్టికరమైన ఆహారం తీసుకోవడం వలన ఎన్నో లాభాలు చేకూరుతాయని వ్యాధుల బారిన పడమని చెప్పారు.లయన్ హెచ్.రాజిరెడ్డి మాట్లాడుతూ, లయన్స్ క్లబ్ వారు అరోగ్య రక్షణకై చాలా ప్రాధాన్యత ఇస్తూందని తెలుపుతూ క్లబ్ వారు ప్రత్యేక ప్రణాళికలు రూపొదించడమే కాకుండా వాటి అమలుకై ఎన్నో విధులు కేటాయిస్తూ అరోగ్యంగా జీవింపచేయడంలో కీలకంగా వ్యవహరిస్తూన్నదని చెప్పారు. ప్రజల సౌకర్ధమై నేడు మన నగరంలోని ప్రజలకు ఉచితంగా వైద్య శిబిరాన్ని ఏర్పాటుచేసామని దీనికి చాలా అనుహ్యస్పందన వచ్చినదని గుర్తుచేస్తూ వైద్యులు ఇచ్చిన సలహాలను క్రమంగా పాటించి నిలివాలని కోరారు.కార్డియాలజీ, రుమటాలజీ, ఎండోక్రైనాలజీ, గ్యాస్ట్రోఎంటరాలజీ, పల్మనాలజి, జనరల్ మెడిసిన్, అప్తమాలజీ లో ఉచిత పరీక్షలను నిర్వహించారు. ఉచిత పరీక్షలతో పాటు మందులను ఉచితంగా పంపిణీ చేశారు.ఈ శిబిరంలో సుమారు 750 మంది పాల్గొని వారు అర్యోగ్య స్థితిగతులను తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో లయన్ క్లబ్ ప్రతినిధులు, పాఠశాల ప్రిన్సిపాల్, ఉపాధ్యాయులు, పాఠశాల సిబ్బంది పాల్గొన్నరు.

అవని


# ముత్యమంత గోరింట... మనసంతా పులకింత











**సంగారెడ్డి ప్రతినిధి, జనవరి 21 (నినాదం న్యూస్ ):**
గోరింటాకు పూచింది కొమ్మా లేకుండా... మురిపాల అరచేత మొగ్గా తొడిగింది... తమలపాకు వేసుకుం టే నోరు పండేనమ్మా...గోరింటాకు పెట్టుకుంటే చేయి పండినమ్మా... అంటూ సినిమాలో గోరింటాకుపై సుమధుర గీతాలు విన్నాం.అరచేతిలో విరిసిన చంద్ర వంకను చూసి మురిసిపోని వారెవరు.. వేలి కొసలపై మెరిసిన తారకలను చూసి మైమరచిపోని వారెవరు.. గుప్పెటి నిండా సింధూర వర్ణాన్ని దాచుకున్నట్లు.. పిడికిలి విప్పినప్పుడల్లా పౌర్ణమి కాంతి జాలువారినట్లు.. అరచేతిలో పండిన మెహెందీని చూడను వేయికళ్లూ చాలవు ..

**ఇక గోరింటా గురించి......**
గోరింటాకు అంటే మగువలకు ఎంతో మక్కువ. కులమతాలకు అతీతంగా అన్నివర్గాల వారిని ముఖ్యంగా పండుగలు, పబ్బాలు, నోములు, వివా హాలలో అతివల అలంకరణ గోరంటాకుతో మొదల వుతుంది. ఈ గోరింటా డిజైన్ ద్వారా ఎంతోమంది యువతులు (ఈ మధ్య కాలంలో యువకులు కూడా) ఉపాధి పొందుతున్నారు.
రంజాన్ మాసం ఆరంభం నుంచే మహిళలు మెహెందీపై ప్రత్యేక ఆసక్తి చూపిస్తారు. ఇతర పండుగలు, రోజుల్లో ఎలా ఉన్నా.. రంజాన్ పండుగ రోజున మహిళల తోపాటు, పెద్దలు, పిల్లలు, ఇంటిళ్లపాదీ మెహెందీని పెట్టుకోవడానికి ఆసక్తి కనబరుస్తారు. డిమాండ్ లను బట్టి వివిధ ప్రసిద్ధ సంస్థలు తమ ఉత్పత్తులను మార్కెట్లోకి దింపుతు న్నాయి. ఆధునిక యువతులు 'కోన్ వర్క్'తో డిజైన్లు వేసు కునేందుకు ఉత్సాహం చూపిస్తున్నారు. సన్నటి తీగల్లాంటి డిజైన్ల కోన్ ద్వారానే సాధ్యమవుతున్నాయి. అర చేతులు, ముంజేతులు, కాళ్లు, పాదా లపై కూడా ఈ డిజైన్లను వేసుకు నేందుకు యువతులు ఉత్సాహం చూపుతు న్నారు. గంట నుంచి రెండు గంటల పాటు సమ యం వెచ్చి స్తేనే మంచి డిజైన్లను తయారు చేసుకో వచ్చని డిజైనర్లు చెబుతున్నారు.

**గోరింటాకు పెట్టుకోవడమంటే మహిళలకు ముచ్చట...**
రకరకాల డిజైన్లతో అరచేతిని అలంకరించుకో వడమంటే ఎవరికీ మాత్రం సరదా కాదు... కాలాన్ని జయించి సంప్రదాయాలను మెప్పించి ఆధునికతను సంతరించుకున్న గోరింటాకు ఆదరణ ఎన్నటికీ వన్నె తరగనిదే. కేవలం అర చేతులు, మునివేళ్లకే పరిమిత మైన గోరింటాకు నేడు మోచేతులు,పాదాల వరకు వైవిధ్యమైన డిజైన్లతో సరికొత్త పోకడలు పోతోంది. సుకుమారమైన యువతుల హస్తాలు గోరింటాకుతో మరింత సోయగాన్ని సంతరించుకుంటున్నాయి.

**వివాహ సమయాల్లో గోరింటాకు హడావుడి.......**
పెళ్లిళ్ల సమయంలో గోరింటాకు హడావిడి మహిళల్లో అంతా ఇంతా కాదు. సాధారణంగా ఇంటివద్ద అమ్మ, అమ్మమ్మ ఆత్మీయులు ఎంతో మురిపెంగా చేతుల నిండా తీర్చిదిద్దే గోరింటాకు ఆ పరిధులు దాటి ఫ్యాషన్ గా మారింది. నేడు ఇంటి పెరట్లో గోరింటాకు చెట్టు లేకపోయినా అంగళ్లలో గోరింటాకు పౌడర్ లభిస్తుంది.. అంతేగాక బ్యూటీ పార్లర్లలో కూడా మన అభిరుచికి తగ్గట్టు మెహిందీ డిజైన్లు చేస్తున్నారు. చిన్నపిల్లల నుంచి, యువతులు, పెద్దవారు కూడా గోరింటాకు చేయి ఎప్పుడెప్పుడు వేసుకుందామని ఎదురు చూస్తుంటారు.

**కాలం చెల్లిన కోన్లు తో జాగ్రత్త...........**
గోరింట పౌడర్, పేస్ట్, కోన్లు ఏవైనా సరే.. అవి మార్కెట్ లోకి వచ్చిన తేదీ, తయారైన తేదీ సంవత్సరం గుర్తించాలి. కాలం చెల్లిన కోన్లు, పౌడర్లను వినియోగిస్తే వాటితో ఎలర్జీ సమస్యలు రావచ్చు. ఎంపికలో జాగ్రత్తలు తీసుకోవాలి. మార్కె ట్లో చౌకగా లభించే కోన్లలో ఎర్రటి రంగు వచ్చేం దుకు వివిధ రసాయనాలు కలిపే అవకాశం ఉంది. వీటి వల్ల ఒక్కోసారి చర్మానికి అలర్జీ సమస్యలు రావచ్చు. రసాయనాలు కలిపిన గోరింట పొడులు, కోన్లు వినియోగిం చేటప్పుడు అవి కళ్లలో పడకుండా జాగ్రత్తలు తీసుకోవాలి. గోరింటాకు ఎండిన తర్వాత మంచినీటితో పరిశుభ్రంగా చేతులు కడుక్కోవాలి.రసాయనాలు కలిపిన గోరింటాకు చేతులతోనే భోజనం చేయడం, నీళ్లు తాగడం సరైంది కాదు.కోన్లు, పౌడర్లు కలిపి గోరింటాకు పెట్టుకున్న సమయంలో దురద, అలర్జీ వంటివి కనిపిస్తే వాటిని పెట్టుకోవడం ఆపి వేయాలి.

### ఎంపికలో జాగ్రత్తలు అవసరం



**కీర్తన (డిజైనర్)సంగారెడ్డి**
గోరింట పౌడర్, పేస్ట్ కోన్లు ఏవైనా సరే అవి మార్కెట్లోకి వచ్చిన తేదీ.. తయారైన తేదీ సంవత్సరం గుర్తుంచుకోవాలి.కాలం చెల్లిన కోన్లు పౌడర్లు వినియోగిస్తే వాటితో ఎలర్జీ సమస్యలు వచ్చే అవకాశం ఉంటుంది.

### అందుబాటులో మెహిందీ డిజైన్లు



**మాలతి (డిజైనర్) సదాశివాపేట**
ఎలాంటి డిజైన్ లు తెలియని వారికైనా సులువుగా మెహెందీ పెట్టుకోవడానికి మార్కెట్లో డిజైన్ పుస్తకాలు లభిస్తున్నాయి. అంతేకాదు అరచేతులపై ఇమిడిపోయే పలుసటి నెట్లు కూడా లభ్యమవుతున్నాయి. ఈ నెట్లు పెట్టుకుని వాటిపై మెహెందీ పూసుకుంటే డిజైన్ అరిచేతిపై అందంగా ముద్రితమవుతుంది. మెహెందీ పెట్టుకునేందుకు ఆసక్తి చూపేవారికి వివిధ బ్యూటి పార్లర్లు కూడా అందుబాటులోకి వచ్చాయి.

### తయారు చేసుకోండిలా



**మౌనిక ( డిజైనర్)సంగారెడ్డి**
మెహెందీ పొడి చాలా మెత్తగా ఉండాలి.. బయట కొన్న ఇంట్లో తయారు చేసుకున్న తప్పని సరిగా జల్లిం చాలి.. లేదంటే అందులో ఉన్న మలినాలు కోనుకు అడ్డుపడి గీతలు సరిగ్గా రావు. కోను తయారు చేసుకునేటప్పుడు కవర్ ను బిగుతుగా చుట్టుకోవాలి లేదంటే మధ్యలో వదులై డిజైన్లు సరిగ్గారావు. పొడినిమరి గట్టిగా మరి పలుసుగా కాకుండా మధ్యస్తంగా కలుపాలి, కోన్ పైభాగంలో అంచులకు మెహెందీ అంటకుండా వేసుకోవాలి. పొడులతో సగం నిమ్మరసం నాలుగు చుక్కల యూకలిప్టస్ నూనె వేస్తే చక్కటి రంగులో గోరింటాకు పండుతుంది.


---

## ఓటరు నమోదు
# కేంద్రాన్ని తనిఖీ చేసిన ఆర్డీవో



**మిర్యాలగూడ, జనవరి 21(నినాదం న్యూస్ )**
ప్రత్యేక ఓటర్ల జాబితా కార్యక్రమం, 2024 లో భాగంగా జనవరి 1 నాటికి 18 సంవత్సరాలు నిండిన ప్రతీ ఒక్కరికీ ఓటు హక్కు కల్పించాలని ఉద్దేశంతో ఏర్పాటుచేసిన నమోదు కేంద్రాలను మిర్యాలగూడ ఆర్ డి ఓ బి చెన్నయ్య ఆదివారం పరిశీలించారు. ఈ సందర్భంగా బకలవాడ పాఠశాలలో ఏర్పాటుచేసిన నమోదు కేంద్రం ను పరిశీలించిన అనంతరం ఆయన మాట్లాడుతూ ఎన్నికల కమిషన్ ఆదేశాల మేరకు ఏర్పాటు చేసిన నూతన ఓటు నమోదు కేంద్రాలను వినియోగించుకోవాలని సూచించారు. ప్రత్యేక ప్రచార తేదీల్లో నమోదు చేసుకోవాలన్నారు. ఈ సందర్భంగా ప్రతి పోలింగ్ కేంద్రం వారీగా అర్హులైన నూతన ఓటర్లను గుర్తించి, ఓటర్లుగా నమోదు చేయించాలని బూత్ స్థాయి అధికారులకు సూచించారు. అదే విధంగా ఇంకా ఎవరైనా అర్హత కలిగి ఉన్నట్లైతే 22 తేదీ వరకు దరఖాస్తులు స్వీకరించడం జరుగుతుందని వివరించారు.

# ఆకుపై అలవోకగా బొమ్మలు వేయడంలో...










- అశ్వత్థ పత్రంపై శ్రీరాముని దివ్యమంగళ రూపం
- అబ్బుర పరుస్తున్న అనురాధ ఆర్ట్ కళలు

**సంగారెడ్డి ప్రతినిధి, జనవరి 21 (నినాదం న్యూస్):**
ఆకుపై అలవోకగా బొమ్మలు వేయడంలో ఆమె దిట్ట సంగారెడ్డి జిల్లా సదాశివపేట పట్టణానికి చెందిన మేకల అనురాధ మునిపల్లి మండలంలోని పెద్ద గొప్పలారం పాఠశాలలో ఉపాధ్యాయురాలిగా విధులు నిర్వహిస్తున్నారు. చిన్నప్పటినుంచి ఆమెకు కలల మీద మక్కువతో వివిధ రూపాలలో బొమ్మలు గీయడం ప్రారంభించింది. అలాగే అశ్వత్థ పత్రంపై అలవోకగా బొమ్మలు గీయడం ఆమె సొంతం. ఈ నెల 22న అయోధ్యలో శ్రీరామచంద్రమూర్తి ప్రాణ ప్రతిష్ట సందర్భంగా అశ్వత్థ పత్రం పైన అయోధ్య రామయ్య, పట్టాభి రాముడు దివ్య మంగళ రూపాన్ని మలచి అయోధ్య శ్రీరాములవారికి ఆలయానికి పంపించారు. అలాగే బాబా సాహెబ్ అంబేద్కర్, సావిత్రిబాయి పూలే, ప్రస్తుత వైద్య ఆరోగ్యశాఖ మంత్రి దామోదర రాజనర్సింహ, సంగారెడ్డి ఎమ్మెల్యే చింత ప్రభాకర్ లాంటి వారి చిత్రాలను ఆకుపై వేసి ప్రతిభ చాటుతున్నారు.

## రేపు ప్రతి ఇంటా
# 5 జ్యోతులు వెలిగించండి



**-ప్రతి ఒక్కరూ దీపావళి జరుపుకోవాలి : బండి సంజయ్**

**కరీంనగర్, జనవరి 21 (నినాదం న్యూస్):**
భవ్యమైన దివ్యమైన అయోధ్య రాముడి విగ్రహ ప్రాణ ప్రతిష్ట సందర్భంగా రేపు,ఈనెల 22న సాయంత్రం తెలంగాణ ప్రజలంతా తమ తమ ఇండ్లలో ఐదు జ్యోతులు వెలిగించాలి. శతాబ్దాల కల నెరవేరబోతున్న శుభ ఘడియలు ఆసన్నమైనందున హిందూ బంధువులంతా రేపు శ్రీరామచంద్రుడి విగ్రహ ప్రాణ ప్రతిష్టను వీక్షిస్తూ దీపావళి సంబురాలు జరుపుకోవాలి. ఈ మహా పర్వదినం వేళ పెద్ద ఎత్తున ప్రజలు ఆలయాలను సందర్శించుకునేందుకు సిద్ధమైనందున దేవాలయాలన్నీ సర్వాంగ సుందరంగా ముస్తాబు చేస్తున్నారు. ఆలయాలను దర్శించుకునే ప్రజల కోసం ప్రభుత్వం కరెంట్, తాగునీటితోపాటు కనీస సౌకర్యాలు కల్పించాలి. నిబంధనల పేరుతో ప్రజలను ఇబ్బంది పెట్టొద్దని ప్రభుత్వానికి విజప్తి చేస్తున్నాని కోరారు.

---

# కేంద్ర ప్రభుత్వ పథకాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలి



**సిర్పూర్, జనవరి 21(నినాదం న్యూస్):**
కేంద్ర ప్రభుత్వ పథకాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని సిర్పూర్ ఎమ్మెల్యే డాక్టర్ పాల్వాయి హరీష్ బాబు అన్నారు. నియోజకవర్గంలోనికాగజ్ నగర్ మండలం సార్సాల గ్రామంలో ఆదివారం వికసిత భారత్ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా సిర్పూర్ శాసన సభ్యులు డా.పాల్వాయి హరీష్ బాబు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వ పథకాలను ప్రజలందరూ సద్వినియోగం చేసుకోవాలని పిలుపునిచ్చారు. గ్రామాల్లో అవసరం ఉన్న చోట సిసి రోడ్లు, సైడ్ డ్రైన్స్ వేస్తామని, గ్రామాభివృద్ధిని పరుగులు పెట్టిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆదిలాబాద్ ఎంపీ సోయం బాపూరావు, భాజపా జిల్లా అధ్యక్షులు డా కొత్తపల్లి శ్రీనివాస్, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కొంగ సత్యనారాయణ, రాష్ట్ర ఓబీసీ మోర్చ కార్యవర్గ సభ్యులు గోళం వెంకటేష్, పుల్ల అశోక్, గ్రామస్తులు పాల్గొన్నారు.

# క్రీడలతో మానసిక వికాసం

- కుక్కడం ప్రీమియర్ లీగ్ క్రికెట్ టోర్నమెంట్ విజేతలకు బహుమతులు ప్రదానం
- ఎన్బీఆర్ ఫౌండేషన్ చైర్మన్ నల్లమోతు సిద్దార్థ



**మిర్యాలగూడ, జనవరి 21(నినాదం న్యూస్ ):**
క్రీడలు మానసిక వికాసానికి దోహదపడ తాయని బీఆర్ఎస్ యువనేత, ఎన్బీఆర్ ఫౌండేషన్ చైర్మన్ నల్లమోతు సిద్దార్థ తెలిపారు. మానసిక, శారీరక దృఢత్వానికి క్రీడలే పునాది అని అన్నారు.మిర్యాలగూడ నియోజకవర్గంలో మాడుగుల పల్లి మండలంలోని కుక్కడం గ్రామంలో సంక్రాంతి పండుగ సందర్భంగా కుక్కడం ప్రీమియర్ లీగ్ క్రికెట్ టోర్నమెంట్ నిర్వహించారు. ఈ పోటీలో గెలుపొందిన విజేతలకు నల్లమోతు సిద్దార్థ ఆదివారం బహుమతులను ప్రదానం చేశారు. ఈ సందర్భంగా యువనేత మాట్లాడారు. ప్రతీ క్రీడలో గెలుపోటములు సహజమని అన్నారు. క్రీడాకారులంతా క్రీడా స్ఫూర్తిని ప్రదర్శించాలని కోరారు. క్రీడాకారులంతా క్రీడల్లో పరిణితి చెంది ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆకాంక్షించారు. తల్లిదండ్రులు తమ పిల్లలను చిన్నతనం నుంచే క్రీడల్లో పాల్గొనేలా ప్రోత్సహించాలని కోరారు.ప్రతి పల్లెలో క్రీడా ప్రాంగణాల ఏర్పాటుకు కేసీఆర్ సర్కార్ శ్రీకారం చుట్టిందని, గ్రామీణ ప్రాంతాల్లో ఆట స్థలాలు లేక యువత క్రీడలకు దూరమవుతున్నారని అన్నారు. ఆసక్తి, ప్రతిభ ఉన్నా సాధనకు అవకాశం లేకపోవడంతో ఎంతో మంది క్రీడాకారులు మరుగునపడిపోతున్నారని అన్నారు. యువత తెలంగాణ క్రీడా ప్రాంగణాలను సద్వినియోగం చేసుకోవాలని నల్లమోతు సిద్దార్థ కోరారు. కుక్కడం ప్రీమియర్ లీగ్ క్రికెట్ టోర్నమెంట్ లో మొదటి స్థానంలో నిలిచిన గూడూరు గ్రామం టీమ్ కు 20 వేల రూపాయల నగదు పురస్కారంతో పాటు జ్ఞాపిక, రెండో స్థానంలో నిలిచిన కుక్కడం ఆర్గనైజర్స్ కు 15వేల రూపాయల నగదు బహుమతి, జ్ఞాపిక, మూడో స్థానంలో నిలిచిన మొలకపట్నం గ్రామం టీమ్ కి పదివేల రూపాయల నగదు బహుమతితో పాటు జ్ఞాపికలను సిద్దార్థ అందజేశారు. ఈ సందర్భంగా విజేతలుగా నిలిచిన వారందరినీ యువనేత అభినందించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు పాలుట్ల బాబయ్య, స్థానిక సర్పంచ్ అలుగుబెల్లి గోవిందరెడ్డి, బీఆర్ఎస్ నాయకులు రాబర్ట్, మాజీ ఎంపీటీసీ పద్మ, నాయకులు శ్రీను, సోములు, సాయి, మణి ,ఉదయ్, శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

## కన్నుల పండువగా
# సీత రాముల శోభాయాత్ర



**సుల్తానాబాద్, జనవరి 21 (నినాదం న్యూస్):**
కన్నుల పండుగగా శ్రీ సీత రాముల శోభాయాత్ర నుచైర్మన్ వలస నీలయ్య ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ మేరకు అయోధ్య నగరంలో శ్రీ సీత రామచంద్ర స్వామి విగ్రహ ప్రాణ ప్రతిష్ట మహోత్సవంలో భాగంగా సుల్తానాబాద్ ము న్సిపాలిటీ పరిధిలోని పూసాల గ్రామంలో శ్రీ కో దండ రామస్వామి ఆలయంలో శ్రీ సీతరామ చంద్ర స్వామికి అష్టోత్తర కలశ క్షీరాభిషేకం ఘ నంగా నిర్వహించి,అనంతరం వాడవాడనా తి రుగుతూ మహిళల కోలాటాలతో ఘనంగా శో భాయాత్ర మహోత్సవం నిర్వహించారు. ఈ కా ర్యక్రమంలో చైర్మన్ వలస నీలయ్య,వలస భాస్క ర్, నల్ల శంకరయ్య, కిషన్,ఆంజనేయులు, వెం కట శ్యామ్ నల్ల వెంకన్న,రాజేశం,గణేష్ మాదేటి శ్రీనివాస్,వలస రాజమౌళి,పిట్టల బాలు,అడిగొ ప్పుల లింగమూర్తి బూర్ల, శ్రీధర్,తెగడ శ్రీనివాస్ పిట్టల బాలు మల్లేశం సుమన్ బుర్ర సునీల్ గ డ్డం ఆంజనేయులు,గుర్రం కనక భూషణం, ఆం జనేయులు,శ్రీనివాస్,నల్ల రాజేశం,కనకయ్య కం డక్టర్ శంకరయ్య,పూసాల గ్రామ ప్రజలు,సుల్తా నాబాద్ గ్రామ ప్రజలు కులమతాలకు అతీతంగా భక్తులు పాల్గొన్నారు.

## సమాచార హక్కును బలోపేతం చేయడం లక్ష్యం

### -జాతీయ పరిరక్షణ కమిటీ ప్రధాన కార్యదర్శి ఉస్తేం శ్రీనివాస్



**సుల్తానాబాద్, జనవరి 21 (నినాదం న్యూస్):** సమాచార హక్కు కమిటీ చట్టంను బలోపేతం చేయడమే లక్ష్యమని నూతనంగా ఎన్నికైన సమాచార హక్కు కమిటీ చట్టం జాతీయ పరిరక్షణ కమిటీ ప్రధాన కార్యదర్శి ఉస్తేం శ్రీనివాస్ స్పష్టం చేశారు. ఈ మేరకు మండల కేంద్రంలోని పూసాలకు చెందిన ముదిరాజ్ సంఘం సీనియ ర్ నాయకుడు ఉస్తేం శ్రీనివాస్ ను జాతీయ పరి రక్షణ కమిటీ ప్రధాన కార్యదర్శిగా నియమించా మని జాతీయ అధ్యక్షుడు జంగిటి శ్రీనివాస్ ఉత్త ర్వులు జారీ చేశారు. ఈ సందర్భంగా నూతనం గా ఎన్నికైన ఉస్తేం శ్రీనివాస్ మాట్లాడుతూ సమా చార హక్కుచట్టంను బలోపేతం చేసి ప్రజలకు అందుబాటులో తేవడానికి కృషి చేస్తానని అన్నా రు. అలాగే తనపై నమ్మకంతో నియమాకానికి సహకరించిన సమాచార హక్కు చట్టం పరిరక్షణ కమిటీ జాతీయ వ్యవస్థాపక అధ్యక్షుడు జంగిటి శ్రీనివాస్ కు ప్రత్యేక కృతజ్ఞతలు అన్నారు.

## రావయ్య రామయ్యా



**సుల్తానాబాద్, జనవరి 21 (నినాదం న్యూస్):** శ్రీరాముడి జన్మభూమి అయినటువంటి భారత దేశ ప్రజలు ఎదురుచూస్తున్న భవ్య క్షేత్రమైన అ యోధ్య నగరంలో శ్రీరామ మందిరం ప్రాణ ప్రతి ష్ట మహోత్సవ కార్యక్రమాన్ని పురస్కరించుకొని సుల్తానాబాద్మండలంలోని చిన్నకల్వల గ్రామం లో కొలువై ఉన్న శ్రీ సీతారామ ఆంజనేయ స్వా మి వారి ఆలయం వేడుకలకు ముస్తాబయింది. ప్రధాన అర్చకులతో వేదమంత్రాలతో కూడిన శ్రీ రాముడికి అష్టోత్తర శతఘటకం,శ్రీరామ జప హెూమం,నది జలాల పంచామృతాలలో,పండ్ల రసాలతో 125 కళాశాల తో అభిషేక కార్యక్రమం నిర్వహించబడునని అర్చకులు తెలిపారు. అ లాగే శ్రీరామ భజనలు, అన్నదాన కార్యక్రమం, ప్ర త్యేక పూజలు నిర్వహించబడునని భక్తులు అధిక సంఖ్య లో పాల్గొని స్వామివారి ఆశీస్సు లు పొందాలని పేర్కొన్నారు.

## పరిశుభ్రత, డ్రగ్స్ మారక ద్రవ్యాలపై కళాబృందంతో అవగాహన



**సుల్తానాబాద్, జనవరి 21 (నినాదం న్యూస్):**

18 సంవత్సరాల నిండిన ప్రతి యువతి యువ కులు ఓటు నమోదు చేసుకోవాలని,పరిసరాల పరిశుభ్రత,ప్రాణాంతక డ్రగ్స్ మారక ద్రవ్యాలపై తెలంగాణ సాంస్కృతిక సారధి కళాబృందం అ వగాహన సద స్సు నిర్వహించారు. ఈ మేరకు సుల్తానాబాద్ మండలంలోని నరసయ్య పల్లె గ్రామంలో జిల్లా కలెక్టర్ ముజ మ్మిల్ ఖాన్ ఆదే శాల మేరకు సమాచార పౌర సంబంధాల శాఖ ఆధ్వర్యంలో తెలంగాణ సాంస్కృతిక సారధి క ళాబృందం ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్ర మంలో పాల్గొన్న కళాకారులు గుండ్ల స్నేహ లత, బుర్ర శంకర్ గౌడ్, ఢిల్లీ వెంకటస్వామి,నారగోనిసరిత,స్పందన,స్వప్న,శ్వేత ,ఉప్పు స్పందన తదితరులు పాల్గొన్నారు.

## హర్కారకు శుభాకాంక్షలు తెలిపిన ఎదులాపురం వెంకటేష్



**గోదావరిఖని 21 (నినాదం న్యూస్ ):** హర్కర వేణుగోపాల్ రావుకి కేబినెట్ హెూదా పదవి రావడం తో అర్కార వేణుగోపాలరావు రాజకీయ శిష్యుడైన ఎదులాపురం వెంకటేష్ శుభాకాంక్షలు తెలిపారు. వెంకటేష్ మాట్లాడుతూ నా రాజకీయ గురు అయినటువంటి హర్కార వేణుగోపాల్ రావు ఈరోజు క్యాబినెట్ హెూదా పొందడంపై నేను ఎంతో గర్విస్తున్నాను, ఆనందిస్తున్నానని ఆయన అన్నారు.తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ సలహాదారులు కాబినెట్ హెూదా హర్కర వేణుగోపాల్ రావు నియామకం పట్ల రామగుండం నియోజకవర్గ ప్రజలు కాంగ్రెస్ కార్యకర్తలు, ఐఎన్టీయూసీ నాయకులు హర్షం వ్యక్తం చేశారు. రానున్న కాలంలో మరెన్నో పదవులు హర్కార వేణుగోపాలరావుకు రావాలని వెంకటేష్ అన్నారు. వెంకటేష్ వెంట రమేష్, స్వామి, ప్రదీప్, తదితరులు ఉన్నారు.

## హర్కర వేణుగోపాల్ రావుకి కేబినెట్ హెూదా రావడం ఎంతో గర్వకారణం

### -రామగుండం యువజన కాంగ్రెస్ అధ్యక్షులు వాజీద్ ఖాన్



**గోదావరిఖని, జనవరి 21 (నినాదం న్యూస్):** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ సలహాదారులు కాబినెట్ హెూదా హర్కర వేణుగోపాల్ రావు అన్న నియామకం పట్ల రామగుండం యువజన కాంగ్రెస్ అధ్యక్షులు వాజీద్ ఖాన్ హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా రామగుండం పట్టణంలోని మస్జీద్ టర్నింగ్ లో బానసంచ కాల్చి సంబరాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పెద్దపల్లి జిల్లా ఫిషర్ మెన్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు పల్లికొండ శ్యామ్ జిల్లా కాంగ్రెస్ కమిటీ కార్యదర్శి ఎండీ రహీమ్ , ఎస్సి సెల్ నాయకుడు ఆరుముల్లా బాబు, అంతర్గామ్ మండల కాంగ్రెస్ నాయకుడు మందాల నరేందర్, రియాజ్, అలీ, జావేద్ ఖాన్, సల్మాన్ పాల్గొన్నారు.

## వాకర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో అల్పాహారం పంపిణీ

**మంచిర్యాల ప్రతినిధి జనవరి 21 (నినాదం న్యూస్):** తిలక్ స్టేడియం వాకర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో బెల్లంపల్లి మార్కెట్ చౌరస్తా వద్ద ఆదివారం అల్పాహారం పంపిణీ చేశారు.ఈ కార్యక్రమానికి బెల్లంపల్లి మున్సిపల్ కమిషనర్ భుజంగం ముఖ్య అతిథిగా హాజరయ్యారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతు నిరుపేదలు,కూలీల కోసం ప్రతి వారం అల్పాహారం పంపిణీ చేయడం అభినందనీయమన్నారు,ప్రతి ఒక్కరు వారిని ఆదర్శంగా తీసుకొని పేదలకు,కూలీలకు ఇలాంటి సహాయ సహకారాలు అందించాలని ఆయన ఆకాంక్షించారు.ఈ సందర్భంగా భవన నిర్మాణ కార్మికులు,నిరుపేదలైన సుమారు300 మందికి అల్పాహారం అందజేశారు.ప్రతి ఆదివారం ఉదయం 8గంటలకు అల్పాహారం ఉంటుందని తిలక్ స్టేడియం వాకర్స్ అసోసియేషన సభ్యులు తెలిపారు.వాకర్స్ అసోసియేషన్ సభ్యులు కంటె వాడ నగేష్ కుమార్,గెల్లి జయరాం యాదవ్ పాల్గొన్నారు.

# రమాబాయి అంబేద్కర్ సేవలు మరువలేనివి

- కరపత్రాలను ఆవిష్కరించిన ఏఈడబ్ల్యూఎస్ రాష్ట్ర అధ్యక్షుడు లింగమల్ల శంకర్



**మంథని జనవరి 21 (నినాదం న్యూస్) :** రమాబాయి అంబేద్కర్ సేవలు మరువలేనివని ఆల్ ఎంప్లాయిస్ వెల్ఫేర్ సొసైటీ వ్యవస్థాపక రాష్ట్ర అధ్యక్షుడు లింగమల్ల శంకర్, రాష్ట్ర కార్యదర్శి చింతకుంట్ల పోచయ్యలు పేర్కొన్నారు. రమాబాయి అంబేద్కర్ జయంతి మహెూత్సవాన్ని పుష్కరించుకొని చలో కొయ్యూరు కార్యక్రమం కరాపత్రాలను అల్ ఎంప్లాయిస్ వెల్ఫేర్ సొసైటీ ఆధ్వర్యంలో ఆవిష్కరించారు. ఆదివారం మంథని పట్టణంలోని ప్రెస్ క్లబ్ లో ఆల్ ఎంప్లాయిమెంట్ సొసైటీ పాత్రికేయుల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాలేశ్వరం జోనల్ స్థాయిలో రమాబాయి అంబేద్కర్ గొప్పతనాన్ని చాటిచెప్పేలా చలో కొయ్యూరు కార్యక్రమాన్ని చేపట్టడం జరిగిందని వారు వెల్లడించారు. శతాబ్దాలుగా వర్గ, వర్ణ విభజనలతో అతలాకుతలంతో ఉన్న భారత సమాజ ధర్మాన్ని ప్రశ్నించి నిలదీసి సమధర్మం సమన్యాయం ఏర్పాటుచేసిన రమాబాయి అంబేద్కర్ జీవన గమనాన్ని అర్థం చేసుకుంటే ఆమె కూడా ఆయన మార్గమే ఆమోదించినట్లు స్పష్టపడుతుందని వారు వివరించారు. అన్ని వర్గాల వారు చలో కొయ్యూరు కార్యక్రమంలో పాల్గొని విజయవంతం చేయవలసిందిగా వారు పేర్కొన్నారు. ఛలో కొయ్యూరు కార్యక్రమం ఫిబ్రవరి నెల 11న మధ్యాహ్నం 12 గంటలకు నిర్వహించబడుతుందని వెల్లడించారు. ఈ కార్యక్రమంలో ఆల్ ఎంప్లాయిస్ వెల్ఫేర్ సొసైటీ కాలేశ్వరం జోనల్ ప్రచారి కార్యదర్శి బడికెల కృష్ణ, పెద్దపెల్లి జిల్లా ఉపాధ్యక్షుడు బోగే చంద్రశేఖర్, ఆల్ యూత్ యూనియన్ కాలేశ్వరం జూన్ అధ్యక్షుడు చింతల కుమార్ యాదవ్, ఉపాధ్యక్షుడు బండి సుధాకర్, ప్రధాన కార్యదర్శి కందుగుల కుమార్, మల్హార్ మండల అధ్యక్షుడు రాగం కుమార్, తదితరులు పాల్గొన్నారు.

# ఓటరు నమోదులో నిర్లక్ష్యం వహిస్తే చర్యలు

- గర్రెపల్లి పోలింగ్ స్టేషన్ లు ఆకస్మిక తనిఖీ
- ఎన్నికల జాబితా పరిశీలకురాలు దేవసేన



**సుల్తానాబాద్, జనవరి 21 (నినాదం న్యూస్):** ఓటరు నమోదు,మార్పులు చేర్పులు చేయడం లో నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తీసుకుంటామని ఎన్నికల జాబితా పరిశీలకురాలు దేవసేన హెచ్చరించారు.ఈ మేరకు ఆదివారం మండలంలోని గర్రెపల్లి గ్రామంలోని 21,22,23,24 పోలింగ్ స్టే షన్ లను ఎన్నికల జాబితా పరిశీలకురాలు ఆకస్మిత తనిఖీ నిర్వహించారు.తనిఖీ లో భాగంగా ఓటర్ల మార్పులు చేర్పులు త్వరగా పూర్తి చేయా లని ఆదేశించారు.ఈ సందర్భంగా ఎన్నికల జా బితా పరిశీలకురాలు దేవసేన మాట్లాడుతూ 20 24 జనవరి 1 తేదీ నాటికి 18 సంవత్సరాలు నిం డిన వారిని గుర్తించి ఓటరు జాబితాలో పేర్లు న మోదు చేయాలని బి ఎల్ వో లకుసూచించారు .అలాగే మృతి చెందిన ఓటర్ల పేర్లను పకడ్బందీ గా విచారణ జరిపి తొలగించాలని,ఓటర్ నమో దులో సిబ్బంది పూర్తి బాధ్యత తీసుకొని పూర్తి చేయాలని ఆదేశించారు.ఈ కార్యక్రమంలో తాహసిల్దార్ మధుసూదన్ రెడ్డి, ఎలక్షన్ డీ టి వి జేందర్, ఆర్ ఐ 1 స్వాతి,సూపర్వైజర్లు సుకు మార్,రాజేందర్, బి ఎల్ ఓ లు పాల్గొన్నారు.

# అర్ష ఫౌండేషన్ ఆధ్వర్యంలో క్రికెట్ టోర్నమెంట్

### -ప్రారంభించిన రామగుండం ఎమ్మెల్యే సతీమణి మనాలి ఠాగూర్



**గోదావరిఖని జనవరి 21 (నినాదం న్యూస్):** రామగుండం లోని జెన్కో గ్రౌండ్ లో అర్ష ఫౌండేషన్ ఆధ్వర్యంలో క్రికెట్ టోర్నమెంట్ ఘనంగా ప్రారంభం అయినవి. పలు సేవారంగంలో ముందుండే హర్ష ఫౌండేషన్ క్రీడాకారులను ప్రోత్సహించడానికి క్రికెట్ టోర్నమెంట్ నిర్వహిస్తుంది. ఈ కార్ర్యమానికి ముఖ్య అతిథిగా రామగుండం ఎమ్మెల్యే సతీమణి మనాలి ఠాకూర్ పాల్గొని కార్యక్రమాన్ని ప్రారంభిచారు, ఇలాంటి కార్యక్రమాలు నిర్వహిస్తున్న అర్ష ఫౌండేషన్ నిర్వాహకులు బుడిది హర్ష నీ అభినందించారు. ఈ సంధర్భంగా హర్ష మాట్లాడుతూ అర్ష సేవ రంగంలో ముందుండటానికి కారణమైన ప్రతి ఒక్కరికీ కృతజ్ఞతలు తెలియ జేశారు, క్రీడాకారులను ప్రోత్సహించలనే సదుద్దేశ్యంతో ఈ క్రికెట్ టోర్నమెంట్ నిర్వహిస్తున్నాం అని దీనికి సుమారు 30 టీమ్స్ రిజిస్ట్రేషన్ చేయించుకున్నాయి అని , 10 రోజుల పాటు నిర్వహించనున్న ఈ కార్యక్రమానికి క్రీడాకారులతో పాటు క్రికెట్ అభిమానులు అందరూ తప్పకుండా హాజరు కావాలని కోరారు. ఈ కార్యక్రమంలో తిప్పారపు శ్రీనివాస్,ముస్తఫా,రమేష్, వెంకటేష్,ప్రవీణ్,సన్నీ,వినయ్ పాల్గొన్నారు.

# మార్కెట్ కమిటీ పాలకవర్గానికి పావులు కదుపుతున్న నాయకులు

### ఆసక్తికరంగా మారిన ఎఎంసి నియామకం పదవులు




**మంచిర్యాల ప్రతినిధి జనవరి 21 (నినాదం న్యూస్):** బెల్లంపల్లి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్,డైరెక్టర్ పదవుల కోసం ఆశావాహులు ఎవరికి వారే తీవ్రంగా పోటీ పడుతున్నారు.బెల్లంపల్లి మార్కెట్ కమిటీ చైర్మన్ పదవికి సుమారు 6గురు,12మందికి పైగా డైరెక్టర్ పదవుల కోసం కాంగ్రెస్ పార్టీ నాయకులు తీవ్ర ప్రయత్నాలు చేస్తున్నారు.తెలంగాణ రాష్ట్రంలో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీ ఇటీవలనే పూర్తిస్థాయిలో మార్కెట్ కమిటీ పాలక మండలాలను రద్దు చేసింది.దీంతో ఆయా పదవుల కోసం ఎవరికి వారు తమ తమ ప్రయత్నాలు ముమ్మరంగానే ప్రారంభించారు.దీంతో ఆశావాహుల సంఖ్య రోజు రోజుకు పెరిగిపోతోంది.అసెంబ్లీ ఎన్నికల్లో ఎమ్మెల్యే గడ్డం వినోద్ గెలుపు కోసం కష్టపడి పనిచేసిన ద్వితీయశ్రేణి నాయకుల పేర్లు ఎఎంసి పదవుల కోసం ప్రధానంగా వినిపిస్తున్నాయి.కన్నెపల్లి మండలానికి చెందిన నర్సింగరావు,బెల్లంపల్లి రూరల్ ప్రాంతం నుండి సీనియర్ నాయకులు కారుకూరి రాంచందర్ పేర్లు ముందు వరుసలో ఉన్నాయి.కాసిపేట మండలం నుండి రత్నం ప్రదీప్,వంశీధర్ రెడ్డి,తాండూరు మండలం నుండి ఇసాక్,గట్టు మురళధర్ రావు,నెన్నెల మండలం నుండి హరీష్ గౌడ్ ల పేర్లు ప్రచారంలో ఉన్నాయి.అయితే బెల్లంపల్లి మున్సిపాలిటీ నుండి ఎమ్మెల్యేకు అత్యంత సన్నిహితులుగా గుర్తింపు పొందిన దావ రమేష్,చిప్ప మనోహర్,నాతరి స్వామి,కంకటి శ్రీనివాస్ లు సైతం మార్కెట్ కమిటీ చైర్మన్ పదవి ని ఆశిస్తున్నారని స్థానిక నాయకులు కార్యకర్తలు చర్చించుకుంటున్నారు.గతంలో ఈ చైర్మన్ పదవి చేపట్టిన సీనియర్ నాయకుడు మాత్రం ఈసారి తాను జిల్లా స్థాయి పదవి కోరుకుంటున్నట్లు విశ్వసనీయ సమాచారం.బెల్లంపల్లి వ్యవసాయ మార్కెట్ కమిటీ కార్యాలయ పదవి రేసులో రూరల్ నాయకుడి పేరు పోటీలో లేకపోవడంతో ఇతర నాయకులు చైర్మన్ పదవిపై తమ ఆశలు పెంచుకుంటున్నారు.కాగా గ్రామస్థాయి పార్టీశ్రేణులు మార్కెట్ కమిటీ డైరెక్టర్ పదవులపై పూర్తి భరోసాతో ఉన్నారు.నియోజకవర్గంలో 7మండలాలు ఉండగా ప్రతీ మండలానికి ఒక్కరు చొప్పున ప్రాతినిధ్యం కల్పించే అవకాశాలు ఉన్నట్లు రాజకీయ విశ్లేషకులు భావిస్తున్నారు.నామినేటెడ్ పోస్టుల భర్తీలో అభ్యర్థుల ఎంపిక స్థానిక ఎమ్మెల్యేపైనే ఆధారపడి ఉన్నందున,నియోజకవర్గ పరిధిలో ఇతర ముఖ్య పదవులు ఏమి లేకపోవడంతో అందరి దృష్టి మార్కెట్ కమిటీ పైనే కేంద్రీకృతమై ఉంది.ఈ క్రమంలో బెల్లంపల్లి ఎమ్మెల్యే వినోద్ మార్కెట్ కమిటీ చైర్మన్,డైరెక్టర్ పదవులకు ఎవరిని ప్రతిపాదిస్తారనేది నియోజకవర్గంలో చర్చనీయాంశంగా మారింది.

### 25 సంవత్సరాల

# పూర్వవిద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం



**మంచిర్యాల ప్రతినిధి జనవరి 21(నినాదం న్యూస్):** మంచిర్యాల జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ కళాశాలలో 1970నుండి1995 సంవత్సరాలకు చెందిన పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం ఆదివారం మంచిర్యాల ఎమ్మెల్యే కొక్కిరాల ప్రేం సాగర్ రావు నేతృత్వంలో వైభవోపేతంగా నిర్వహించారు.స్థానిక పద్మనాయక ఫంక్షన్ హాల్ ఉదయం11గంటలకు ప్రారంభించిన ఈ కార్యక్రమానికి ఎక్కడెక్కడో స్థిరపడిన పూర్వ విద్యార్థులు సమయానికి కార్యక్రమానికి హాజరై వారి వారి విద్యార్థి దశలో నెలకొన్న ఆసక్తికరమైన సంభాషణలతో ఉల్లాసంగా గడిపారు.ఎన్నో సంవత్సరాలుగా విద్యాభ్యాసం పూర్తయిన తర్వాత ఎన్నో సంవత్సరాలు ఎక్కడెక్కడో వ్యాపారాలు ఉద్యోగ పరంగా స్థిరపడిన తమను ఒక చోటకు చేర్చి పాత జ్ఞాపకాలు నెమరేసుకునే విధంగా కృషి చేసిన మంచిర్యాల ఎమ్మెల్యే ప్రేమ సాగర్ రావు ను ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా తమకు విద్యాభ్యాసాలు నేర్పించిన ఉపాధ్యాయులను శాలువా పూలమాలతో ఘనంగా సత్కరించారు.

## ప్రధాన్ లు ఏకతాటి పై వచ్చి ఐకమత్యాన్ని చాటాలి

**ఆదిలాబాద్, జనవరి 21(నినాదం న్యూస్ ) :** జిల్లాలోని ఆదివాసీ పర్ధాన్ కులస్తులు ఏక తాటి పై వచ్చి ఐక్యమత్యాన్నీ చాటాలని హీర సుక జయంతి ఉత్సవ కమిటీ జిల్లా ప్రధాన కార్యదర్శి పూసం ఆనందర్ రావ్, ఆదివాసీ పర్ధాన్ సమాజ్ జిల్లా మాజీ అధ్యక్షులు దుర్వ నగేష్, ఆత్రం అనుసూయలు పిలుపునిచ్చారు. ఫిబ్రవరి 26న జిల్లాలోని ఇంద్రవెల్లి మండల కేంద్రంలో నిర్వహించనున్న ఆదివాసీ పర్ధాన్ సమాజ్ కుల గురువు హీర సుక జయంతి సందర్భంగా ఆదివారం జిల్లా కేంద్రంలోని అంబేద్కర్ భవనంలో సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆదివాసీ పర్ధాన్ సమాజ్లో ఎలాంటి విభేదాలు లేకుండా అందరూ ఏకతాటిపై ఉండి సమాజ్ అభివృద్ధికి పాటుపడాలని పిలుపునిచ్చారు. స్వాతంత్ర్యం వచ్చి 75 ఏళ్లవుతున్న ఆదివాసీ పర్ధాన్ సమాజ్ అన్ని రంగాల్లో వెనుకబడి ఉందన్నారు. పర్ధాన్ సమాజ్లోని పేదల అభివృద్ధి కోసం అందరూ కలిసి కట్టుగా పని చేయావాల్సిన అవసరం ఉందన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఆదివాసీ పర్ధాన్ కులస్తుల అభివృద్ధికి కృషి చేయాలన్నారు. హీర సుక జయంతి సందర్భంగా ఆదివారం జిల్లా కేంద్రంలోని అంబేద్కర్ భవనంలో ఉదయం 11 గంటలకు అత్యవసర సమావేశం నిర్వహించడం జరుగుతుందన్నారు. జిల్లాలోని ఆదివాసీ పర్ధాన్ సమాజ్ ఉద్యోగులు, ఉపాధ్యాయులు, మేధావులు, నిరుద్యోగులు, నూతన, పాత కార్యవర్గ సభ్యులు అధిక సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని కోరారు. ఈ సమావేశంలో ఆ సమాజ్ నాయకులు గోడం గంగారాం, సెడ్మకి సుభాష్, గేడం మాధవ్, సిడాం పురుషోత్తం, గేడం జనార్ధన్, ఆర్క శేషరావ్, మడావి దిగంభర్, గేడం దీపక్, కినక సతీష్, తదితరులు పాల్గొన్నారు.

## 2వ రోజు మహాయజ్ఞం



**మంచిర్యాల ప్రతినిధి జనవరి 21 (నినాదం న్యూస్):** శ్రీరామాయణ మహా యజ్ఞంలో భాగంగా ఆదివారం మంచిర్యాల పట్టణంలోని జడ్ పి బాలుర ఉన్నత పాఠశాలలో మంచిర్యాల ఎమ్మెల్యే కొక్కిరాల ప్రేం సాగర్ రావు, సురేఖ దంపతుల ఆధ్వర్యంలో 2రోజు యాగం కొనసాగింది.వేద పండితుల ఆధ్వర్యంలో శాంతి పీఠం స్థాపిత దేవత పూజ విశేష రామాయణ శ్లోక సంపుటి హవనం,నిత్య పూర్ణాహుతి కార్యక్రమంలో ఎమ్మెల్యే దంపతులు కుటుంబ సమేతంగా పాల్గొన్నారు.ఈ సందర్భంగా పట్టణంలోని కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు భక్తులు పెద్ద ఎత్తున మహాయాగంలో పాల్గొని తమ భక్తిని చాటుకున్నారు.

## అమ్మఒడి ఆధ్వర్యంలో అన్నదానం



**మంచిర్యాల ప్రతినిధి జనవరి 21 (నినాదం న్యూస్):** అమ్మ ఒడి ఎన్ జి ఒ అన్నదాత ప్రాజెక్టు,టెక్నో డాన్స్ అకాడమీ ఆద్వర్యంలో ఆదివారం అన్నదాన కార్యక్రమం విజయవంతంగా నిర్వహించారు.నిర్వాహకులు బెల్లంపల్లిలో 231వారాలుగా ఈ అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారు.తోడే వంశీకృష్ణారెడ్డి జ్ఞాపకార్థంగా వాణిని కేతన్ హైస్కూల్ 10వ తరగతి 2002-2003 స్నేహితుల సహకారంతో ఈ మహా అన్నదానం చేశారు.బెల్లంపల్లి పట్టణంలోని కాంట చౌరస్తా బస్టాండ్ ఏరియాలో యాచకులకు,నిరుపేదలకు,కూలీలకు,బాటసారులకు సుమారు 400మందికి అన్నదానం చేశారు.అమ్మ ఒడి అన్నదాత ప్రాజేక్టు వ్యవస్థాపకులు అజ్మీరా మోహన్,మంచిర్యాల జిల్లా బ్రాంచ్ మేనేజర్, టెక్నో డాన్స్ అకాడమీ గ్రాండ్ మాస్టర్ హనుమాండ్ల మధుకర్ లు మాట్లాడుతు అమ్మఒడి అన్నదాత ప్రాజెక్టులో భాగంగా 231వ వారల సందర్భంగా ఈ అన్నదాన కార్యక్రమం విజయవంతంగా సాగిందని, ఆకలితో ఉన్నవారికి ఆకలి తీర్చడం ఎంతో సంతోషాన్నిచ్చిందన్నారు.దాతలకు ప్రత్యేక దన్యవాదాలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో దాతలు నగేష్,మెరుగు రామకృష్ణ యాదవ్,మెరుగు విజయ్ కుమార్,గుండా ప్రశాంత్,చిలుక క్రాంతి కుమార్,ప్రవీణ్ కుమార్,అమ్మ ఒడి సభ్యులు హనుమాండ్ల సువర్ణ,అమూల్య,కీర్తి కల్పన,యూసుఫ్,చెందుపట్ల లింగమూర్తి,రామగిరి శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

# సమ సమాజ మార్పు కోసం కంకణ బద్ధులం కావాలి

- సిపిఎం పార్టీ మల్కాజిగిరి మండల కార్యదర్శి ఎం కృపా సాగర్
- మహా నేత లెనిన్ ఆశయాల ను సాధిస్తాం, సోషలిజం వర్ధిల్లాలి




**మల్కాజిగిరి, జనవరి 21(నినాదం న్యూస్):** సమ సమాజ మార్పు కోసం కంకణ బద్ధులం కావాలని, ప్రతిజ్ఞ పూని, మహానేత లెనిన్ ఆశయాలను ముందుకు కొనసాగించాలని సిపిఎం మండల కార్యదర్శి ఎం కృపా సాగర్ పిలుపునిచ్చారు. మల్కాజిగిరి లోని సిపిఎం పార్టీ కార్యాలయంలో ఆదివారం సిపిఎం పార్టీ మల్కాజిగిరి మండల కమిటీ ఆధ్వర్యంలో లెనిన్ శత వర్ధంతి ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి సిపిఎం పార్టీ మండల కమిటీ సభ్యులు గుంటి లక్ష్మణ్ అధ్యక్షత వహించగా, లెనిన్ చిత్రపటానికి మండల కార్యదర్శి కృపాసాగర్ పూల మాల వేసి ఘన నివాళు లర్పించారు. ఈ సిపిఎం పార్టీ సీనియర్ నాయకులు నారాయణ రెడ్డి మాట్లాడుతూ లెనిన్ శత వర్ధంతి ప్రాధాన్యత గురించి వివరించారు. లెనిన్ 1870లో రష్యాలో జన్మించారు. ఇప్పటి వరకు, రష్యా లో జార్ చక్రవర్తి నిరంకుశ పాలన అధికారం లో ఉన్నదని, లెనిన్ నాయకత్వంలో, కార్మిక వర్గం మద్దతు తో, కార్మిక వర్గం వ్యతిరేక పాలన కూల్చివేసి సోషలిస్టు ప్రభుత్వాన్ని స్థాపించారని అన్నారు. నూతనంగా ఎన్నికయిన ప్రభుత్వ ప్రపంచ దేశాలకు ఆదర్శంగా, సామ్రాజ్యవాద దేశాలకు సింహ స్వప్నంలా పాలించారని, దోపిడీ, అవినీతి నినిర్మూంచారు. ఆర్థిక అసమానతలు తొలగించి, విద్యా, వైద్య, ఉపాధి అవకాశాలు మెండుగా సమకూర్చారు. కనీస అవసరాలు అందరి కి అందించారు కానీ మన మోడి బిజెపి సర్కారు ప్రజలచేత ఎన్నుకోబడి ప్రజలకే మోసం చేస్తున్నారు. సమస్యలను విస్మరించి మన లౌకికవాద రాజ్యాంగాన్ని తుంగలో తొక్కి మనువాద మత రాజ్యాన్ని నిర్మించాలని కంకణం కట్టుకోవడం సిగ్గు చేటు అని విమర్శించారు. అనంతరం పార్టీ మండల కార్యదర్శి కృపాసాగర్ మాట్లాడుతూ ప్రస్తుతం ప్రజలకు ఉపాధి కేంద్రాలుఅక్కరలేదు, దేవాలయాలుకావాలం టున్నాడు, దేవాలయాల ముందు పూల దుకాణాలు, ఛాయ డబ్బాలు, అగర్ బత్తీలు పెట్టుకుని దర్జాగా బతకొచ్చని, నీచమైన మాటలు చెప్పి మోసం చేస్తున్నాడు. ప్రభుత్వ రంగ సంస్థలు పరిశ్రమలను ప్రయివేట్ పెట్టుబడిదారులకు అమ్ముతున్నాడు. చేసిన వాగ్దానాలన్నిటిని మరిచిపోయి, నిరంకుశ పాలనను సాగిస్తున్నాడు. పెట్రోల్, డీజిల్ గ్యాస్ ధర లు, సరుకుల ధరలు విపరీతంగా పెంచుతూ, ప్రజల మీద భారం పెంచి, సంక్షేమ పథకాలు ఏ ఒక్కటి అమలు కాలేదు. అమలుచేయాలని ఎవరైనా ప్రశ్నిస్తే, వారి మీద, రాజ ద్రోహం కేసులు బనాయించి జైల్లోపెడుతున్నారు. ప్రజాస్వామ్యానికి రక్షణ లేకుండా పోయింది. మతాన్ని రాజకీయం, చేస్తూ, వచ్చే పార్లమెంట్ ఎన్నిక ల్లో మరోసారి అధికారం లో కి రావాలని మోడి సర్కారు కుట్ర చేస్తుందని, వీటన్నిటినీ ప్రజలు గమనించి మోడి ని చిత్తుగా ఓడించాలి అని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ నాయకులు విజయ్ కుమార్, కొండల్, సూర్యకుమార్, శ్రీనివాస్, ప్రదీప్ దాస్ గుప్తా, ప్రభాకర్, నర్సయ్య, యాదగిరి, సరోజిని, మురళి మోహన్, తదితరులు పాల్గొన్నారు.

### న్యూరిడ్జ్ పాఠశాలలో
# ఘనంగా న్యూట్రిషన్ డే వేడుకలు



ఖమ్మం జిల్లా ప్రతినిధి, జనవరి 21(నినాదం) : ఖమ్మం పట్టణంలోని న్యూరిడ్జ్ పాఠశాలలో శనివారం సాయంత్రం న్యూట్రిషన్ డే వేడుకలు ఘనంగా నిర్వహించారు. మారుతున్న ఆహారపు అలవాట్లు, జంక్ ఫుడ్ తినడం వలన కలిగే అనర్థాలను వివరిస్తూ ... చిన్నారులతో జంక్ ఫుడ్ కు సంబంధించిన కళారూపాలు ప్రదర్శించారు. పండ్లు , కూరగాయలు తినడం వలన కలిగే ప్రయోజనాలు, జంక్ ఫుడ్, ఫాస్ట్ వలన కలిగే అనర్థాలు చిన్నారులకు చార్ట్ లతో వివరించారు. జంక్ ఫుడ్ , ఫాస్ట్ ఫుడ్ వలన కలిగే అనారోగ్యం, ఉభయ కాయం, విటమిన్ లోపాలపై చిన్నారులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల సిబ్బంది, విద్యార్థుల తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

# పాలేరు అభివృద్ధి పనులపై మంత్రి పొంగులేటి సమీక్ష


- అధికారులు క్షేత్ర స్థాయిలో పర్యవేక్షణ చేయాలి
- అలసత్వం వహిస్తే కఠిన చర్యలు
- విద్య, వైద్యం పై అధికారులకు పలు సూచనలు చేసిన మంత్రి పొంగులేటి
- పెండింగ్ నిర్మాణ పనులపై అధికారులకు దిశా నిర్దేశం




**ఖమ్మం జిల్లా ప్రతినిధి, జనవరి 21(నినాదం) :** అధికారులు క్షేత్ర స్థాయిలో పర్యటిస్తు, పనుల పురోగతిని పర్యవేక్షించాలని రాష్ట్ర రెవిన్యూ, హౌజింగ్, సమాచార పౌరసంబంధాల శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి అన్నారు. ఆదివారం నూతన కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్ వి.పి. గౌతమ్ తో కలిసి పాలేరు నియోజకవర్గ అభివృద్ధి పనుల పురోగతిపై మంత్రి సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ప్రభుత్వ అధికారులు జవాబుదారితనంతో పనిచేయాలన్నారు. ప్రజలకు మెరుగైన సేవలు అందించి, ప్రభుత్వ వ్యవస్థలపై నమ్మకం కలిగేలా చర్యలు చేపట్టాలన్నారు. ప్రభుత్వ ఆసుపత్రిలో వైద్యులు 24%ఇ%7 అందుబాటులో ఉండాలని, ఏ సమయంలో అయిన డాక్టర్ ఉంటారని ప్రజల్లో నమ్మకం రావాలని అన్నారు. ఆకస్మిక తనిఖీలు చేయనున్నట్లు, నిర్లక్ష్యంగా ఉంటే కఠిన చర్యలు ఉంటాయని తెలిపారు. హెల్త్ సబ్ సెంటర్ల నిర్మాణ పనుల్లో వేగం పెంచాలని, మార్చి నెలాఖరులోగా అన్ని హెల్త్ సబ్ సెంటర్ల భవనాలు అందుబాటులోకి తేవాలన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో ఇంగ్లీష్ మీడియం బోధనను పటిష్ట పరచాలన్నారు. మూతబడ్డ పాఠశాలల వివరాలు సమర్పించాలని, వారిని పునఃప్రారంభం చేయుటకు చర్యలు చేపట్టాలని అన్నారు. సమ్మర్ లోనే పిల్లల నమోదుకు ప్రత్యేక కార్యాచరణ చేయాలన్నారు. పాఠశాలల్లో కనీస మౌళిక సదుపాయాలపై దృష్టి పెట్టాలని, విద్యార్థులకు తగ్గట్టు టాయిలెట్ల సౌకర్యం వుండాలని తెలిపారు. పాఠశాలల్లో త్రాగునీటి సౌకర్యం పై నివేదిక సమర్పించాలన్నారు. మండల విద్యాధికారుల ఖాళీల భర్తీకి చర్యలు తీసుకోవాలని అన్నారు. ఆర్ఎంఎస్ఏ ద్వారా చేపట్టిన పనులు త్వరితగతిన పూర్తి చేయాలన్నారు. నర్సింగ్ కళాశాల భవనం నాణ్యత ప్రమాణాలతో, అగ్రిమెంట్ సమయంలోగా పూర్తి చేయాలన్నారు. తిరుమలాయపాలెం కమ్యూనిటీ హెల్త్ సెంటర్ 30 పడకల నుండి, 100 పడకలకు అప్ గ్రేడ్ అయిందని, అందుకు అనుగుణంగా భవనాల నిర్మాణానికి చర్యలు తీసుకోవాలని అన్నారు. నేలకొండపల్లి కమ్యూనిటీ హెల్త్ సెంటర్ ఆపరేషన్ థియేటర్, కాంపౌండ్ వాల్ తదితర పనుల త్వరితగతిన పూర్తి చేయాలన్నారు. కూసుమంచిలో ఆయుష్ భవన నిర్మాణం పూర్తి చేయాలన్నారు. టెండర్ ప్రక్రియలో ఉన్న చెక్ డ్యామ్ పనుల వివరాలు సమర్పించాలన్నారు. పాలేరు కెనాల్ మెయిన్ అప్ స్ట్రీమ్, డౌన్ స్ట్రీమ్ లో ఉన్న భూములన్నీ డిమార్కు చేసి, ఫెన్సింగ్ చేపట్టాలన్నారు. నాయకన్ గూడెం లో ఐబీ విశ్రాంతి గృహ నిర్మాణానికి టెండర్ రీకాల్ చేయాలన్నారు. ఎన్ఎస్పీ, ఎస్ఆర్ఎస్పి మంజూరు పనుల పురోగతిపై నివేదిక సమర్పించాలన్నారు. పెద్దతాండ, ఏదులాపురం, గుడిమల్ల, చిన్నవెంకటగిరి గ్రామాల్లో పురోగతిలో ఉన్న, ఇంకనూ ప్రారంభం కాని పనుల వివరాలు సమర్పించాలన్నారు. మహాలక్ష్మి పథకంతో మహిళల ప్రయాణికులు పెరిగినట్లు, అందుకనుగుణంగా చర్యలు తీసుకోవాలన్నారు. పాఠశాల, కళాశాలలకు వెళ్లే విద్యార్థులకు ఇబ్బందులు కలగకుండా చూడాలన్నారు. మున్నేరు రిటైనింగ్ వాల్ నిర్మాణమై చర్యలు తీసుకోవాలన్నారు. సేకరించాల్సిన భూమిలో వ్యవసాయ, వ్యవసాయేతర భూముల వివరాలు సమర్పించాలన్నారు. వరదకు అనుగుణంగా వెడల్పు ఉండాలన్నారు. లిఫ్ట్ ఇరిగేషన్లన్ని పనిచేయు స్థితిలోకి తేవాలన్నారు. గ్రామాల్లో వ్రేలాడే విద్యుత్ వైర్లు లేకుండా చేయాలన్నారు. గ్రామాలు అవసరానికి ఉన్న చోట విద్యుత్ స్తంభాలు ఏర్పాటుచేయాలన్నారు. హైటెన్షన్ తీగలు ఇండ్లపై నుండి ఉంటే షిఫ్టింగ్ కి చర్యలు తీసుకోవాలని అన్నారు. పశు వైద్యశాలల్లో వైద్యులు అందుబాటులో ఉండాలన్నారు. పశువులకు టీకాలు, మందుల సరఫరా చేయాలన్నారు. గట్టు సింగారం, ముజ్జుగూడెం లలో శిథిలావస్థకు చేరిన పశు వైద్యశాల భవనాల నిర్మాణానికి చర్యలు చేపట్టాలని అన్నారు. గొర్రెల అభివృద్ధి పథకం విషయమై త్వరలో చర్యలు చేపట్టనున్నట్లు తెలిపారు. స్వంత భవనాలు మంజూరుకాని అంగన్వాడీ భవనాలు ఇజిఎస్ లో చేపట్టుటకు ప్రతిపాదనలు సమర్పించాలన్నారు. మరమ్మత్తులు, కాంపౌండ్ వాల్, టాయిలెట్ల నిర్మాణం కావాల్సిన చోట ప్రతిపాదనలు సమర్పించాలన్నారు. పాలేరు నియోజకవర్గానికి మంజూరయిన మినీ స్టేడియం నిర్మాణ పనులు వెంటనే ప్రారంభించాలన్నారు. మిషన్ భగీరథ ద్వారా శుద్ధమైన త్రాగునీరు సరఫరా అయ్యేలా చర్యలు తీసుకోవాలని అన్నారు. మద్దులపల్లి మార్కెట్ నిర్మాణ పనులు జులై కల్లా పూర్తయ్యేలా పర్యవేక్షణ చేయాలన్నారు. గిరిజన సంక్షేమ శాఖ ఇంజనీరింగ్ విభాగంచే చేపట్టే పనుల్లో వేగం పెంచాలన్నారు. పనుల పురోగతిలో సమస్యలు ఉంటే వెంటనే దృష్టికి తేవాలని మంత్రి అన్నారు. ప్రజలకు మంచి సేవలు అందించడానికి అధికారులు బాధ్యతగా పనిచేయాలన్నారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్లు బి. సత్యప్రసాద్, డి. మధుసూదన్ నాయక్, ఖమ్మం నగర పాలక సంస్థ కమీషనర్ ఆదర్శ్ సురభి, శిక్షణా సహాయ కలెక్టర్ మయాంక్ సింగ్, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

## సినిమా నినాదం

# మా సోలో డేట్ ఎక్కడ...



**బాంబ్ పేల్చిన ఈగల్ టీం**

ఈగల్ నిర్మాతలకు తెలుగు ఫిల్మ్ ఛాంబర్ ఎలాంటి సమాధానం చెప్పబోతుంది..? అనుకున్న ట్లుగానే సోలో రిలీజ్ డేట్ ఇప్పిస్తారా.. ఇప్పించ గలరా..? ఒక్కర్ని అంటే మ్యానేజ్ చేసారు కానీ అందర్నీ ఒకేసారి వాళ్లు మ్యానేజ్ చేయగలరా..? తమకు సోలో డేట్ కావాలంటున్న పీపుల్ మీడియా ఫ్యాక్టరీకి నిర్మాతల మండలి ఏం చెప్పబోతు న్నారు..? సంక్రాంతి రచ్చ ఇంకా అయిపోలేదు.. ఆ మధ్య ఈగల్ వాయిదా పడింది కదా.. కాదు కాదు అంతా కలిసి మాట్లాడుకుని వాయిదా వేయించారు. ఈగల్ నిర్మాతలకు తెలుగు ఫిల్మ్ ఛాంబర్ ఎలాంటి సమాధానం చెప్పబోతుంది..? అనుకున్నట్లుగానే సోలో రిలీజ్ డేట్ ఇప్పిస్తారా.. ఇప్పించగలరా..? ఒక్కర్ని అంటే మ్యానేజ్ చేసారు కానీ అందర్నీ ఒకేసారి వాళ్లు మ్యానేజ్ చేయగలరా..? తమకు సోలో డేట్ కావాలంటున్న పీపుల్ మీడియా ఫ్యాక్టరీకి నిర్మాతల మండలి ఏం చెప్పబోతున్నారు..?సంక్రాంతి రచ్చ ఇంకా అయిపోలేదు.. ఆ మధ్య ఈగల్ వాయిదా పడింది కదా.. కాదు కాదు అంతా కలిసి మాట్లాడుకుని వాయిదా వేయించారు. పైగా సోలో డేట్ ఇప్పిస్తామంటూ మాటిచ్చారు. తీరా ఇప్పుడు పరిస్థితులు అలా లేవు.దాంతో ఈగల్ నిర్మాతలు మరోసారి తమ హక్కు కోసం పోరాటం మొదలుపెట్టారు.. పైగా థియేటర్స్ కోసం ఇంకా పీకులాట సాగుతూనే ఉంది. రవితేజ హీరోగా కార్తిక్ ఘట్టమనేని తెరకెక్కిస్తున్న ఈగల్ జనవరి 13న విడుదల కావాల్సి ఉన్నా..పీపుల్ మీడియా ఫ్యాక్టరీతో మాట్లాడి ఫిబ్రవరి 9కి వాయిదా వేయించారు ఫిల్మ్ ఛాంబర్ ప్రెసిడెంట్ దిల్ రాజు. పండక్కి 4 లున్నాయి కాబట్టి తర్వాత సోలో డేట్ ఇప్పిస్తామని మాటిచ్చారు.. కానీ అదే ఫిబ్రవరి 9కి మూడు లు వస్తున్నాయి.. ముందు రోజు కూడా ఓ వస్తుంది. ఈగల్ వాయిదా వేసారు కాబట్టి ఫిబ్రవరి 9న రావాల్సిన తన టిల్లు స్క్వేర్‌ను వాయిదా వేసారు నిర్మాత నాగవంశీ. హాస్య మూవీస్ నుంచి వస్తున్న ఊరి పేరు భైరవకోన ఫిబ్రవరి 9నే రానుంది.. ఇక యాత్ర 2 సైతం ఫిబ్రవరి 8న విడుదల కానుంది. ఫిబ్రవరి 9నే రజినీకాంత్ కీలక పాత్రలో నటిస్తున్న లాల్ సలామ్ కూడా రానుంది. ఐశ్వర్య రజినీకాంత్ దీనికి దర్శకురాలు. తమకు సోలో డేట్ ఇప్పిస్తామని చెప్పిన ఫిల్మ్ ఛాంబర్‌కు ఇప్పుడు లెటర్ రాసారు పీపుల్ మీడియా ఫ్యాక్టరీ. మీ మాట నమ్మే వాయిదా వేసాం కాబట్టి మీరే సోలో డేట్ ఇప్పించండి అంటున్నారు వాళ్లు. మరి చూడాలిక.. ఏం జరగబోతుందో..?



### ట్రెండింగ్‌లోకి వచ్చిన
# పుష్ప రూలింగ్.!

పుష్ప 2 విషయంలో అన్నీ ప్లాన్ ప్రకారమే చేస్తున్నారు సుకుమార్. షూటింగ్ కాస్త ఆలస్యమవుతున్నా కూడా.. మీ ఎదురు చూపులకు సమాధానం తో ఇస్తానంటూ ఊరిస్తున్నారు లెక్కల మాస్టారు. అన్నీ బానే ఉన్నాయి కానీ ఒక్క విషయంలో మాత్రం సుక్కుకు కొన్నాళ్లుగా కంగారు తప్పట్లేదు. ఎంత ట్రై చేసినా.. ఆ ఒక్క మ్యాటర్‌లో ఎటూ తేల్చుకోలేకపోతున్నారు సుకుమార్. ఇంతకీ ఏంటా విషయం..? ఒక్కో దర్శకుడికి ఒక్కో సెంటిమెంట్ ఉంటుంది. పుష్ప 2 విషయంలో అన్నీ ప్లాన్ ప్రకారమే చేస్తున్నారు సుకుమార్. షూటింగ్ కాస్త ఆలస్యమవుతున్నా కూడా.. మీ ఎదురు చూపులకు సమాధానం తో ఇస్తానంటూ ఊరిస్తున్నారు లెక్కల మాస్టారు. అన్నీ బానే ఉన్నాయి కానీ ఒక్క విషయంలో మాత్రం సుక్కుకు కొన్నాళ్లుగా కంగారు తప్పట్లేదు. ఎంత ట్రై చేసినా.. ఆ ఒక్క మ్యాటర్‌లో ఎటూ తేల్చుకోలేకపోతున్నారు సుకుమార్. ఇంతకీ ఏంటా విషయం..? ఒక్కో దర్శకుడికి ఒక్కో సెంటిమెంట్ ఉంటుంది. సుకుమార్ కూడా దీనికి మినహాయింపేమీ కాదు. ఎంత పెద్ద బ్లాక్‌బస్టర్స్ తీసినా.. ప్రతీ లోనూ ఓ సెంటిమెంట్ మాత్రం అలాగే కంటిన్యూ చేస్తున్నారు సుకుమార్. అదే స్పెషల్ సాంగ్.. లో కచ్చితంగా ఓ స్పెషల్ సాంగ్ లేకపోతే ఈయనకు తీసిన ఫీలింగ్ కూడా ఉండదేమో..? ఆర్య నుంచి దాదాపు 90 శాతం ల్లో స్పెషల్ సాంగ్స్ ఉన్నాయి. పైగా సుకుమార్ ల్లో స్పెషల్ సాంగ్స్ అంటే అదుర్స్ అంతే.. దానికి దేవీ మ్యూజిక్ తోడైతే స్క్రీన్ షేక్ అయిపోతుంది. మరీ ముఖ్యంగా అల్లు అర్జున్, సుకుమార్, కాంబినేషన్‌కు తిరుగులేదు. ఆర్య, ఆర్య 2, పుష్పలో పాటలు ఓ రేంజ్‌లో ఉంటాయి. స్పెషల్ సాంగ్స్ అయితే మరీనూ.. ఇదే సుకుమార్‌కు ఛాలెంజింగ్‌గా మారింది. పుష్ప 2లో ఊ అంటావాను మించిన పాట కోసం చూస్తున్నారు లెక్కల మాస్టారు. పుష్పలో సమంత సాంగ్ చాలా పెద్ద హిట్టైంది. దేశవ్యాప్తంగా ఓ ఊపు ఊపేసింది ఈ పాట. పుష్ప 2లో ఆ ట్యూన్‌ను మించే ట్యూన్ మాత్రమే కాదు.. సమంతను మరిపించే హీరోయిన్ కూడా కావాలి. ఇప్పటికే ఇద్దరు హీరోయిన్స్‌ని అనుకున్నా వర్కవుట్ కాలేదు. అందులో శ్రీలీలను సైతం అనుకున్నారు కానీ ఎందుకో కుదర్లేదు. ఆ రేంజ్ ఉండదేమో అనే టాక్ వినిపించడంతో వెనక్కి తగ్గారు మేకర్స్. పైగా బన్నీకి సరిపోయే పర్ఫెక్ట్ డాన్సర్ కూడా అయ్యుండాలి ఆ భామ. త్వరలోనే దీనిపై ఫుల్ క్లారిటీ రానుంది.



# మార్కెట్‌లోకి కొత్త ఈవీ కారు విడుదల







**హైదరాబాద్, జనవరి 21 (నినాదం న్యూస్):** కొంపల్లిలో జాస్పర్ టాటా మోటర్స్ కారు పంచ్ ఈవీ కారును ఆదివారం ప్రారంభించారు. టాటా మోటర్స్‌కు చెందిన సరికొత్త టాటా పంచ్ ఈవీ కారును జాస్పర్ టాటా మోటర్స్ కొంపల్లిలో విడుదల చేశారు. ప్రీమియం డిజైన్ బెస్ట్ ఇన్‌క్లాస్, సేఫ్టీ, నెక్స్ లెవల్ ప్రీమియం ఫీచర్స్‌తో వస్తున్న పంచ్‌ఈవీ ప్రారంభ ధర రూ.10.99 లక్షలుగా టాటా మోటర్స్ నిర్ణయించింది. ఈమోడల్ లో 25కి.మీ, 35 కి.మీ బ్యాటరీ కెపాసిటీతోపాటు సన్ రూఫ్, 431 కి.మీ మార్కెట్‌లోకి విడుదల చేశారు. ఈ కారు ప్రారంభోత్సవానికి ముఖ్య అతిథిగా మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతరావు, సీఈవో సంజీవరావు, సేల్స్ హెడ్ నవీన్‌కుమార్, బ్రాంచీ జీఎం శ్రీనివాస, బ్రాంచీ సేల్స్ మేనేజర్ శర్మన్ తదితరులు హాజరయ్యారు.